ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 07, జనవరి 2026 16 పేజీలు



# నేడు ఖమ్మంకు కేటీఆర్ రాక

**బిఆర్ఎస్ సర్పంచులకు కేటీఆర్ చే సన్మానం**

ఖమ్మం జనవరి 6, ప్రభాతవార్త

నేడు బుధవారం ఉదయం 10.30 గంటలకు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ కు రానున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో

16వ పేజీలో...

# చేతగాని ఇరిగేషన్.. చేష్టలుడిగి చూస్తున్నది

చేపల వ్యర్థాలకు రెడ్‌కార్పెట్ పరుస్తున్నది

అంకమ్మ చెర్వు జలాలు నాశనమౌతున్నా వాస్తవాలు దాస్తున్నది

ఇంజనీర్ల భిన్న వాంగ్మూలాలతో వ్యవస్థ కూలిపోతున్నది

ఇక పంట పొలాల ఆరోగ్యానికి దిక్కెవరు

యజమానులు ఏమైనా చేతులు తడుపుతున్నారా

తక్షణం నీటిపారుదల ఉన్నతాధికారులు స్పందించాలి



"క్యాసప్పగూడెం చుట్టుపక్కల సాగుతున్న చెపల చెర్వుల్లోని వ్యర్థపదార్థాలను ఆ నిర్వాహకులు నేరుగా అంకమ్మచెర్వులోకి వదలకున్నప్పటికీ.,దీనిలోకి ప్రవహించే ఓ వాగులోకి డిస్చార్జ్ చేస్తూ, ఇలా పరోక్షంగా సాగునీటి కాలుష్యానికి కారకులౌతున్నారు" ఇదీ ఈ కిందిస్థాయి ఇంజనీర్ చల్లగా చెప్పిన చావుకబురు. మరి డివిజినల్ స్థాయి ఉన్నతాధికారి ఈ కఠోర వాస్తవాన్ని ఎందుకు

అశ్వారావుపేట, ప్రభాతవార్త

అంకమ్మ చెర్వు సాగునీటిని చేపల చెర్వుల వ్యర్థాలు కలుషితం చేస్తున్నాయంటూ ఇటీవల ప్రభాతవార్త పలుమార్లు ఆందోళనకర అంశాలను వెల్లడించిన విషయం తెలిసిందే. కాగా సంబంధిత ఓ సబ్‌డివిజన్ స్థాయి ఉన్నతాధికారి పనిగట్టుకుని ఈమధ్య ప్రభాతవార్తకు ఫోన్‌చేసి "అబ్బే అలాంటిదేమీ లేదండీ..మా వాళ్ళు పరిశీలించారు..క్యాసప్పగూడెం చుట్టుపక్కల నడుస్తున్న చేపల చెర్వుల్లోని వ్యర్థాలు అసలు అంకమ్మచెర్వులో కలవట్లేదని వారు నాకు చెప్పారు"..,ఇదీ ఆ ఇంజనీర్ చెప్పింది. సబ్‌డివిజన్ స్థాయి అధికారి చెబితే నమ్మాలి కదా.,అందుకని అది నిజమనుకున్నాం. కానీ అది నిజం కాదనీ, క్షేత్ర స్థాయి తనిఖీల్లోని వాస్తవ పరిస్థితిని ఆయన దాచిపెట్టారని తాజాగా బయటపడింది. ఎలా అంటే.,మంగళవారం నాడు ఆ తర్వాతి స్థాయి ఇంజనీర్ ఒకరిని దీనిపై వివరాలు కోరగా.,ఈయన చెప్పిన విషయాలు ఆశ్చర్యాన్ని కలిగించాయి.

2వ పేజీలో...



2వ పేజీలో...

# నేటి నుంచి జాతీయ కబడ్డీ పోటీలు

**5 రోజులు కొనసాగానున్నకబడ్డీ పోటీలు**

**ప్రారంభోత్సవానికి రానున్న మంత్రులు వాకాటి శ్రీహరి, సీతక్క**

**ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**

పినపాక,ప్రభాతవార్త,జనవరి 6

69వ పాఠశాలల క్రీడా సమైక్య ఆధ్వర్యంలో అండర్ 17 జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి.కబడ్డీ పోటీల ప్రారంభోత్సవానికి రాష్ట్ర బీసీ సంక్షేమం,క్రీడాశాఖ మంత్రి వాకాటి శ్రీహరి,గిరిజన సంక్షేమ శాఖ,పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క స్థానిక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరు కానున్నారు.జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడుళ్ళ బయ్యారంలో గల జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో నిర్వహించడానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లను అధికారులు ఇప్పటికే పూర్తి చేయగా కంది చారిటబుల్ ట్రస్ట్,మోరిటేక్ ఫౌండేషన్ నిర్వాహకులు సహాయ సహకారాలను అందించడం

# జిల్లాలో పుష్కలంగా యూరియా స్టాక్



16 లో..

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**11,817 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉంది**

**యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం జనవరి 06, ప్రభాతవార్త

జిల్లాలో యూరియా స్టాక్ పై దుష్ప్రచారాలను రైతులు

## కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చర్యలు : పోలీస్ కమిషనర్ సునీల్ దత్



16వ పేజీలో...

## చేతగాని ఇరిగేషన్ చేష్టలుడిగి చూస్తున్నది

**(మొదటి పేజీ తరువాయి..)**

దాచాల్సి వచ్చిందో అర్ధంకావడంలేదు. నెలవారీ మామూళ్ళేమైనా దండిగా అందుకుంటున్నారో ఏమో తెలియదుగానీ., నిలువునా బొంకరానేది దినిద్వారా తేటతెల్లమౌతున్నది. ప్రత్యక్షంగానా పరోక్షంగానా అనేది ఇక్కడ ప్రశ్న కాదు. చేపల చెర్వుల్లోంచి విషపూరిత వ్యర్ధాలు చెర్వులోకి చేరుతున్నాయా లేదా అనేదే ప్రధానం. నిజానికి ఈ చెర్వుకు పడమటివైపున కొనసాగుతున్న ఫిష్ పాండ్స్ నుంచి వెలువడే వ్యర్ధాలు తూర్పుదిక్కునుండే సాగునీటిలోకే వచ్చి తీరాలి. ఎందుకంటే ఇటువైపే వాలు ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆ ఇంజనీర్ ఇలా తప్పుదారిపట్టించడం క్షమించరానిది. ఆయన కనీస బాధ్యత మరచి వ్యవహరించారు. పత్రికలవారికి ఏది చెబితే అదే నమ్మేస్తారులే అనుకున్నారో సార్. కానీ క్రాస్ చెక్ చేస్తామనే విషయాన్ని పాపం ఆయన పసిగట్టలేకపోయారు. ఇదిలా ఉంటే ఆ ద్వితీయ శ్రేణి ఇంజనీర్ మరిన్ని విషయాలు చెప్పారు. " మా వాటర్‌బాడీస్‌లోకి ఈ వ్యర్ధాలను విడువరాదని ఇప్పటికే నిర్వాహకులకు నోటీసులు ఇచ్చాం. అంతే కాదు ఒకవేళ గత్యంతరం లేని పరిస్థితి ఉంటే కనుక., పాండ్స్ నుంచి వ్యర్ధనీటిని బయటకు పంపేప్పుడు వాటిని శుద్ధి చేయమని సలహా ఇచ్చాం " అన్నారాయన. మరి వీళ్ళు వాళ్ళకి నోటీస్‌లిచ్చి ఎంతకాలమైంది ? ఆ నోటీస్‌లు అందుకున్నాకైనా చేపల చెర్వుల యజమానులు వాటర్ ట్రీట్ చేసే వదలుతున్నారా ? లేదా ? వాళ్ళొకవేళ నిర్లక్ష్యంగా ఉండి ఉంటే తదనుగుణ తదుపరి చర్యలు ఇరిగేషన్ తీసుకున్నాదా ? తీసుకోకపోతే ఈ డిపార్ట్‌మెంట్ చేతగాని తనానికి కారణాలేంటి ? వీళ్ళ నిర్లక్ష్యమా లేక ఎంగిలిపడుతున్నారా ? ఇలా ఒకటికాదు సవాలక్ష ప్రశ్నలకు నీటిపారుదల సమాధానాలు చెప్పాల్సి ఉంటుంది. మాట్లాడితే మాకు స్టాఫ్ లేరండీ అందుకనే "పెదవాగు ప్రాజెక్ట్‌ని" పొట్టనపెట్టుకున్నామంటూ నొసలు చిట్లించే ఈ ఇంజనీర్లు సాగునీరు కలుషితం కాకుండా ఆపడానికి కూడా సిబ్బంది కొరతేనని చెబుతారేమో. ఒక అధికారి గంట పాటు శ్రమిస్తే చాలు ఈ వ్యర్ధ పదార్ధాల నియంత్రణ సాధించవచ్చు. కానీ కళ్ళున్నా వీళ్ళు కబోదులే. చోద్యం చూస్తున్నారు. ఇంతేసి మాటలు అనాల్సివస్తున్నదంటే వాళ్ళ ద్వితీయ శ్రేణి ఇంజనీర్ చెప్పిన నిజాల ఆధారంగానే. ఇందులో మాకల్పితాలేమీ లేవు. చేపల చెర్వుల వ్యర్ధాలు పరోక్షంగా సాగునీటి చెర్వులో కలుస్తున్నాయని, వాటిని శుద్ధి చేసుకోవాలని సూచించామనీ సదరు ఇంజనీర్ చెప్పారు కదా. ఇక్కడ ఇంకో పాయింట్ ఉంది. ఏమంటే వీరి నోటీస్ తదుపరి నిర్వాహకులు నిజంగా వాటర్ ట్రీట్‌మెంట్ చేసుకుని ఉండిఉంటే మొదట్లోనే ఈ డివిజన్ స్థాయి అధికారి ఏమని చెప్పాలి ? ఇదే విషయాన్ని చెప్పాలి. కానీ ఆయన అన్నదేంటి అసలు కలుషితాలు అంకమ్మచెర్వులో కలవట్లేదని బల్లగుద్ది చెప్పారు కదా. మరి ఇక్కడే మీ అసమర్ధత తేలిపోతున్నది కదా. ఇలాటి నిర్లక్ష్యం కారణంగానే పెదవాగు కాలగర్భంలో కలిసిపోయింది. ఇకనైనా మేలుకోవాలి. అంకమ్మచెర్వు సాగునీటి జలాలను కాలుష్యంనుంచి కాపాడాలి.

## నేటి నుంచి జాతీయ కబడ్డీ పోటీలు

**(మొదటి పేజీ తరువాయి..)**

జరిగింది.మొత్తం 33 జట్లకు గాను మంగళ వారం సాయంత్రం వరకు 29 జట్లు రిపోర్ట్ చేసినట్లు ఎస్ జి ఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి వాసిరెడ్డి నరేష్ కుమార్ తెలిపారు.జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాలతోఅన్ని శాఖల అధికారుల సమన్వయంతో కబడ్డీ పోటీల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. పోటీల్లో పాల్గొనేందుకు హాజరైన క్రీడాకారులకు, శిక్షణ అధికారులకు వసతి భోజన సదుపాయాలను అధికారులు ఏర్పాటు చేశారు.ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణకు స్థానిక ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు ఎస్సై సురేష్ లు ముందస్తూ చర్యలు చేపట్టారు.విద్యుత్ సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ తగిన చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా తహసీల్దార్ గోపాలకృష్ణ ఎంపీడీవో పొట్రూ సంకీర్త్,ఎంపీఓ వెంకటేశ్వరరావు క్రీడాకారులకు,వీక్షకులకు వసతి సౌకర్యాలు,భోజన సదుపాయాలు,మంచినీటి సరఫరాతో పాటు పారిశుధ్య చర్యలు చేపట్టారు. జాతీయస్థాయి కబడ్డీ పోటీలు మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ఏడుల్ల బయ్యారంలో ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయం అని,జాతీయ స్థాయి పోటీల ఏర్పాటుకు సహకరించిన అధికారులకు ప్రజా ప్రతినిధులకు,కంది చారిటబుల్ ట్రస్ట్,మోరిటెక్ పౌండేషన్‌నిర్వాహకులకు స్థానిక గ్రామ,మండల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు ఖమ్మంకు కేటీఆర్ రాక

**(మొదటి పేజీ తరువాయి..)**

బిఆర్ఎస్ పార్టీ తరఫున స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించిన సర్పంచులు , ఉపసర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హాజరు కానున్నారు. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ముఖ్య నాయకులు, గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కానున్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, తదితరులు కేటీఆర్ రాక సందర్భంగా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఖమ్మం తెలంగాణ భవనం, ఖమ్మం సిటీలో ఇప్పటికే ఫ్లెక్సీలతో నింపేశారు. కేటీఆర్ రాక సందర్భంగా ఖమ్మంలో రాజకీయ వేడి పట్టనుంది. ఐదుగురు బిఆర్ఎస్ కు చెందిన కార్పొరేటర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న మరునటి రోజు కేటీఆర్ ఖమ్మం వస్తూ ఉండటం రాజకీయంగా దొమ్మారం లేవనుంది. కేటీఆర్ ఖమ్మం రాక సందర్భంగా పార్టీ శ్రేణులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్**

**వరంగల్, ప్రభాతవార్త 6 జనవరి 2026 :**



జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాలిటీల పరిధిలో రూపొందించిన ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించి, ఏవైనా అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు అవసరం ఉంటే సూచనలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ పట్టణాల పరిధిలో ముసాయిదా ఓటరు జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటికే గత డిసెంబర్ 31న డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసి, అన్ని మున్సిపాలిటీల వారీగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు జరిపారని గుర్తు చేశారు. వచ్చిన ప్రతి అభ్యంతరాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ, వాటిని పారదర్శకంగా పరిష్కరించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ఇంకనూ ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే, తుది జాబితాను వెలువరించకముందే గడువు (జనవరి 8) లోగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేయాల్సిన వాటిని తగిన ఆధారాలు పరిశీలించి తప్పనిసరిగా సవరిస్తామని, ఈ విషయంలో రాజకీయ పార్టీలు కూడా సహకరించాలని కోరారు. ఓటరు జాబితాలో డూప్లికేషన్ లేకుండా, ఇతర వార్డుల పరిధిలో ఉన్న ఓటర్లను వారు నివసిస్తున్న వార్డు పరిధిలోని ఓటరు జాబితాలోకి చేర్చడం, కుటుంబ సభ్యులైన ఓటర్లు అందరూ సాధ్యమైనంత వరకు ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముసాయిదా జాబితాలో ఎక్కడైనా మరణించిన వారి ఓట్లు, రెండు చోట్ల నమోదైన ఓట్ల సమాచారం తెలిస్తే, తగిన ఆధారాలతో వివరాలు అందించాలని, వాటిని తప్పనిసరిగా తొలగిస్తామని అన్నారు. అభ్యంతరాలను సమగ్రంగా పరిశీలించి, వాటిని పరిష్కరించిన మీదట ఈ నెల 10న తుది ఓటరు జాబితాను వెలువరించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, మున్సిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్, భాస్కర్‌గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు బిజేపీ నుండి హరిశంకర్, ఏఐఎంఐఎం సయ్యద్ ఫైజుల్లా, వైఎస్సార్ సిపి రజనీకాంత్, టిడిపి శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం, కోర్టు ఆదేశాల ప్రకారం చైనీస్ మాంజా నిషేధించబడినది

**గీసుగొండ పోలీస్**

**గీసుగొండ. ప్రభాతవార్త**



ప్రభుత్వం మరియు కోర్టు ఆదేశాల ప్రకారం చైనీస్ మాంజా (నైలాన్ కైట్ స్ట్రింగ్) ఖచ్చితంగా నిషేధించబడినందున, పౌరులు దీనిని ఉపయోగించవద్దు. చైనీస్ మాంజా బయోడిగ్రేడబుల్ కాని నైలాన్ మరియు గాజు పూతతో కూడిన పదార్ధంతో తయారు చేయబడింది, ఇది చాలా ప్రమాదకరమైనది . ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, పిల్లలు, పక్షులు మరియు జంతువులకు తీవ్రమైన గాయాలు , మరణాలకు కూడా దారితీస్తుంది. దీని వాడకం ద్వారా రోడ్డు ప్రమాదాలను పెంచుతుంది. విద్యుత్ లైన్లను కూడా దెబ్బతీస్తుంది, విద్యుత్తు అంతరాయం, అగ్ని ప్రమాదాలకు దారితీస్తుంది. చైనీస్ మాంజా తయారీ, అమ్మకం, నిల్వ, రవాణా , వాడకం శిక్షార్హమైన నేరం. చట్ట ప్రకారం జైలు శిక్షతో సహా ఉల్లంఘించిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుంది. పిల్లలు సురక్షి తమైన కాటన్ కైట్ థ్రెడ్‌ను మాత్రమే ఉపయోగించగలరని తల్లిదండ్రులకు సూచన.ఎవరైనా చైనీస్ మాంజా చట్టవిరుద్ధమైన అమ్మకం లేదావాడకం చేస్తే కఠిన చర్యలు తీసుకో బడతాయి అని గీసుగొండ సిఐ విశ్వేశ్వర్ తెలిపారు.

## మచ్చాపూర్ హై స్కూల్ లో ఎం.ఈ.ఓ రవీందర్ ని సన్మానించిన ఆర్.యు.పి.పి. వరంగల్ జిల్లా శాఖ

**గీసుగొండ ప్రభాతవార్త:**



రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ వరంగల్ జిల్లా శాఖ, నూతనంగా గీసుగొండ మండల విద్యాధికారి బాధ్యతలు చేపట్టిన రవీందర్ గారిని మచ్చాపూర్ జడ్పీహెచ్ఎస్ లో ఘనంగాసన్మానించారు.అనంతరం రవీందర్ గారు ఆర్.యు.పి.పి. టి.జి. 2026 కాలమానిని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్.యు.పి.పి. జిల్లా అధ్యక్షులు అంకేశ్వరపు కుమారస్వామి,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.డి నజీరుద్దీన్, జిల్లా గౌరవ అధ్యక్షులు జక్కం దామోదర్,కోశాధికారి మంద రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు బోడ వినోద గార్లు పాల్గొన్నారు.అనంతరం మండలంలోని పాఠశాలల్లో క్యాలెండర్ పంపిణీ చేయడం జరిగింది.

## గీసుగొండ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి భక్తుల విరాళాలు

**గీసుగొండ ప్రభాతవార్త.**



గీసుగొండలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని భక్తిశ్రద్దలతో దర్శించుకున్న పలువురు భక్తులు ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించారు. కీర్తిశేషులు ఏనుగుల అయిల్ రెడ్డి-అహల్య కుటుంబ సభ్యులు, వాసిరెడ్డి రాజేష్ రెడ్డి-రక్షిత దంపతులు, అలాగే ఏనుగుల మోహన్ రెడ్డి-పద్మ దంపతులు ఆలయ అభివృద్ధి కోసం ఒక్కొక్కరు రూ.10,116 చొప్పున విరాలం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఏనుగుల సాంబరెడ్డి, వైస్ చైర్మెన్ చాడ సంజీవరెడ్డి సభ్యులు రామ కుమారస్వామి దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధి పనులు మరింత వేగవంతంగా చేపడతామని తెలిపారు.

# యువతి బలవన్మరణం ప్రేమ పేరుతో వేధింపులే కారణమా

**హైదరాబాదులో ఆత్మహత్య యువకుడు వేధించాడని తల్లిదండ్రుల ఆరోపణ**

**అనుమానస్పదంగా కేసు నమోదు**

**యువకుడి ఇంటి ముందు బాధిత కుటుంబ సభ్యుల ధర్నా**

*అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 7*

అశ్వాపురం మండలంలో ప్రేమ ఆత్మహత్యపై న్యాయం చేయాలని ప్రేమించిన యువకుడి ఇంటిముందు ధర్నా నిర్వహించిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది.అశ్వాపురంనకు చెందిన యువతి కనుకు సరస్వతి(21)గత ఏడాది నుండి కంప్యూటర్ కోచింగ్ కు వెళ్తూ హైదరాబాద్ లోని ఎల్బీనగర్ సమీపంలో ప్రభుత్వ వసతి గృహంలో నివాసం ఉంటుంది.గత రెండు నెలల నుండి పార్ట్ టైం గా ఒక ప్రైవేటు కాల్ సెంటర్లో పనిచేస్తుంది.ఈనెల నాలుగో తేదీ ఆదివారం మధ్యాహ్నం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందినదని తమకు ఫోన్ వచ్చినట్లు కుటుంబీకులు చెబుతున్నారు. మృతురాలి తల్లిదండ్రులు విలేకరులకు ఇచ్చిన వివరాల ప్రకారం అశ్వాపురంలో కనుకు నరసింహారావు కుమార్తె కనుకు సరస్వతి హైదరాబాదులో నివసిస్తూ ప్రైవేటు ఉద్యోగం చేస్తుందని నూతన సంవత్సర సందర్భంగా ఇంటికి వచ్చి తిరిగి శనివారం వెళ్ళిందని ఆదివారం ఉదయం కూడా తమతో ఫోన్లో మాట్లాడిందని సాయంత్రానికే ఉరివేసుకొని చనిపోయిందని తోటి స్నేహితులు,మీర్ పేట పరిధిలోని పోలీసులు సమాచారం అందించారని అన్నారు.సమాచారం అందుకున్న మేము వెంటనే హైదరాబాద్ లోని మీర్పేట్ పరిధిలో పోలీస్ స్టేషన్లోకి వెళ్లగా వారు మా అమ్మాయి మృతదేహాన్ని ఉస్మానియాలో పోస్టుమార్టం నిమిత్తం ఉంచామని మేము వెళ్ళిన వెంటనే మా యొక్క అనుమతితో పోస్టుమార్టం నిర్వహించి



అనుమానాస్పదంగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని మా చేతికి అప్పగించారన్నారు. అప్పటి దాకా నవ్వుతూ మాట్లాడిన నా కుమార్తె ఇలా చనిపోతుందని ఊహించలేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. వారి రెండో కుమార్తె మాట్లాడుతూ చనిపోయిన రోజు నంద కిషోర్ అనే యువకుడు నుండి తనకు కాల్ వచ్చిందని మీ అక్క చనిపోతానని నాతో చెప్పిందని చెప్పాడని,మా అక్క చనిపోవడం ఏమిటి నీతో ఎందుకు చెప్పిందని నేను అడిగానని ఒకవేళ డౌటు ఉంటే మీ అక్క తో పాటు ఉన్న స్నేహితురాలికి కాల్ చేయమని అంటే వెంటనే నేను మా అక్క స్నేహితురాలికి కాల్ చేయగా ఉరి వేసుకుని చనిపోయినట్లు సమాచారం అందిందన్నారు. ఈ సంఘటనలో నందకిషోర్ అనే యువకుడికి తన కుమార్తెకి ప్రేమ సంబంధం ఉందని కచ్చితంగా నా కూతురు చనిపోవటానికి కారణం నందకిషోర్ అని నా కూతురు న్యాయం జరగాలని ఆ యువకుడికి శిక్ష వేయాలని వారి ఇంటి ముందు తల్లిదండ్రులు ధర్నా నిర్వహించారు. మృతురాలు అశ్వాపురం గ్రామానికి చెందిన పాలడుగు నంద కిషోర్ అనే యువకుడితో ప్రేమలో ఉన్నట్లు తెలుస్తోంది. మృతికి కారణం ఆ యువకుడే అని ఆరోపిస్తూ మంగళవారం మృతురాలి బంధువులు తల్లిదండ్రులు అశ్వాపురం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి ప్రధాన రహదారిపై ఆందోళనకు దిగి ధర్నా కార్యక్రమం చేపట్టారు. సుమారు





అరగంటసేపు ఆందోళన కొనసాగించారు. ఆందోళన చేస్తున్న బాధితుల వద్దకు అశ్వాపురం ఎస్సై రాజేష్ తన సిబ్బందితో వచ్చి ఆందోళన కారులకు నచ్చజెప్పి ధర్నాను విరమింప చేశారు. ఆర్ అండ్ బి రహదారిపై ఆందోళన విరమించిన మృతురాలి పార్థివ దేహంతో కుటుంబీకులు బంధువులు వారు నూతనంగా నిర్మించుకుంటున్న ఇంటిముందు టెంటు వేసి మృతదేహంతో సహా ఆందోళన చేపట్టారు. మృతురాలి కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ఆందోళన కొనసాగిస్తామని కుటుంబ సభ్యులు తెలుపుతున్నారు.




# మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్యకు మాతృవియోగం

*నేలకొండపల్లి జనవరి 6 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మాతృవియోగంకు గురైనారు. ఉన్నం బ్రహ్మయ్య మాతృమూర్తి ఉన్నం అచ్చమ్మ (96) మంగళవారం సాయంత్రం మృతి చెందారు. మృతురాలు ఉన్నం అచ్చమ్మకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఈ మృతి విషయం తెలిసిన వెంటనే పాలేరు మాజీ శాసనసభ్యుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కందాళ ఉపేందర్ రెడ్డి తన ప్రగాఢ సంతాపంను తెలిపారు. మృతురాలు ఉన్నం అచ్చమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# భారీగా బెల్లం పటిక పట్టివేత

*టేకులపల్లి జనవరి 6 ప్రభాతవార్త :*

టేకులపల్లి మండలం లచ్య తండా గ్రామానికి చెందిన మహిళా నాటు సారా అమ్ముతుందని సమాచారం మేరకు కొత్తగూడెం ఎక్సైజ్ సిబ్బంది తనిఖీ చేశారు టాస్క్ ఫోర్స్ ఎస్సై గౌతమ్ తెలిపిన వివరాల ప్రకారం లచ్య తండా గ్రామానికి చెందిన జర్పుల సరోజ వద్ద 180 కిలోల బెల్లం 50 కేజీల పటిక నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు నాటు సారా తయారీకి వాడిన పానకాన్ని సంఘటన స్థలంలోని ధ్వంసం చేసి సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు తనిఖీలలో హబీబ్ పాషా గురువయ్య సుమంత్ రమేష్ పార్థసారథి పాల్గొన్నారు.

# నేడు అశ్వారావుపేటలో బయోచార్‌పై ఉచిత శిక్షణ

*అశ్వారావుపేట అర్బన్, జనవరి 6 ప్రభాతవార్త:*

నేడు అశ్వారావుపేటలో జిల్లాలోని రైతులకు ఆధునిక, పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు మహారాష్ట్రకు చెందిన ప్రముఖ బయోచార్ నిపుణులు పరశురాం కైలాస్ అఖరే ఆధ్వర్యంలో బయోచార్‌పై ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ఈ ఉచిత శిక్షణ కార్యక్రమం రెండు రోజుల పాటు నిర్వహించబడనుండగా, మొదటి రోజు హెచ్ఎన్‌టిసి గరిమెళ్ళపాడులో విజయవంతంగా నిర్వహించడంజరిగిందని ఆయన పేర్కొన్నారు. రెండో రోజు శిక్షణ కార్యక్రమం నేడు అనగా 7వతేదీ బుధవారం ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు స్థానిక

అగ్రికల్చర్ కాలేజ్‌లో నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ శిక్షణకార్యక్రమంలో బయోచార్ తయారీ విధానం, దాని ప్రయోజనాలు, మట్టిసా రాన్నిపెంపొందించడంలో బయోచార్ పాత్ర, రసాయన ఎరువుల వినియోగం తగ్గించడం, పంటదిగుబడులు పెంచడం వంటి అంశాలపై రైతులకు ప్రత్యక్షంగా శిక్షణఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. బయోచార్ వినియోగం ద్వారా నేల ఆరోగ్యం మెరుగు పడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ఇది ఎంతో ఉపయోగ కరమని తెలిపారు. శిక్షణకు సంబంధించిన వివరాలు మరియు లొకేషన్‌సమాచారం కోసం క్రింది వారిని సంప్రదించ వచ్చని తెలిపారు.


**IN THE COURT OF THE VII ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA FDP 13/2023, IA 874/2023, OS 321/2012.**

**BETWEEN:**
Janamala Rani & Others .... Petitioners/Plaintiffs
And
15) Bodapati Jessi Mary Routh Gordanamma,W/o. Late B. Venkateswara Rao
16) Bodapati Satish, S/o. Late B. Venkateswara Rao
17) Bodapati Sarath, S/o. Late B. Venkateswara Rao
18) Bodapati Chaitanya, D/o Late B. Venkateswara Rao
19) Bodapati Rakesh, S/o Late B. Venkateswara Rao
Respondent Nos.15 to 19 Residence of D.No.10-6-2/3, Near Mondi Gate, Mamillagudem, Khammam.
...Respondents 15 to 19/ Defendants No.15 to 19.

ఈ నెంబరు దావాలో సదరు రెస్పాండెంట్స్‌కు ఎన్ని సార్లు కోర్టు ద్వారా నోటీసులు పంపించిన అందుకొనక పోవుటచే పై కోర్టువారు పేపరు పబ్లికేషన్ ఆర్డర్ పాస్ చేసియున్నారు. సదరు రెస్పాండెంట్స్ నెం.15 టు 19కు ది: 27-01-2026 ఉదయం గం.10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు వున్న తెలుపుకొనవలెను. లేనిచో వారి పరోక్షమున దావా తీర్మానించ బడునని ఇందు మూలంగా తెలియ జేయడమైనది.

**వాయిదా: 27-01-2026.**

డా॥ డి.వి. రమణా రెడ్డి, LLM., Ph.D., పి. శ్రీనివాసరావు, LLM., న్యాయవాదులు, విజయవాడ.


# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్7.30 లక్షల చోరీ సొత్తు రికవరీ.

**ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్..**

*ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.*

రఘునాథపాలెం పోలీసుల ఆధ్వర్యంలో కోయచిలక క్రాస్ రోడ్ వద్ద మంగళవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆటో లో వస్తున్న వారు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా ఆటోను వెంబడించి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోని విచారించగా మూడు రోజుల క్రితం రేగులచిలక గ్రామ పరిధిలో తెల్లబోయిన రాంబాబు ఇంటిలో మధ్యాహ్నం సమయంలో ముందస్తు పదకం ప్రకారం ముదిగొండ మండలం, ముత్తారం గ్రామానికిన్ చెందిన లంజపల్లి శేకర్ !! టోనీ, రేగులచేలక గ్రామానికి చెందిన జంగా వెంకన్న మరియు కోయచేలక గ్రామానికి చెందిన కొరకోప్పుల నవీన్ అనుముగ్గురు వ్యక్తులు రాంబాబు ఇంటికి వెళ్లి తలుపులు పగలగొట్టి ఇంటిలోకి వెళ్లి బీరువా పగలగొట్టి అందులోని రూ.7,30,740/ లక్షల విలువ గల 114 గ్రాముల బరువు గల బంగారపు వస్తువులు దొంగిలించగా , వారి వద్ద నుండి మంగళవారం 7,30,740 లక్షల విలువగల బంగారు నగలు, ఒక ఆటో ని స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగ్నిదని సిఐ ఎండి ఉస్మాన్ షరీఫ్ తెలిపారు.నిందితుల వివరాలుతి1. లంజపల్లి శేకర్ !!టోనీ శీ/వీ నాగేశ్వరరావు, వయసు: 30 సం,,రాలు, వృత్తి: ఆటో డ్రైవర్ శీ/ని ముత్తారం గ్రామం, ముదిగొండ మండలం. ( గతం లో ఇతని పై వైరా, ఖమ్మం రూరల్,జగ్గయ్యపేట లలో దొంగతనం మరియు చైన్ స్నాచింగ్ కేసులు ఉన్నాయి.)తి2. జంగా వెంకన్న శీ/ని వీరయ్య, వయ్యస్సు: 37 సం, నివాసం: రేగులచేలక గ్రామం, రఘునాధపాలెం మండలం. తి3. కొరకోప్పుల నవీన్ ఇట్టి కేసుని ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన రఘునాథపాలెం ది. లీదీ.ఉస్మాన్ షరీఫ్,శీ। లు 1) బి.నరేష్ 2) లీ. తేజేశ్వర్ రెడ్డి మరియు సిబ్బంది శీ.రవి కుమార్(బీది344), రీ. సంజీవ్ కుమార్(బీది1254), శ్రీనివాసులు(శిది1029) మరియు పోలీస్ స్టేషన్ సిబ్బందిని దిశి సునీల్ దత్తు ।శిశీ మరియు శీ.జు.రమణమూర్తి తిదిశి ఖమ్మం టౌన్ అభినందించడం జరిగ్నిది.



# మణుగూరులో చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

**రూ 4.50 లక్షల విలువ గల వెండి స్వాధీనం**

**మణుగూరు సిఐ పాటి నాగబాబు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 06:*

మణుగూరులో చోరీకి పాల్పడ్డ వ్యక్తిని మంగళవారం అరెస్ట్ చేసినట్లు సీఐ పాటి నాగ బాబు తెలిపారు. మణుగూరు సీఐ తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల మణుగూరు పట్టణంలోని సుందరయ్యనగర్ లో చోరీకి పాల్పడిన అబ్దుల్ మతీన్ మున్నా అనే వ్యక్తిని మంగళవారం అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 4 లక్షల 50వేల విలువగల 1764 గ్రామాల వెండి స్వాధీనం చేసుకున్నట్లు, ఇతని పై సుమారు 30 కేసులు నమోదై నట్లు , ఖమ్మం జిల్లా దంసలాపురం చెందిన ఈ వ్యక్తి డోర్నకల్, మణుగూరులో చోరీకి పాల్పడని, ఇతను గతంలో పిడి యాక్టు లో జైలుకు వెళ్లి వచ్చి నట్లు. ఈ చోరీ లకు పాల్పడిన వ్యక్తిని పట్టుకున్న సిబ్బందిని మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి అభినందించినట్లు సిఐ నాగబాబు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై నగేష్ కుమార్, ఎస్సై శ్రావణ్ కుమార్



# చైనీస్ మాంజాపై ఉక్కుపాదం

**- విక్రయించినా, నిల్వ ఉంచినా క్రిమినల్ కేసులు**

**- భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**



**భద్రాచలం,ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ వేళ నిషేధిత చైనీస్ మాంజా విక్రయాలు,వాడకంపై కఠిన చర్యలు తీసుకొనబడుతాయని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనను విడుదల చేశారు.పక్షుల స్వేచ్ఛకు,అమాయక వాహనదారుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తున్న ఈ ప్రమాదకరమైన మాంజాను ఎవరైనా రహస్యంగా విక్రయించినా,నిల్వ ఉంచినా ఉపేక్షి ంచే ప్రసక్తే లేదని అన్నారు.నిబంధనలు అతిక్రమించిన వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పండుగ పూట గాలిపటాలు ఎగురవేయడం సంప్రదాయమే అయినప్పటికీ,అది ఇతరుల ప్రాణాలకు ముప్పుగా మారకూడదన్నారు.చైనీస్ మాంజా పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తుందని తెలిపారు.ఇది మట్టిలో కలిసిపోక ఏళ్ల తరబడి అలాగే ఉండిపోతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ చట్టం1986 ప్రకారం ప్రభుత్వం చైనీస్ మాంజా తయారీ,విక్రయం,నిల్వ,వినియోగంపై పూర్తిస్థాయి నిషేధం విధించడం జరిగిందని సూచించారు.ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేసేందుకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గారి ఆదేశాలతో భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినామని తెలిపారు.భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా అన్ని గాలి పటాల విక్రయ కేంద్రాలు,చిన్న కిరాణా దుకాణాలు,అనుమానిత గోదాములపై దిదిళీ మరియు స్థానిక పోలీసులతో సంయుక్తంగా ఆకస్మిక దాడులు నిర్వహిస్తామని అన్నారు.కేవలం విక్రయదారులే కాకుండా,ఇతర రాష్ట్రాల నుంచి భద్రాచలానికి అక్రమంగా ఈ నిషేధిత మాంజాను రవాణా చేస్తున్న ట్రాన్స్ పోర్ట్ ఏజెన్సీలు,పార్శిల్ సర్వీసులపైనా నిఘా పెంచామని,వారి ప్రమేయం ఉన్నట్లు తేలితే ఏజెన్సీ యజమానులపైనా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.చైనీస్ మాంజాలో ప్లాస్టిక్,ఇతర సింథటిక్ పదార్థాలతో పాటు గాజు పెంకుల మిశ్రమం పూతగా ఉంటుందని,దీని వల్ల ద్విచక్ర వాహనదారుల మెడలు తెగిపోవడంతో పాటు,పిల్లల వేళ్లు తెగిపోయే ప్రమాదం ఉందని అన్నారు.అంతేకాకుండా,ఇందులో ఉండే మెటాలిక్ పదార్థాల వల్ల విద్యుత్ తీగలకు తగిలినప్పుడు షాక్ కొట్టి పిల్లలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.పట్టణ పౌరులు కూడా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని పోలీస్ శాఖ తరపున విజ్ఞప్తి చేశారు.తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా గుట్టుచప్పుడు కాకుండా నిషేధిత చైనీస్ మాంజా విక్రయిస్తున్నట్లు లేదా నిల్వ చేసినట్లు గమనిస్తే వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి గానీ,ఏఎస్పీ కార్యాలయ ఫోన్ నంబరు 8712682104 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# భద్రాచలంలో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో క్యాలెండర్, స్టిక్కర్ల ఆవిష్కరణ




**భద్రాచలం టౌన్,ప్రభాతవార్త:** టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మరియు జిల్లా కమిటీల పిలుపుమేరకు ఈరోజు భద్రాచలం పట్టణంలో టీఎస్ యుటి ఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలల్లో క్యాలెండర్, స్టిక్కర్లను ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, భద్రాచలం మండల కమిటీ అధ్యక్షులు కొమరం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి పి.ఎస్.వి. ప్రసాద్ బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాకార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ, పాఠశాలల్లో ఉపాధ్యాయులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నామని, వాటిని జిల్లా మరియు రాష్ట్ర కమిటీల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న డీఏలను తక్షణమే విడుదల చేయాలని, పిఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి పిఆర్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం సి.పి.యస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని విజయ్ కుమార్ గారు స్పష్టం చేశారు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీఎస్ యుటిఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

# అసాంఘిక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలి..!




**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:** భద్రాచలం ఏఎస్పీని అభినందించిన దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్భద్రాచలం భద్రాచలంలో గత సంవత్సర కాలంగా అసాంఘిక శక్తులు పెట్టరేగిపోతూ దాడులు హత్యల వరకు వెళ్తున్నారని వారి పట్ల పోలీసులు అత్యంత కఠినంగా వ్యవహరించాలని దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజ లక్ష్మి కోరారు. మంగళవారం భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ని దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల రాజుపేట జగదీష్ కాలనీ ఏఎంసీ కాలనీలలో అకస్మాత్తుగా తనిఖీలు చేసి అనుమానితులను అదుపులో తీసుకోవడం ద్వారా ప్రజలకు మనోధైర్యం కలిగిందని అన్నారు. ఇటువంటి తనిఖీలు పట్టణ వ్యాప్తంగా ఉన్నటువంటి శివారు కాలనీలలో నిర్వహించాలని కోరారు. భద్రాచలం శాంతి భద్రతల పట్ల ఎస్పీ తీసుకున్న చొరవను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. పట్టణంలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెట్టడం వల్ల మద్యం యువకులకు విచ్చలవిడిగా అందుబాటులోకి వస్తుందని ఆ కారణంతోనే మద్యం మత్తులో యువకులు చనికావేశంలో అనేక రకాల తప్పులకు పూనుకుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ మద్యంతోపాటు గంజాయి వంటి మత్తు పదార్థాలను యువతకు అందకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా యువకులకు ప్రత్యేక సెమినార్లు నిర్వహించి యువకులను చైతన్యవంతులు చేసి మత్తు పానీయాల వైపు వెళ్లకుండా చూడాలని కోరారు. ఇటీవల కాలంలో మహిళలు యువతులు సైతం సాయంత్రం ఏడు దాడితే బయటికి రావాలంటే భయపడాల్సిన పరిస్థితి వస్తుందని వీటికి ప్రధాన కారణం మత్తు పదార్థాలేనని అని అన్నారు. దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతీ యువకులకు సాంస్కృతిక క్రీడా పోటీలను సైతం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు భద్రాచలం మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గిరి మాల్ట్ త్వరలో ప్రారంభించడానికి ప్రణాళికలు

**- ఐటీడీఏ పీవో బి.రాహుల్**

**భద్రాచలం ప్రభాతవార్త:** అత్యాధునిక హంగులతో చూపరులకు ఆకట్టుకునేలా గిరిజనులకు ప్రకృతి పరంగా లభించి ఆరోగ్యాన్ని ఇచ్చే అటవీ వస్తువులతో పాటు అన్ని రకాల వస్తువులు లభించేలా ఐటీడీఏ ద్వారా గిరి మాల్ట్ త్వరలో ప్రారంభించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. మంగళవారం నాడు తన ఛాంబర్ లో డీఆర్డీఏ మరియు ఐటీడీఏ అధికారులు ఐటీసీ అధికారులతో భద్రాచలం పట్టణంలో గిరి మాల్ ఏర్పాటు చేయడానికి ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా ఖమ్మంలో ఎస్ హెచ్ జి మహిళలు ఏర్పాటు చేసిన షాపింగ్ మాల్టు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలో గిరిజనులకు అడవులలో దొరికే అటవీ ఫలాలు కుంకుడుకాయలు, కరక్కాయలు, చింతచిగురు, ఇప్పపువ్వులతో పాటు ప్రజలందరికీ అవసరమయ్యే అన్ని రకాల వస్తువులను సరసమైన ధరలలో విక్రయించడం జరుగుతుందని అన్నారు. చూపరులకు మరియు కొనుగోలుదారులకు ఆకట్టుకునేలా భద్రాచలం పట్టణంలో ఉన్న జిసిసి గిరిజన బజార్ ను సరికొత్తగా డిజైన్ చేసి పనులు ప్రారంభించాలని ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్ కు ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న రైతుల వివరాలు మరియు పండించే పంటల వివరాలు వారు సరఫరా చేసే ప్రొడక్ట్స్ కు సంబంధించిన వివరాలు సేకరించాలని అగ్రికల్చర్ ఆఫీసర్ ఉదయ్ కుమార్ కు ఆదేశించారు. అనంతరం గిరి మాల్ లో ఏ వస్తువులు ఎక్కడ అమర్చాలో వాటికి సంబంధించిన ర్యాకులు ఇతర ఫర్నిచర్ ఏర్పాట్లు అలాగే సామాన్లు భద్రపరిచే స్టోర్ రూమ్ నకు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించాలని అన్నారు. మార్చి నెలలో పూర్తిస్థాయిలో పనులు పూర్తి అయిపోయి శ్రీరామనవమి నాటికి గిరి మాల్ట్ ప్రారంభించడానికి అధికారులు వారికి అప్పగించిన పనులను చాలా బాధ్యతగా నిర్వహించాలని అన్నారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు తెల్ల వెంకటరావు మరియు ఇతర శాఖల అధికారులు భద్రాచలం పట్టణంలోని గిరి బజారును సందర్శించి గిరి మాల్ట్ ఏర్పాటుకు రూపొందించవలసిన ప్రణాళికల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డి ఎం జి సి సి సమ్మయ్య, ఐటీసీ డిఎం చంగల్ రావు, డి ఈ హరీష్, టి ఏ శ్రీనివాస్, జేడీఎం హరికృష్ణ, డి ఆర్ డి ఏ సిబ్బంది ఎం ఎస్ ఎం ఈ గ్రూప్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.






# రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు అవగాహన

**భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త:**



మంగళవారం జూనియర్ కాలేజ్ హై స్కూల్ నందు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల గురించి వివరించారు. అనంతరంలో విద్యార్థుల చేత ప్రతిజ్ఞ కూడా చేయించారు. అదేవిధంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలుని నిర్వహించి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఫారుక్ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బస్సులను తనిఖీ చేసిన ఏఎస్పీ




**భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త:** ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ చైతన్య స్కూల్ నందు స్కూల్ బస్సులను తనిఖీ చెసారు. స్కూల్ బస్సు పత్రాలను తనిఖీ చేశారు. డ్రైవర్లను పరీక్షి ంచి వారి డ్రైవింగ్ లైసెన్సులు కూడా తనిఖీ చేశారు. విద్యార్థులకు రోడ్డు భద్రతనియమాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, కళాశాల సిబ్బంది, బస్సు డ్రైవర్లు, బస్సు ఓనర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి : రావుల వెంకట్ రెడ్డి

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్‌గా పోటీ చేస్తున్న రావుల వెంకటరెడ్డి కోరారు. మంగళవారం భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట దేవదానం, కార్యదర్శి పి.శ్రీనివాసాచారి అధ్యక్షత ఏర్పాటు చేసిన సమావేశంలో రావుల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. భద్రాచలం బార్ అసోసియేషన్ సమావేశంలో వెంకటరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ న్యాయవాదుల హక్కుల కోసం నిరంతరం పోరాడి హక్కులను సాధించుకునేందుకు తాను చేసే పోరాటానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి న్యాయవాది పేరు నమోదు సమయంలోనే హెల్త్ కార్డు జారీ అయ్యే విధంగా కృషి చేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జూనియర్ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. న్యాయవాదులకు ఉపకార వేతనాలు అందేలా చర్యలు తీసుకునేందుకు కట్టుబడి ఉన్నట్లు హామీ ఇచ్చారు. అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ ప్రతి న్యాయవాదికి హక్కు అని స్పష్టం చేస్తూ, అవసరమైన న్యాయవాదులందరికీ సంక్షేమం చేరేలా కృషి చేస్తానన్నారు.అడ్వకేట్స్



ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలు చేయడంతో పాటు, అవసరమైన సవరణలు జరిగేలా బార్ కౌన్సిల్ మరియు ప్రభుత్వంతో సమన్వయం చేస్తానని స్పష్టం చేశారు. న్యాయవాదుల భద్రత, గౌరవం, మరియు హక్కుల పరిరక్షణ కోసం తగిన ప్రతి వేదికపై గళం వినిపిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కొడాలి శ్రీనివాసన్, భద్రాచలం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు టి చైతన్య, కె విద్యాసాగర్, మస్తాన్, కొలిచలం నవీన్, సాధనపల్లి సతీష్, కాపుల ప్రకాష్, అంబేద్కర్, సాయి వంశీ, తరుణి, శారద రెడ్డి, అరుణశ్రీ, అంజలిలతో పాటు భద్రాచలం న్యాయవాదులు పాల్గొన్నారు. సభ ముగింపు సమయంలో తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు ఇవ్వాలని కోరిన రావులవెంకట్ రెడ్డిని భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం

## - మండల కేంద్రంలో పోలీస్ బైక్ ర్యాలీ

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 6:**

జూలూరుపాడు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, సబ్ ఇన్స్పెక్టర్ బాదావతి రవి ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ సమీపం నుంచి సాయిబాబా ఆలయం వరకు బైక్ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ లక్ష్మి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించి, ప్రజల్లో అవగాన కల్పించడం కోసం ప్రభుత్వం ప్రతి ఏటా జాతీయ భద్రతా ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కోరారు. డ్రైవింగ్ చేసే సమయంలో విధిగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలని



అన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపటం చాలా ప్రమాదకరమని సూచించారు. సురక్షితమైన డ్రైవింగ్ వలన రోడ్డు ప్రమాదాలు, మరణాలను తగ్గించవచ్చని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనల గురించి కూడా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గజ్జల శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది, యువత పాల్గొన్నారు.

# గ్రామాలలో ప్రజా బాట చేపట్టిన విద్యుత్ శాఖ

**టేకులపల్లి, జనవరి 6 ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు ప్రజాబాట కార్యక్రమాన్ని చేపట్టారు ప్రజల వద్దకే పాలన అన్నట్లుగా విద్యుత్ శాఖ అధికారులు వారం వ్యవధిలో మూడు రోజులు గ్రామాలలో విద్యుత్ సమస్యలపై పరిష్కారం దిశగా వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ ఆపరేటర్ రంగస్వామి, డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ సేఫ్టీ అధికారి కృష్ణ, అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ రఘురామయ్య, టేకులపల్లి ఏఈ హట్కర్ దేవ, సబ్



ఇంజనీర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు షీ టీం అవగాహన

**టేకులపల్లి జనవరి 6 ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలం బొమ్మనపల్లి ప్రభుత్వ హైస్కూల్లో షీ టీం విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా షీ టీం ఎస్సై లక్ష్మణ్ మాట్లాడుతూ... ఆడపిల్లలు సమాజంలో ధైర్యంగా చదువుకొని ముందుకు సాగాలి ఆకతాయిలు పాఠశాలలో గాని బయట గాని భయాందోళనకు గురి చేస్తే 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సమాజంలో మంచి చెడులు జరుగుతా ఉంటాయి తల్లిదండ్రులు గాని ఉపాధ్యాయులకు గాని చెప్పి ధైర్యంగా ముందుకు సాగాలని అన్నారు ఈ కార్యక్రమంలో షీ టీం ఏఎస్ఐ నాగయ్య కానిస్టేబుల్ రాంబాబు హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు పాఠశాల హెచ్ఎం మంగీలాల్ ఉపాధ్యాయులు



విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలోని లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో బొమ్మల కొలువు

**రుద్రంపూర్, జనవరి 6 ప్రభాతవార్త:** కొత్తగూడెం ఏరియాలోని లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం బొమ్మల కొలువు కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగూడెం ఏరియా సేవ, లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు జి. మధురవాణి షాలేం రాజు అధ్యక్షతలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్. మాలతి సూర్యనారాయణ, కే. విజయ వెంకటేశ్వర్లు, ఎం. పద్మ తిరుమల రావు విచ్చేసారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి బొమ్మల కొలువు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. ప్రకృతిని ప్రతిబింబించేలా పల్లెటూరు, గోకులం, బృందావనం, దశావతారాలు మొదలగు అంశాలు, సింగరేణిలో అన్ని మతాలవారు హిందూ, ముస్లిం, క్రిస్టియన్లు సామరస్యంతో అన్నదమ్ములలా కలిసి మెలసి ఒకే కుటుంబం ఒకే లక్ష్యం, భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని తెలిపేందుకు ప్రతి ఏటా ఈ బొమ్మల కొలువు కార్యక్రమం నిర్వహించుకుంటారని, మన ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఈ



కార్యక్రమంలో వివిధ రకాల ప్రతిమలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు, సత్తుపల్లి సేవా అధ్యక్షురాలు సిహెచ్. లక్ష్మి శ్రీనివాస్, మణుగూరు సేవా అధ్యక్షురాలు డి. సుమతి రామచందర్, ఇల్లందు సేవా అధ్యక్షురాలు



ఈ. రమ కృష్ణయ్య, కొత్తగూడెం ఏరియా ఎస్ఓటు జిఎం జి.వి.కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ, ఎజిఎం (ఫైనాన్స్) బీభత్స, ఎజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు ఇతర విభాగాధిపతులు, అధికారులు, కొత్తగూడెం లేడీస్ క్లబ్ సెక్రెటరీ సునీత మురళీ, కొత్తగూడెం లేడీస్ క్లబ్ సభ్యులు మరియు కార్పొరేట్, ఇల్లందు, మణుగూరు లేడీస్ క్లబ్ సభ్యులు, సేవా సెక్రెటరీలు హాజరయ్యారు.

# సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ శాఖ ప్రజాబాట

## - సూపరింటెండెంట్ ఇంజనీర్ మహేందర్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 6:**



విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ శాఖ ప్రత్యేకంగా ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యుత్ శాఖ ఇంజనీర్ మహేందర్ తెలిపారు. మంగళవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జూలూరుపాడు గ్రామంలో నిర్వహించిన ప్రజాబాట కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వియోగదారులు, రైతులు సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబర్ 1912 కు కాల్ చేయాలని కోరారు. వ్యవసాయ మోటర్లు వినియోగించే రైతులు, గృహ విద్యుత్ వినియోగదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ శాఖ నాణ్యమైన నిరంతర విద్యుత్ ను సరఫరా చేస్తుందని చెప్పారు. విద్యుత్ స్తంభాల మధ్య అవసరమైన చోట మిడిల్ పోల్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇళ్లపై కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా మారిన విద్యుత్ లైన్లను సరి చేస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్తు తమ సమస్యలను వివరించారు. గత పదేళ్ల క్రితం మర్మత్తులకు గురైన ట్రాన్స్ ఫార్మర్ ను నేటివరకు రైతులకు అందుబాటులోకి తీసుకు రాలేదన్నారు. గత నెల పదిహేను రోజుల క్రితం ట్రాన్స్ ఫార్మర్ కాలిపోయిందని, నేటి వరకు మరొక ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయకపోవడంతో సాగునీరు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని గుండెపున్ని మధుసూదన్ రావు అనే రైతు ఎస్ఈ ఎదుట అవేదన వ్యక్తం చేశారు. పొలాల్లో విద్యుత్ స్తంభాలు అస్తవ్యస్థంగా ఉన్నాయని, సుబాబుల్ పంటకు పోల్స్ అడ్డంకిగా ఉన్నాయని తెలిపారు. రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని ఎస్ఈ హామీ ఇచ్చారు. పొలాల్లో విద్యుత్ స్తంభాలు మార్చుకునేందుకు రైతులు సొంత ఖర్చులు పెట్టుకునేందుకు ముందుకు వస్తే విద్యుత్ శాఖ అధికారులు లైన్ కు ఎస్టిమేషన్ వేసి అనుమతులు ఇస్తామన్నారు. విద్యుత్ శాఖ వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్ 1912 కు కాల్ చేసి సమస్యలను చెప్పాలని, ఫిర్యాదుదారుని పేరు, సమస్యను రిజిస్టర్ లో నమోదు చేస్తారన్నారు. ఆన్ లైన్ లో అధికారులు సమస్య పరిష్కారమైనది.. లేనిది మానిటరింగ్ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ వెంకటేష్, ఏడీఈ లు రవి కుమార్,రాంబాబు, ఏఈ ప్రవీణ్, లైన్ మెన్ నల్లగట్ల భాస్కర్, రైతులు చిలుకూరి రమేష్, గుండెపున్ని వెంకటేశ్వర్లు, పెంటికల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# నివాళులు అర్పించిన కోరం సురేందర్ ఉమా

**టేకులపల్లి జనవరి 6 ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలం 9వ మైల్ తండా గ్రామానికి చెందిన రోడ్డు ప్రమాదాలు మృతి చెందిన యువకుడు గుగులోత్ అశోక్ కు నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ ఉమా వారి నివాసానికి వెళ్లి భౌతికాయానికి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోత్ పూర్ణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భద్రు, ఈది గణేష్,బోడ మంగీలాల్ సంజయ్, బాబు, సర్దార్, తదితరులు పాల్గొన్నారు.

# అభ్యంతరాలను లిఖితపూర్వకంగా సమర్పించాలి...

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**కొత్తగూడెం, జనవరి 6 ప్రభాతవార్త:** మున్సిపాలిటీ ముసాయిదా ఓటరు జాబితాకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీలు, లిఖితపూర్వకంగా నిర్ణీత గడువులోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కోరారు. మంగళవారం ఐ డి ఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 1102025 నాటికి ఓటరుగా నమోదు అయిన ప్రతి వ్యక్తిని ఎపిక్ కార్డులో పేర్కొన్న చిరునామా ఆధారంగా ఆయా డివిజన్‌లకు సంబంధించిన ఓటరు జాబితాలో చేర్చడం జరిగిందని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాకు సంబంధించి ఈ నెల 9వ తేదీ వరకు స్వీకరించే అభ్యంతరాలను పూర్తిగా పరిశీలించి, పరిష్కరించిన అనంతరం 10వ తేదీన తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు అశ్వరావుపేట, ఇల్లందు మున్సిపాలిటీల పరిధిలోని మొత్తం 106 వార్డులకు గాను 1,85,750 మంది ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటరు జాబితాను సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ జాబితాలో పేరు, చిరునామా, వార్డు, ఇతర వివరాల్లో ఏవైనా పొరపాట్లు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులకు వేర్వేరు వార్డుల్లో ఓట్లు నమోదై ఉండటంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు వార్డుల్లో నమోదు అయి ఉంటే, సంబంధిత దరఖాస్తుల ఆధారంగా వాటిని సరిచేసే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్, అశ్వరావుపేట మున్సిపల్ కమిషనర్ నాగరాజు, సిపిఎం తులసీరామ్, బిజెపి నోముల రమేష్, సిపిఐ శ్రీనివాస్, జే ఎస్ పి సందీప్, ఐ ఎన్ సి లక్ష్మణ్ అగర్వాల్, టిడిపి కళ్యాణ లక్ష్మీ మ్రపతి, బీఎస్పీ శంకరయ్య, ఏ ఏ పి రమేష్ తదితర రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగ అధికారులు పాల్గొన్నారు.

# స్పందన....

**- "ఇందిరమ్మ ఇండ్లు రెండు లక్షలకు అమ్మకం" కథనంపై స్పందించిన పీడీ రవీంద్రనాథ్**



**చంద్రుగొండ ప్రభాతవార్త :** చంద్రుగొండ మండలంలో మంగళవారం వార్తాపత్రికలో వెలువడిన ఇందిరమ్మ ఇండ్లు రెండు లక్షలకు అమ్మకంపై వచ్చిన వార్త శీర్షిక ..... మండలంలో హోల్సేల్ చేసింది అటు అధికారులకు ఇటు అధికార పార్టీ నాయకులకు ముచ్చెమటలు పట్టించిన కథనంపై స్పందించిహౌసింగ్ సొసైటీ పీడి రవీంద్రనాథ్ మంగళవారం ఉదయాన్నే చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం చేరుకొని నేరుగా లబ్ధిదారుని ఇంటికి వెళ్లి వివరాలను సేకరించారు అనంతరం ఇందిరమ్మ ఇల్లు నిర్మించ తున్న ఇంటిని మరియు చుట్టూ ప్రక్కల వారిని ఆరా తీసి లబ్ధిదారుని ని ఇంటిని. అమ్మినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి తర్వాత మీపై చర్యలు ఉంటాయని అన్నారు అప్పటివరకు బిల్లులు చెల్లించకూడదని సంబంధిత అధికారులను ఆదేశించినారు చెల్లించిన బిల్లును రీకవరు చేసే అందుకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు ఇందిరమ్మ ఇల్లుఅమ్మినట్లు రుజువైతే అమ్మిన వారిపై అలానే. కొన్న వారిపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలోని హౌసింగ్ ఏఈ వినయ్ గ్రామ కార్యదర్శి మరియు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు సంరక్షణ చట్టం -2005 క్యాలెండర్ల ఆవిష్కరణ

**- పాల్గొన్న కొత్తగూడెం డీఎస్పీ మహమ్మద్ రెహమాన్**



**కొత్తగూడెం టౌన్, జనవరి 6 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని డివిజనల్ పోలీసు కార్యాలయంలో సమాచార హక్కు సంరక్షణ చట్టం2005 నూతన సంవత్సర 2026 క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొత్తగూడెం డీఎస్పీ మహమ్మద్ రెహమాన్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ... సమాచార హక్కు సంరక్షణ చట్టం పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ పనుల్లో పారదర్శకతకు ఈ చట్టం ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. సామాన్య పౌరులకు చట్టం పట్ల అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజర్ మహమ్మద్ రియాజ్ మాట్లాడుతూ.. సమాచార హక్కు సంరక్షణ చట్టం2005 నిబంధనల ప్రకారం దరఖాస్తుదారులకు సకాలంలో సమాచారం అందించేలా అధికారులు బాధ్యత వహించాలని కోరారు. పారదర్శక పాలన కోసం తమ కమిటీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బండి రాజ్ గౌడ్, ఎస్.కే. పాష, చింతల చేరువ గిరోషం, గోపాల్ రావు తదితరులతో పాటు పలువురు ప్రభుత్వ అధికారులు, సమాచార హక్కు సంరక్షణ చట్టం కమిటీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ శీతాకాల శిభిరం ప్రారంభం



**లక్ష్మీ మ్రదేవిపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:** వివేకవర్ధిని డిగ్రీ , పీజి కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పాల్వంచ మండలం ఎర్రగుంటలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు జాతీయ సేవా పథకం శీతకాల శిభిరం ప్రారంభం అయినది. ఈ శిభిరానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్.ఎస్.ఎస్ కన్వీనర్ డాక్టర్ వేముల కామేశ్వర్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... విధ్యార్థి దశ నుండే సేవా భావాన్ని అలవరుకోవాలని, జాతీయ సేవా పథకం వాటి యొక్క విలువలను, విద్యార్థులకు ఉండవలసిన సేవా గుణం గుర్చి వివరించారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన కళాశాల చైర్మన్ యం.వి చౌదరి మాట్లాడుతూ.... విద్యార్థులు చదువుతో పాటు సామాజిక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సేవా కార్యక్రమాలతో ఇతరులకు ఆధర్శంగా ఉండాలని ప్రకృతిని చూసి నేర్చుకోవాలని ప్రతి విద్యార్థి ఇంటిలో ఒక మొక్కను నాటాలని, నైతిక విలువలను పాటించాలని సూచించారు. కళాశాల సి.ఇ.వో చైతన్య కృష్ణ మాట్లాడుతూ దేశా అభివృద్ధిలో విద్యార్థులు వెన్నముకలాంటి వారని ఈ శిభిరం ద్వారా గ్రామంలో అనేక మంచి కార్యక్రమలను చేసి గ్రామ ప్రజలు మనల్ని ఎప్పుడు గుర్తించుకునే విధంగా పనులు చేయాలని గ్రామ అభివృద్ధికి మీ సేవా కార్యక్రమాలు ఉండాలని సూచించారు. అనంతరం కళాశాల చైర్మన్ ఎం.వి చౌదరి చేతుల మీదుగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు బ్లాంకెట్స్ పంపిణి చేశారు. పాఠశాల ఆవరణలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ లు శ్రమధానం చేసి పాఠశాల ఆవరణలో శుభ్రపరిచారు. ఈ శిభిరంలో కళాశాల సి.ఇ.వో చైతన్య కృష్ణ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాద్యాయుడు డి. వెంకటేశ్వర రావు, కాళాశాల ప్రిన్సిపల్ సి. హెచ్ సతీష్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ అధికారి ఏ. మల్లేష్, పాఠశాల అద్యాపకురాలు సుధారాణి, అధ్యాపక బృంధం, కళాశాల అధ్యాపకురాలు రజిత, హరీష్, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# రక్ష ఆధ్వర్యంలో అనాదలకు అన్నం, దుప్పట్లు పంపిణి

**చుంచుపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:** మండలంలోని బాబుక్యాప్



పంచాయతీలో రక్ష అధ్యక్షులు పులి రాబర్ట్ రామస్వామి ఇంటివద్ద మంగళవారం 50 మందికి నూతన సంవత్సరం సందర్భంగా నిరుపేదలకు భోజనం ఏర్పాటు చేసారు. అనంతరం అందరికి చలి తీవ్రత్త అధికంగా ఉండడం వల్ల దుప్పట్లు పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2005 నుండి క్రమం తప్పకుండ సేవా కార్యక్రమలు చేస్తున్న మన్నారు దానిలో భాగంగా ఈ క్రిస్మస్ సందర్భంగా గత నెల 22 న కొంతమంది వికలాంగుల కాలనీ వారికి అన్నదానం చేసి దుప్పట్లు అందచేశామని, మంగళవారం లెప్రసీ కాలనీ వారికి అందచేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాలతీ. శారదా. రవి పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి...

**- ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలి**

**- సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



**కొత్తగూడెం, జనవరి 6 ప్రభాతవార్త:** జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న స్టేషన్ హౌస్ ఆఫీసర్స్, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు, రైటర్లు, టెక్ టీం ఆపరేటర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ పాత కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు తమ అధికారులకు తెలియజేస్తూ ఉండాలని సూచించారు. ఏవైనా సందేహాలు తలెత్తితే డీసీఆర్బీ అధికారులకు తెలియజేసి వాటిని నివృత్తి చేసుకోవాలని తెలిపారు. కేసు నమోదయినప్పటి నుండి పరిష్కారం అయ్యే వరకు ప్రతీ విషయాన్ని ఆన్లైన్లో పొందుపరిచాలని టెక్ టీం ఆపరేటర్లకు సూచించారు. ఆన్లైన్లో పొందుపరిచే క్రమంలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఐటీ సెల్ సహకారం తీసుకోవాలని అన్నారు. 5ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కేసులకు సంభందించిన ఫైళ్ళను క్రమపద్దతిలో అమర్చుకోవాలని సూచించారు. నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, ఇల్లందు ఇన్స్పెక్టర్ సురేష్, 3టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్, ఫింగర్ ప్రింట్స్ సీఐ అశోక్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



# ముస్లిం ఐక్య సంఘం ఇస్తామా - నూతన మసీదు పోస్టర్ ఆవిష్కరణ

**ముదిగొండ ప్రభాతవార్త:** ముదిగొండ మండలం గంధసిరి గ్రామంలో ముష్టికుంట గ్రామ నూతన మసీదు పోస్టర్‌ను ముస్లిం ఐక్య సంఘం అధ్యక్షుడు షేక్ మోలానా ముజాహిద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంధసిరి గ్రామంలో ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఇస్తామా కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ముస్లిం ఐక్య సంఘం చేపట్టబోయే వివిధ కార్యక్రమాలపై వివరించారు. ప్రతి గ్రామంలో మక్తబ్‌ల ఏర్పాటు, విద్యా-సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేయాలని నిర్ణయించారు. అలాగే ముదిగొండ మండలం ముస్లిం ఐక్య సంఘం అధ్యక్షుడిగా పటాన్ మస్తాన్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం ఉపాధ్యక్షుడు షేక్ హుస్సేన్ సాహెబ్, కార్యదర్శి షేక్ గౌసిద్దీన్, తెలుగు ప్రసంగికులు షేక్ అబ్దుల్ అలీమ్, మండల ఉపాధ్యక్షుడు



సయ్యద్ అబ్దుల్ రెహమాన్, జనరల్ సెక్రెటరీ తాజుద్దీన్ బాబా తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గంధసిరి గ్రామానికి చెందిన ముస్లిం సోదరులు, సోదరీమణులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.

# డంపింగ్ యార్డ్‌ను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం

## - బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లతో చేసిన అభివృద్ధి పనుల నిర్లక్ష్యం

## - మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



**మధిర జనవరి 6 ప్రభాతవార్త:**

గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో మధిరలో కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రస్తుత ప్రభుత్వం నిరక్ష ్యం చేస్తుందని మాది జెడ్పీ చైర్మన్ డిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు విమర్శించారు. మంగళవారం పార్టీ నాయకులతో కలిసి మధిర పట్టణ శివారు వైరా నది రాయపట్నం బ్రిడ్జి ప్రాంతంలో చెత్త కుప్పల వద్ద దుర్గంధంతో ఉన్న ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో కోట్ల రూపాయలతో మధిర పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిరక్ష ్యం చేస్తుందని విమర్శించారు. మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా నిర్మించిన డంపింగ్ యార్డ్ ను నిరక్ష ్యం చేస్తూ పట్టణాన్ని , ప్రధాన రహదారి మీదుగా ప్రయాణం సాగిస్తున్న ప్రజలకు దుర్గందాన్ని వెదజల్లుతూ వాతావరణం తో ఈ ప్రాంతంలోని ప్రజలు అనారోగ్యాల పాలు చేసే విధంగా చెత్తను రహదారికి పక్కనే పోసి నిరక్ష ్యం చేస్తున్నారని అన్నారు. తమ ప్రభుత్వం కాలంలో నిర్మించిన డంపింగ్ యార్డ్ ద్వారా చెత్త నుండి వర్మి కంపోస్టు తో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలను ఇతర వస్తువులను వేరు చేసి మున్సిపాలిటీకి ఆదాయాన్ని సమకూర్చే విధంగా కృషి చేయడం జరిగిందని రెండేళ్లుగా దీనిని నిరక్ష ్యం చేసి ప్రజలకు దుర్గందాన్ని వెదజల్లేలా పరిస్థితులను దిగజార్చారని కమల్ రాజు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రెండేళ్లుగా మధిర మున్సిపాలిటీ అభివృద్ధిపై దృష్టి సారించని భట్టి విక్రమార్క ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అభివృద్ధి కమిటీల పేరుతో వార్డుల్లో తిరిగి ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. మధిర మున్సిపాలిటీ ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోమధిర పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, నాయకులు వంకాయలపాటి నాగేశ్వరరావు మదిర మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వైవి అప్పారావు, బిఆర్ఎస్ నాయకులు భువనగిరి నారాయణరావు ఆళ్ల నాగబాబు, తాండ్ర తిరుమలరావు, గూగులోతు కృష్ణ నాయక్ పరిస శ్రీనివాసరావు వేల్పుల శివ, చీదిరాలరాంబాబు, నాగులవంచ రామారావు, అబ్దుల్ ఖురేషి, నీలం రమేష్ వేముల శ్రీను, వేల్పుల శ్రీను షేక్ జాన్ సైదా, లంకెమల్ల నాగేశ్వరరావు, బజ్జీల శ్రీను, ఆరుద్ర తదితరులు పాల్గొన్నారు.

# కన్నతల్లి తర్వాత అంగన్వాడి టీచరే తల్లి...

## - చిన్నారులకు దుస్తులు పంపిణీ చేసిన వైనం...

**చింతకాని, ప్రభాతవార్త జనవరి 6:**

కన్న తల్లి తర్వాత అంగన్వాడి టీచరే చిన్నారులకు తల్లి లాంటిదాని...పిల్లలకు క్రమశిక్షణ నేర్పించడంలో అంగన్వాడీ టీచర్లదే కీలక పాత్రని సర్పంచ్ కొమ్ము ప్రభు పేర్కొన్నారు మండల పరిధిలోనీ తిమ్మినేనిపాలెం అంగన్వాడి ఒకటవ కేంద్రంలో చిన్నారులకు సోమవారం యూనిఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా కొమ్ము ప్రభు మాట్లాడుతూ... పిల్లలు చిన్నతనం నుండి స్కూలుకు అలవాటు కావాలనే సదుద్దేశంతో అంగన్వాడీ కేంద్రాలు ఏర్పడ్డాయని పిల్లలకు కన్నతల్లి తర్వాత అంగన్వాడి టీచరే తల్లి లాగా చూసుకొని పిల్లలకు క్రమశిక్షణ నేర్పిస్తుందని పేర్కొన్నారు... పిల్లలు చిన్నతనం నుండి బడిబాట పట్టే విధంగా అంగన్వాడి కేంద్రాలు సహాయపడతాయని ఆయన అన్నారు. క్రమశిక్షణ చక్కటి విద్య నేర్పించే విషయంలో అంగన్వాడి టీచర్లు కీలక పాత్ర ఉంటుందని దానికి అనుగుణంగా వారు వ్యవహరించాలని ఆమె సూచించారు. అనంతరం



అంగన్వాడీ టీచర్ ,హెల్పర్ ఆధ్వర్యంలో నూతన పాలక వర్గన్ని శాలువా లతో ఘనంగా సన్మానించరుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కూచిపూడి బుచ్చిబాబు , మాజీ సర్పంచ్ దమ్మలపాటి శ్రీదేవి ,షేక్ అబ్దుల్,మూడవ వార్డు మెంబర్ షేక్ మిరా సాహెబ్ గ్రామ పెద్దలు షేక్ మదర్ సాహెబ్, కూచిపూడి సురేష్, ఆళ్ల మాధవరావు, ఆళ్ళ శ్రీనివాసరావు,కంచుమర్తి నరేష్, కాశీం,నాదెండ్ల ఇజ్రాయిల్, నాదెండ్ల శ్రీను,అంగన్వాడీ టీచర్ కుంభ అరుణ, అంగన్వాడి కార్యకర్త షేక్ కరిష్మా తదితరులు పాల్గొన్నారు.

# కుక్క తోకను ఊపాలా? తోక కుక్కను ఊపాలా?

## - డబ్బుపై పల్లె ప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు



**బోనకల్, ప్రభాతవార్త :** కుక్క తోకను ఊపాలా? తోక కుక్కను ఊపాలా? అన్నట్లుగా డబ్బు మనిషిని అయోమయ పరిస్థితిలోకి నెట్టేస్తుందని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం రాత్రి చొప్పకట్లపాలెం గ్రామంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నాడునేడురేపు అనే అంశంపై చివరి భాగం స్టడీ సర్కిల్ నిర్వహించారు. కన్వీనర్ బోయినపల్లి పున్నయ్య అధ్యక్షత వహించారు. డబ్బు మనిషిని అనేక ఇక్కట్లకు గురి చేస్తోందని తెలిపారు. మనిషి మనసును, మానవ సంబంధాలను ఛిద్రం చేస్తోందని వాపోయారు. వస్తు మార్పిడి కోసం మనిషి సృష్టించిన డబ్బు మనిషిపై ఆధిపత్యం చలాయిస్తోందన్నారు. ఇది ఎంత మాత్రం ఉపేక్షి ంచకూడని అంశంగా పేర్కొన్నారు. కుక్క తోకను ఊపడమే సహజమైనట్లుగా డబ్బు మనిషికి సేవ చేయాలి తప్ప పెత్తనం చేయకూడదన్నారు. లాభం అనేది మనిషిలోని మానవత్వాన్ని మరుగుపరుస్తోందన్నారు. 300 శాతం లాభం వస్తే పెట్టుబడి యజమానినే హత్య చేస్తోందని ఓ తత్త్వవేత్త చెప్పిన అంశం నేటి సమాజంలో అనేక అంశాల్లో నిజమని నిరూపితం అవుతోందని చెప్పారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్యం వంటి కీలకమైన రంగాలతో పాటు ఏవి ఉత్పత్తి చేయాలనేది ప్రభుత్వం చేతిలో ఉంటే మాత్రమే డబ్బుతో ఏర్పడే జబ్బులు రూపుమాపేందుకు అవకాశం ఉంటుందన్నారు. సామ్యవాద వ్యవస్థ ఏర్పాటు అయ్యే లోగా ప్రతి వ్యక్తి మనీ మేనేజ్మెంట్ చేసుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి అంజయ్య, కొండేటి అప్పారావు, రచ్చా మధు, కొండేటి ప్రవీణ్, చలమల అజెయ్ కుమార్, చలమల హరికిషన్ రావు, బోయినపల్లి లక్షి ్మ, వాణి, దివ్య, పొట్లపల్లి సహస్ర, రచ్చ శివ, ఉన్నం వెంకటేశ్వర్లు తదితరులు





# గ్రామంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

## - సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రత్యేక శుభ్రత చర్యలు

**బోనకల్, ప్రభాతవార్త:** గ్రామంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా



పిచ్చి చెట్లను దగ్గరుండి శుభ్రం చేయిస్తున్న ఉప సర్పంచ్ బానోతు కొండ

కొనసాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ కొండ ఆదేశాల మేరకు పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలు, రహదారుల వెంట పేరుకుపోయిన చెత్తను తొలగించారు. అలాగే డ్రెయిన్లలో నిలిచిపోయిన మురుగును శుభ్రం చేసి నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకున్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం పనిచేస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నారు. ఈ పనులతో గ్రామ పరిసరాలు శుభ్రంగా మారుతున్నాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ బానోతు కొండ మాట్లాడుతూ.. గ్రామాన్ని ఆరోగ్యవంతంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మీ వీధి కి వచ్చే పంచాయితీ ట్రాక్టర్ లోనే వేయాలని కోరారు. పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.



# అంగన్వాడి కేంద్రంలో ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన సర్పంచ్ మంద కరుణ

**బోనకల్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని గోవిందపురం (ఎల్) గ్రామంలో సర్పంచ్ మంద కరుణ మంగళవారం ఎస్సీ కాలనీ అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళి, అంగన్వాడి టీచర్ ఎచ్చు విజయ, నాలుగో వార్డ్ మెంబర్ జెట్టెం వీరబాబు, ముత్తారపు కరుణ, షేక్ లాల్ బి, ఆదూరి ఇందిరా, జీ ప్రమీల, అంగన్వాడీ ఆయా నారపోగు శిరీష. చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# పత్రికా రంగంలో "వార్త"కు ప్రత్యేక స్థానం...

**- వార్తాపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన తూము చౌదరి**

**కొత్తగూడెం, జనవరి 6 ప్రభాతవార్త:**

ప్రత్యేక కథనాలతో అధికారులను ముచ్చెమటలు పట్టిస్తున్న ఏకైక పత్రిక వార్త అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు తూము చౌదరి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులతో కలిసి వార్తా దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. వార్త యాజమాన్యానికి విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఏ పార్టీకి కొమ్ము కాయకుండా యదార్థమైన సంఘటనను కళ్ళకు కట్టినట్లు చూపిస్తూ పత్రికా రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని వార్తాపత్రిక సంపాదించుకుందని అన్నారు. ప్రజలకు అధికారులకు ప్రభుత్వానికి మధ్య వారధిలా వార్తాపత్రిక పనిచేస్తుందని ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకొని వస్తూ వారి సమస్యల పరిష్కార దిశగా అనునిత్యం కృషి చేస్తుందని కొన్ని ఆడారు. వార్తాపత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూణెం శ్రీనివాస్, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎం.డి. గౌస్ పాషా,



లక్ష్మీదేవి పల్లి మండల సర్పంచులు లక్ష్మీదేవిపల్లి సర్పంచ్ తాటి అనిత, ప్రశాంతి నగర్ సర్పంచ్ అజ్మీర లైలా, సంజయ్ నగర్ సర్పంచ్ తాటి బాలకృష్ణ, గడ్డిగుట్ట సర్పంచ్ బోడ సంతు, తెలగరామవరం సర్పంచ్ బానోత్ జానీ, ఉప సర్పంచ్ పురుషోత్తం, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ బలరాం నాయక్, యాసారపు నరసింహారావు, బండా వెంకటేశ్వర్లు, అప్సర్ ఖాన్, బానోత్ చిన్న, లావుడియా నరేష్, చంద్రగిరి హరి, జోసఫ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన కొత్తగూడెం ఎస్ఈ

**కొత్తగూడెం, జనవరి 6 ప్రభాతవార్త:**

వార్తా దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్లను కొత్తగూడెం విద్యుత్ శాఖ ఎస్ఈ గొట్టిముక్కల మహేందర్ మంగళవారం ఆవిష్కరించారు. విద్యుత్ శాఖా ఏడిఈ తో కలిసి కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించి వార్తా యాజమాన్యానికి విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, ప్రతాప్, శివరామ్ పాల్గొన్నారు.



# యస్ అండ్ పిసి సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణా తరగతులు ప్రారంభం

**కొత్తగూడెం, జనవరి 6 ప్రభాతవార్త:**

సింగరేణి వ్యాప్తముగా ఉన్న ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ గార్డులకు విడతల వారీగా నిర్వహించే ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతులలో భాగముగా మంగళవారం నుంచి నుండి శుక్రవారం వరకు కొత్తగూడెం ఎస్ అండ్ పిసి ట్రెనింగ్ సెంటర్ లో నిర్వహించే 52 వ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా, ట్రెనింగ్ ఇన్ స్పెక్టర్, డి. నారాయణరెడ్డి హాజరై ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రెనింగ్ ఇన్‌స్పెక్టర్ డి. నారాయణరెడ్డి మాట్లాడుతూ... సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని, క్రమశిక్షణతో విధులు నిర్వహించినప్పుడే గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ అవసరమని, ఈ శిక్షణ డ్యూటీ జీవితంలోనే కాకుండా వ్యక్తిగత జీవితంలో కూడా ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ఈ నాలుగు రోజుల శిక్షణా కాలంలో మోటార్ వాహన చట్టాలు, నియమాలు, వాహన రాకపోకల నియంత్రణ, వాహన ప్రమాదాల పరిశీలన మరియు నివేదికల తయారీ, ట్రాఫిక్ రెగ్యులేటరీ చట్టాలు, మాండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్, ట్రాఫిక్ పాయింట్‌మాన్ విధులు, క్రౌడ్ కంట్రోల్ వంటి అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.. అదేవిధంగా ఒత్తిడి నిర్వహణ, వృత్తి నైపుణ్యాలు వంటి అంశాలపై కూడా



శిక్షణ ఇవ్వడం ద్వారా సిబ్బంది మానసికంగా దృఢంగా, వృత్తిపరంగా నైపుణ్యం కలిగినవారిగా తయారవుతారని పేర్కొన్నారు. ఈ శిక్షణ వలన ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా, మెయిన్ గేటు మరియు చెక్‌పోస్టుల వద్ద రద్దీ లేకుండా సాఫీగా విధులు నిర్వహించేందుకు సహకరిస్తుందని తెలిపారు. అలాగే యస్ అండ్ పిసి విభాగం మరింత పటిష్టంగా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడమే కాకుండా, యస్ పిసి ట్రెనింగ్ సెంటర్ అభివృద్ధికి యాజమాన్యం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రెనింగ్ ఇన్ స్పెక్టర్ డి. నారాయణరెడ్డితో పాటు జమేదార్ భాస్కర్ రెడ్డి, ట్రెనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

**- అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు చేపట్టిన వారిపై చర్యలేవి.?**

**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



**లక్ష్మీదేవిపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:**

లక్ష్మీదేవిపల్లి మండలంలోని చాతకొండ బిసి కాలనీలో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు చేపట్టడమే కాకుండా గిరిజన మహిళ ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. ఇసుక లోడ్ చేస్తుండగా ప్రమాదానికి గురైై జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చుంచుపల్లి తండాకు చెందిన అజ్మీరా పద్మను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నియోజకవర్గంలో అనుమతులు లేకుండా విచ్చల విడిగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నా పట్టించుకునే నాథుడు లేదని విమర్శించారు. గిరిజన మహిళకు ప్రమాదం జరిగి, కాలు ఎముక రెండు చోట్ల విరిగి వారం రోజులు కావస్తున్నా మహిళకు మెరుగైన వైద్యం అందించకుండా అధికార పార్టీ అండదండలతో మహిళను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చేతులు దులుపుకున్నారని ఇది సరైంది కాదన్నారు. జిల్లా కేంద్రంలో యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా, ఎక్కడ పడితే అక్కడ ఇసుక నిల్వలు ఏర్పాటు చేసుకుంటున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. అధికారులు వెంటనే స్పందించి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడటమే కాకుండా గిరిజన మహిళ ప్రమాదానికి కారణమైన సదరు వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, అదేవిధంగా గిరిజన మహిళకు తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని, అంతేకాకుండా ఆ కుటుంబానికి ఆర్థిక చేయూత ఇవ్వాల్సిన బాధ్యత వారిపై ఉందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అజ్మీరా రాములు, శివ, ప్రమోద్




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్సై

**పాల్వంచ క్రైమ్, జనవరి 6 ప్రభాతవార్త:**



"వార్త" పత్రిక రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను పాల్వంచ రురల్ ఎస్సై సురేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వార్త యాజమాన్యానికి, జిల్లా విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, క్రైమ్ రిపోర్టర్ సయ్యద్ వలి, శివరాం పాల్గొన్నారు.

## బాధితుల పక్షాన నిలిచే పత్రిక "వార్త"

**- ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవికిరణ్**

**ములకలపల్లి జనవరి 6 ప్రభాతవార్త :**



నిజాలను నిర్భయంగా రాస్తూ, బాధితుల పక్షాన అండగా నిలుస్తున్న పత్రిక "వార్త" అని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవికిరణ్ కొనియాడారు. మంగళవారం మండల కేంద్రంలోని అటవీ శాఖ రేంజ్ కార్యాలయంలో "వార్త" జాతీయ తెలుగు దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవికిరణ్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో పత్రికల మధ్య తీవ్ర పోటీ ఉన్నప్పటికీ, వార్త పత్రిక అన్నిటికంటే వేగంగా వార్తలను సేకరిస్తూ, నిజనిర్ధారణతో కూడిన కథనాలను ప్రజలకు అందిస్తోందని అన్నారు.

**- సరళమైన శైలిలో వార్తను అందించడం "వార్త" ప్రత్యేకత**

సామాన్యులకు సైతం అర్థమయ్యేలా సులభమైన శైలిలో కథనాలను ప్రచురిస్తూ సంచలనం సృష్టిస్తోందని, అందుకే పాఠకులు ఈ పత్రికను ఎంతగానో ఆదరిస్తున్నారని ఎంపీడీఓ రామారావు పేర్కొన్నారు. అనంతరం పత్రికా సిబ్బందికి, పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్త ప్రతినిధి రాము, తాళ్లపాయ పంచాయతీ సర్పంచ్ గడ్డం సుజాత, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కరాటే ఛాంపియన్ షిప్ టోర్నమెంట్‌లో కృష్ణవేణికి ప్రథమ స్థానం

**- హర్షం వ్యక్తం చేసిన డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు**

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 6 ప్రభాతవార్త:**

"కరాటే ఛాంపియన్ షిప్ టోర్నమెంట్లో కృష్ణవేణి జూనియర్ కళాశాల కు చెందిన విద్యార్థి లాస్య శ్రీ"కి ప్రథమ స్థానం లభించింది. ఖమ్మం న్యూ విజన్ స్కూల్లో అండర్ 17 స్టార్ డ్రాగన్ కరాటే నేషనల్ టోర్నమెంట్ వారు నిర్వహించిన బాలికల విభాగంలో ఖమ్మం కృష్ణవేణి కాలేజీ ఫస్ట్ ఇయర్ బైపిసి విద్యార్థి మొగిలి లాస్య శ్రీ డాటర్ ఆఫ్ శ్రీనివాస్ ప్రథమ స్థానం సాధించి మెడల్ అందుకోవడం జరిగింది. అదేవిధంగా 2026 27 లో జరిగే తెలంగాణ స్టేట్ సీఎం కరాటే కప్పు టోర్నమెంట్లో పాల్గొంటున్నందుకు



కృష్ణవేణి జూనియర్ కాలేజీ చైర్మన్ గొల్లపూడి జగదీష్ , మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు కాలేజీ ప్రిన్సిపాల్ గుర్రం రామచంద్రయ్య అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ స్టేట్ నిర్వహించే సీఎం కరాటే కప్పు టోర్నమెంటులో పాల్గొని కప్పు సాధించాలని ప్రిన్సిపల్ రామ చంద్రయ్య ఆకాంక్షించారు.




# మాల ధారణ ధరించిన స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం

**ఖమ్మం కల్చరల్ జనవరి 6 ప్రభాతవార్త:**

ఖమ్మం ముస్తఫా నగర్ లో శ్రీ లక్ష్మీ ్మ తిరుపతమ్మ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో వివిధ రకాల మాల ధారణ ధరించిన స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమం ఈనెల 31 వరకు కొనసాగుతుందని శ్రీ లక్ష్మీ ్మ తిరుపతమ్మ అన్న ప్రసాద కమిటీ చైర్మన్ రాచకొండ బసవయ్య , వైస్ చైర్మన్ పొదిలి ముత్తయ్య , ప్రధాన కార్యదర్శి గుంజ ఉపేందర్ , ఎడపల్లి శీను , కమిటీ సభ్యులు దగ్గుబాటి ముక్తేషు , అత్తులూరి బ్రహ్మం ఉమా , ఏనుగంటి లక్ష్మీ ్మనారాయణ లు తెలిపారు . సుమారు 300 మంది స్వాములు పాల్గొని అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు . ఇప్పటివరకు సహకరించిన దాతలు జెవిడి అధినేత డాక్టర్ కుంచపు రాంబాబు , తుపాకుల శీను , మందాడపు లక్ష్మీ ్మ మనోహర్ , తుపాకుల ఎలగుండ స్వామి , కూరపాటి ఉదయ్ , కూరపాటి మురళి ,



చిలుకూరు ఉపేందర్ , ఎర్రగుంట్ల సురేష్ , పసుపులేటి వెంకటేశ్వర్లు వీరికి శ్రీ లక్ష్మీ ్మ తిరుపతమ్మ అన్నదాన సేవా సమితి తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఇంకేమైనా దాతలు ఉంటే ముందుకు రావాలని కోరారు . ప్రతిరోజు 1 : 30 నిమిషాలకు మొదలవుతుందని తెలిపారు .

# గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల కీలకపాత్ర

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- 65 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నుండి గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులుగా నియామక ఉత్తర్వులు అందజేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, జనవరి 06ప్రభాత వార్త :**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులకు కీలకపాత్ర ఉంటుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి 65 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులుగా నియామకం చేస్తూ ఉత్తర్వుల ప్రతులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర పోషిస్తారని అన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ, గ్రామాలలో పచ్చదనం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని, గ్రామ పంచాయతీలలో పన్నుల వసూలు, ప్రజలకు మెరుగైన వసతుల కల్పన, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి బాధ్యతలు పంచాయతీ కార్యదర్శులకు ఉంటాయని, ప్రతి ఒక్కరు మరింత బాధ్యతగా తమ విధులను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు జి. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల అభివృద్దే లక్ష్యం

**- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

**ఖమ్మం జనవరి 6, ప్రభాతవార్త:**



జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య అధ్యక్షతన నిర్వహించిన ఎస్ సి సెల్ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, విశిష్ట అతిథిగా రాయల నాగేశ్వరరావులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా లోని జిల్లా ఎస్ సి సెల్ కమిటీ సభ్యులు,అన్ని మండల ఎస్ సి సెల్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు.అనంతరం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తరుపున గెలిచిన 70 మంది దళిత సర్పంచ్ లకు నూతి సత్యనారాయణ గౌడ్, రాయల నాగేశ్వరరావు లతో కలిసి సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో దళిత సర్పంచ్ ల గా ఎన్నిక కావడానికి తోడ్పడిన రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, సహచర మంత్రివర్గ సభ్యులకు, శాసనసభ,శాసనమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా సర్పంచ్ లుగా ఎన్నికైన అందరూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని తద్వారా కాంగ్రెస్ పార్టీని పటిష్ట పరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యస్ సి సెల్ కన్వీనర్ దర్జీ చెన్నారావు, రాష్ట్ర కిసాన్ నాయకులు దాసరి దానియేలు, జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు,జిల్లా యువజన కాంగ్రెస్,సేవాదళ్ అధ్యక్షులు వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్ ముళ్ళపూడి సీతారాములు, కొండూరి కిరణ్,యన్ ఎస్ యు ఐ నాయకులు యశ్వంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో పుష్కలంగా యూరియా స్టాక్

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- 11,817 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉంది**



**ఖమ్మం జనవరి 06, ప్రభాతవార్త :**

జిల్లాలో యూరియా స్టాక్ పై దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దని, జిల్లాలో యాసంగి సాగుకు అవసరమైన మేర స్టాక్ పుష్కలంగా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్ల వద్ద అందుబాటులో ఉంచి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో 11 వేల 817 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటివరకు రైతులకు 25 వేల 773 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలంలో సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడమే కాకుండా, సకాలంలో సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షి స్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో

# గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లాంకెట్స్ పంపిణీ

**ఖమ్మం అర్బన్, ప్రభాతవార్త:** తనికెళ్ళకి చెందిన గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మంగళవారం జడ్పిహెచ్ఎస్ పాండురంగాపురం, ఎంపీపీఎస్ పాండురంగాపురం, అంగన్వాడి కేంద్రం పాండురంగాపురం ఏదులాపురం పాఠశాలలోని మొత్తం 1000 మంది విద్యార్థులకు బ్లాంకెట్స్, టెడ్డీబేర్స్ ఇతర బొమ్మలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ సర్వీస్ సొసైటీకి చెందిన జాన్, పాండురంగాపురం హెచ్ఎం పోరిక ప్రేమలత, సిబ్బంది, పాండంగాపురం పిఎస్ హెచ్ఎం చందు, స్టాఫ్, ఏదులాపురం హెచ్ఎం అండ్ స్టాప్ పాల్గొన్నారు.






# గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 6 ప్రభాతవార్త:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఖమ్మం టేకులపల్లి గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ ఎం. సునీత తెలిపారు. 2026 27 విద్యా సంవత్సరంలో 5 వ తరగతి నుండి 8 వ తరగతిలో ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు 5 వ తరగతిలో ప్రవేశం కొరకు ఈనెల 21 తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థుల కుల, ఆధార్ , జన్మదిన ధ్రువీకరణ పత్రాలతో పాటు రెండు పాస్ ఫోటో సైజ్ ఫోటోలతో ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు 22.ఫిబ్రవరి .2026 ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు .ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోగలరని ప్రిన్సిపాల్ సూచించారు.



# నేటి నుంచి జాతీయ కబడ్డీ పోటీల పండగ

- 5 రోజులు కొనసాగానున్న కబడ్డీ పోటీలు
- ప్రారంభోత్సవానికి రానున్న మంత్రులు వాకాటి శ్రీహరి, సీతక్క
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

పినపాక, ప్రభాతవార్త, జనవరి 6:





69వ పాఠశాలల క్రీడా సమైక్య ఆధ్వర్యంలో అండర్ 17 జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి.కబడ్డీ పోటీల ప్రారంభోత్స వానికి రాష్ట్ర బీసీ సంక్షేమం,క్రీడాశాఖ మంత్రి వాకాటి శ్రీహరి,గిరిజన సంక్షేమ శాఖ,పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క స్థానిక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరు కానున్నారు.జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడుళ్ళ బయ్యారంలో గల జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో నిర్వహించడానికి కావాల్సి న అన్ని ఏర్పాట్లను అధికారులు ఇప్పటికే పూర్తి చేయగా కంది చారిటబుల్ ట్రస్ట్,మోరిటెక్ ఫౌండేషన్ నిర్వాహకులు సహాయ సహాకారాలను అందించడం జరిగింది.మొత్తం 33 జట్లకు గాను మంగళవారం సాయంత్రం వరకు 29 జట్లు రిపోర్ట్ చేసినట్లు ఎస్ జి ఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి వాసిరెడ్డి నరేష్ కుమార్ తెలిపారు.జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ ఆదేశాలతోఅన్ని శాఖల అధికారుల సమన్వయంతో కబడ్డీ పోటీల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు.పోటీల్లో పాల్గొనేందుకు హాజరైన క్రీడాకారులకు,శిక్షణ అధికారులకు వసతి భోజన సదుపాయాలను అధికారులు ఏర్పాటు చేశారు.ట్రాఫిక్ ఇబ్బదులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణకు స్థానిక ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు ఎస్సై సురేష్ లు ముందస్తూ చర్యలు చేపట్టారు. విద్యుత్ సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ తగిన చర్యలు తీసుకున్నారు.అదేవిధంగా తహసీల్దార్ గోపాలకృష్ణ ఎంపీడీవో పొట్రూ సంకీర్త్, ఎంపీఓ వెంకటేశ్వరరావు క్రీడాకారులకు,వీక్షకులకు వసతి సౌకర్యాలు, భోజన సదుపాయాలు, మంచినీటి సరఫరాతో పాటు పారిశుధ్య చర్యలు చేపట్టారు. జాతీయస్థాయి కబడ్డీ పోటీలు మారుమూల ఏజెన్సీ



ప్రాంతమైన ఏడుల్ల బయ్యారంలో ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయం అని,జాతీయ స్థాయి పోటీల ఏర్పాటుకు సహకరించిన అధికారులకు ప్రజా ప్రతినిధులకు,కంది చారిటబుల్ ట్రస్ట్,మోరిటేక్ పౌండేషన్ నిర్వాహకులకు స్థానిక గ్రామ,మండల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యార్థుల అల్పాహారం కోసం వితరణ

అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 06:



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెల్లిపాక బంజరలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు ఉదయం పూట,సాయంత్రం పూట అల్పాహారం అందించుటకు నెల్లిపాకబంజర గ్రామానికి చెందిన బత్తుల రామకృష్ణశ్రీలత దంపతులు 5000 రూపాయలను పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందించడం జరిగింది.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థిని బత్తుల శ్రీలత మాట్లాడుతూ తాను ఇదే పాఠశాలలో చదువుకున్నానని,కన్న తల్లి దండ్రులను,చదువుకున్న బడిని ఎప్పటి మర్చిపోకూడదని,విద్యార్థుల సాధక బాధకాలు తనకు తెలుసని అందుకే వారి యొక్క భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక తరగతుల నిమిత్తం అల్పాహారం కొరకు 5000 రూపాయలను పాఠశాలకు అందివ్వడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మంద్రు రామకృష్ణ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల కొరకు, అభివృద్ధి కొరకు,దాతలు విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా వారికి మంచి భవిష్యత్తును అందించడానికి ముందుకు వచ్చి విరాళములు అందజేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటేశ్వర్లు గ్రామ పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ మహేశ్వర రావు,మాజీ సర్పంచ్ జి వెంకటరమణ,ఉపాధ్యాయులు రాంబాబు,శంకర్, శ్రీనివాసరావు, మున్నలాల్ ,మంగయ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## రెడ్డి సంక్షేమ సమాఖ్య క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

మణుగూరు, ప్రభాతవార్త జనవరి06:



మణుగూరు మండల రెడ్డి సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం నూతన సంవత్సర 2026 క్యాలెండర్, డైరీని రెడ్డి సంక్షేమ సమాఖ్య అధ్యక్షుడు నాసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షి ంచారు. త్వరలో మణుగూరు మండల కేంద్రంలో రెడ్డి సంక్షేమ సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ముల్లంగి శివారెడ్డి, ఉడుముల తిరుపతిరెడ్డి, సిరపు గణేశ్ రెడ్డి, సామా శ్రీనివాసరెడ్డి, ఆలేటి అశోక్ రెడ్డి,గాయం అవినాష్ రెడ్డి, శ్యామల అశోక్ రెడ్డి, సురేందర్ రెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి, కొండారెడ్డి, కోటా రాము, శ్రీనివాస్ రెడ్డి ఆదిరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, రెడ్డెం శంకర్ రెడ్డి, శ్యామల రామిరెడ్డి ఈశ్వర్ రెడ్డి, ఆవుల ప్రతాపరెడ్డి, యాకూబ్ రెడ్డి

## లయన్స్ క్లబ్ వితరణ



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 06:** మణుగూరు మండలం లోని రిక్షా కాలనీ లో మంగళవారం ఇంటర్నేషనల్ హంగర్ రిలీఫ్ సర్వీస్ లో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు ఆధ్వర్యంలో కార్మికులకు, వికలాంగులకు, స్కావెంజర్స్ కు 30 మందికి నిత్యవసర వస్తువులు వితరణ అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్ సీ ముత్తంశెట్టి నాగేశ్వర రావు , సెక్రటరీ ఎం. శ్రీనివాస్ , ట్రెజరర్ ఏ .నాగేశ్వరరావు , లయన్ సభ్యులు కె.చంద్రమోహన్ డాక్టర్ దుస్సా సమ్మయ్య పాల్గొన్నారు.




## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట

పినపాక, ప్రభాతవార్త, జనవరి 6:




క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలను పరిష్కరించే నేపథ్యంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఏఈ వేణుగోపాల్ అన్నారు.ఇ బయ్యారం గ్రామపంచాయతీలో మంగళవారం ప్రజా బాట్ట స్థానిక సర్పంచ్ చందర్రావు, విద్యుత్ సిబ్బందితో కలిసి ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఏఈ వేణుగోపాల్ విద్యుత్ లూజు లైన్లు,మిడిల్ పోల్స్,లైన్ ఎక్స్టెన్షన్,అగ్రికల్చర్ సర్వీసులకు సంబంధించిన సమస్యలను రైతుల నుంచి తెలుసుకున్నారు.విద్యుత్ లైన్లపై ఉన్న ఇబ్బందులను రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా వారంలో రెండు రోజులు ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలను స్వీకరిస్తామని ఏఈ వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇ బయ్యారం ఎంపీఓ వెంకటేశ్వరరావు,సర్పంచ్ వాగబోయిన చందర్రావు, ఉప సర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి,ఇ బయ్యారం కార్యదర్శి జయపాల్ రెడ్డి, స్థానిక రైతులు,విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి నెల 5వ లోపు గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించాలి

- మణుగూరు ఏరియా డీజీఎం (పర్సనల్) ఎస్. రమేష్

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 06:



ప్రతి నెల 5వ తేదీ లోపు గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్ ద్వారా అవగాహన కల్పించాలని మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్)న్ ఎస్. రమేష్ అన్నారు. సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పర్సనల్ విభాగ సమీక్షా సమావేశం జీఎం కార్యాలయ సమావేశ మందిరం నందు మంగళవారం ఏరియా డీజీఎం (పర్సనల్ )ఎస్. రమేష్ అధ్యక్షతన ఏరియా పర్సనల్ డిపార్ట్ మెంట్ ల సంక్షేమ అధికారులు, పి.ఓ.ఏ లు, ఆయా డిపార్ట్మెంట్ మినిస్టియల్ స్టాఫ్ తో సమీక్షా సమావేశం గైర్హాజర్ హాజరు అయిన కార్మికుల చార్జిషీట్ ఎంక్వైరీ ప్రక్రియ సమీక్షి ంచారు. అనంతరం అయన మాట్లాడుతూ ఇతర కారణాల వల్ల చార్జిపీట్ పొందిన ఉద్యోగుల ఎంక్వైరీ పూర్తి చేయాలని ఎంక్వైరీ ఆఫీసర్లను ఆదేశించాలన్నారు. సంక్షేమ విభాగం విధులు ఎంతో బాధ్యతాయుతమైనవి. ముఖ్యంగా 31డిసెంబర్ 2025 వరకు పీకేఓసి, కేపీయూజి, ఎం ఎన్ జి ఓసిపి, కేసిహెచ్ పీ ఏరియా వర్క్ షాప్, ఏరియా హాస్పిటల్, ఇతర విభాగాలకు సంబందించిన కారుణ్య నియామకాల మాజీ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి సకాలంలో క్లెయిమ్స్ పూర్తి చేయాలని సూచించారు.అందుబాటులో ఉన్న ఆర్ టి ఐ సమాచారాన్ని సకాలంలో పీఐఓలకు చేరేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను సూచించారు.2024 లో గైర్ హాజరు ఉద్యోగులకు అలాగే 30డిసెంబర్ 2025 వరకు 150 లోపు మిస్టర్లు చేసిన ఉద్యోగులకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు. కోర్ట్ కేసుల పురోగతి వివరాలు వెబ్సైట్ లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నాడు. సింగరేణి ఉద్యోగులకు ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులకు హెచ్ డీ ఎఫ్ సీ, పంజాబ్ నేషనల్ బ్యాంక్ లలో కార్పొరేట్ సాలరీ అకౌంట్ ఓపెనింగ్ తప్పని సరిగా ప్రతి ఉద్యోగికి కలిగి ఉండాలి అన్నారు.

# సురక్షిత ప్రయాణం అందరి బాధ్యత...

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్**

**కొత్తగూడెం లీగల్, జనవరి 6 ప్రభాతవార్త:**

ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించి, రోడ్డు ప్రమాదాలను అరికట్టడమే లక్ష్యంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో ఈరోజు రోడ్డు భద్రతా అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ అవగాహన ర్యాలీని కోర్టు ప్రాంగణం నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, ఇది కేవలం జరిమానాల కోసం కాదని, ప్రాణ రక్షణ కోసమని స్పష్టం చేశారు. అతివేగం మరియు నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల ఎంతో మంది యువత ప్రాణాలు కోల్పోతున్నారని, మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని హెచ్చరించారు. ఈ ప్రచారంలో భాగంగా వారం రోజుల పాటు పాఠశాలలు, కళాశాలలు, ప్రధాన కూడళ్లలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. "ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించినప్పుడే ప్రమాద రహిత




సమాజం సాధ్యమవుతుందని అన్నారు. మీ గమ్యాన్ని సురక్షితంగా చేరుకోవడమే మీ కుటుంబానికి మీరు ఇచ్చే అతిపెద్ద కానుక" అని న్యాయమూర్తి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, నిరంజన్ రావు, పావని, పి.పి రాజారావు, ట్రాఫిక్ ఎస్.ఐ గడ్డం ప్రవీణ్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్, ట్రాఫిక్ కానిస్టేబుల్స్, పారా లీగల్ వాలంటీర్స్ బిక్షమయ్య జానకిరామ్, రాజమణి, షాహిన్, వీరభద్రం తదితర పారా లీగల్ వాలంటీర్స్ , కోర్ట్ సిబ్బంది, ట్రాఫిక్

# ప్రజా హృదయాల్లో సిపిఐకి సుస్థిర స్థానం

**- జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**

**ములకలపల్లి, జనవరి 05 ప్రభాతవార్త :**

కమ్యూనిస్టు పార్టీకి గ్రామీణ ప్రజలే అసలైన బలమని, గిరిజనుల పోడు పట్టాల కోసం రాజీలేని పోరాటం చేసింది, చేస్తోంది ఒక్క సిపిఐ మాత్రమేనని ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా స్పష్టం చేశారు. సోమవారం ములకలపల్లి మండలంలో సిపిఐ ప్రచార జాతా ఉత్సాహంగా సాగింది. ప్రచార జాతాలో భాగంగా మండల పరిధిలోని మాదారం నుండి ములకలపల్లి ప్రధాన సెంటర్ వరకు సుమారు 100 బైకులతో పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎర్రజెండాల నీడలో కార్యకర్తల నినాదాలతో ములకలపల్లి పురవీధులు మిన్నంటాయి. అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నారాటి ప్రసాద్ అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ.. పదవులు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి ఉద్యమించేది భారత కమ్యూనిస్టు పార్టీయేనని అన్నారు. "దేశంలో ఎన్నో పార్టీలు పుట్టాయి, కాలగర్భంలో కలిసిపోయాయి. కానీ ప్రజాదరణతో వందేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ మాత్రమే" అని ఆయన కొనియాడారు. స్వాతంత్ర్య పోరాటంలోనూ, తెలంగాణ సాయుధ పోరాటంలోనూ వేలాది మంది అమరవీరుల




త్యాగాలతో, దొరల గడీల నుండి విముక్తి కల్పించి, 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన మహత్తర చరిత్ర సిపిఐకి ఉందని గుర్తు చేశారు. సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా జనవరి 18న ఖమ్మం పట్టణంలో లక్షలాది మందితో నిర్వహించబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరు వెంకటేశ్వర్లు, మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న లక్ష్మి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వర్క అజిత్ పాల్గొన్నారు. అలాగే మండల నాయకులు నరటి రమేష్, పువ్వాల లలితారావు, కురసం సీతమ్మ, అనుముల సాయి, కొర్రి భద్రం, షేక్ జబ్బర్, వివిధ వార్డు మెంబర్లు మరియు ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బంజారా సర్పంచ్ ఉప సర్పంచ్‌లకు ఘన సన్మానం..

**- జాక్ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్,**

**వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్**



**కొత్తగూడెం టౌన్, జనవరి 6 ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా ఉన్న నూతనంగా ఎన్నికైన బంజారా సర్పంచ్, ఉప సర్పంచ్ లకు బంజారా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగూడెం క్లబ్ లో ఘన సన్మానం చేసారు. జాక్ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్, వైస్ చైర్మన్ వీరు నాయక్, సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం డి ఎం హెచ్ ఓ తుకారాం రాథోడ్, ఏజెన్సీ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు భానోత్ లాల్ సింగ్ నాయక్, ఎన్నారై తేజావత్ జానకిరామ్ నాయక్, సేవాలాల్ సేన ఉద్యోగ రాష్ట్ర అధ్యక్షులు బాబూలాల్ నాయక్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ చౌహాన్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు , తదితరులు పాల్గొని సన్మాన కార్యక్రమం చేశారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసారు. త్వరలో జరగబోయే తుల్జా భవాని జాతర ప్రచారం కోసం పదివేల పోస్టర్లు వితరణ చేసిన యామిని హాస్పిటల్ వైద్యులు నరసింహ జీవన్ కుమార్, యామిని దంపతులు పోస్టర్ వితరణ చేసినట్లు సభాధ్యక్షులు రమేష్ రాథోడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ నాయక్ మాట్లాడుతూ... ఈ జిల్లాలో ఉన్న సర్పంచ్లకు ఉప సర్పంచ్లకు సన్మానం చేయడం, మూడు వేల ఒక వందలు తండా, గుడాలను అయిదు వందల జనాభా జనాభా కలిగిన గ్రామపంచాయతీ లగా సాధించుకున్న సందర్భం కంటే ఈ భద్రాద్రి జిల్లా కు చెందిన అన్ని మండలాల సర్పంచులు ఉప సర్పంచులకు, సత్కారం చేయడం కార్యక్రమంలో నేను పాల్గొనడం నా అదృష్టమని సేవాలాల్ సేన వ్యస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ, ములకలపల్లి, గుండాల, సుజాతనగర్, జూలూరుపాడు, చంద్రుగొండ, అశ్వారావుపేట, చుంచుపల్లి, అన్నపురెడ్డిపల్లి, ఇల్లందు, టేకులపల్లి, లక్ష్మీదేవి పల్లి, బూర్గంపాడు, మండలాల నుండి సుమారుగా 90 మంది సర్పంచులు, ఉపసర్పంచ్లు వార్డ్ మెంబర్లు దంపతులుగా జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన మహోత్సవంలో పాల్గొన్నట్లు వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లాకావత్ గిరిబాబు, బానోత్ లాల్ సింగ్ నాయక్, కాన్సిరాం, కేశవ్, బానోత్ రవి, నునవత్ రవి,గగులోత్ భద్రు నాయక్, , ఇస్లావత్ రాందాస్, మోహన్ రాథోడ్, నునావత్ కేసులాల్, బానోత్ రవికుమార్, బంజారా భవన్ బాలు నాయక్, చందు నాయక్, గిరిబాబు,మోహన్, కాన్సిరామ్. రమేష్, హన్మంతు, జయరాం, రాందాస్, మాలోత్ శివ, వినోద్, భరత్, గుగులోత్ చందర్, గోబిరియా, మాలోత్ రామనాథమ్, కుమార్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు వెంగన్నపాలెం గ్రామ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా సిరంశెట్టి, కొండా

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 6:**

మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా గ్రామానికి చెందిన సిరంశెట్టి చిన్న రామారావు, కొండా నరేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వెంగన్నపాలెం గ్రామంలోని ఏవిఆర్ ఫంక్షన్ హాల్ నందు శిరంశెట్టి రామారావు అధ్యక్షతన జరిగిన మున్నూరు కాపు సంఘం సమావేశంలో ఎన్నిక నిర్వహించారు. వీరితోపాటు సంఘం ప్రధాన కార్యదర్శిగా శిరంశెట్టి రమేష్, కోశాధికారిగా చంద్రగిరి శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా అరిగల రామారావు, గౌరవ సలహాదారులు ఉసికల భాస్కరరావు, బొమ్మిశెట్టి నరసింహారావు, బాపట్ల పూర్ణచంద్రరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశం బాపట్ల మురళి, రామిశెట్టి నాగేశ్వరరావు, శిరంశెట్టి భూపతిరావు, ఉసికల నరసింహారావు, వెంగన్నపాలెం ఉపసర్పంచ్ సిరంశెట్టి చిన్న సుబ్బారావు ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక జరిగింది.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# పేద కుటుంబానికి అండగా వార్డు సభ్యుడు రంజిత్

**ఇల్లందు, జనవరి 6, ప్రభాతవార్త:**



మండలంలోని బాలాజీ నగర్ పంచాయతీలో నివాసం లేక ఇబ్బంది పడుతున్న ఒక కుటుంబానికి 2వ వార్డు సభ్యుడు వల్లాల రంజిత్ బాసటగా నిలిచారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచనల మేరకు, రంజిత్ తన సొంత ఖర్చులతో సదరు కుటుంబానికి పోల్స్ వేయించి తాత్కాలిక షెడ్డును నిర్మించి ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇల్లుమంజూరయ్యే వరకు ఆ కుటుంబం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ షెల్టర్ ఏర్పాటు చేసినట్లు రంజిత్ తెలిపారు. పేదరికాన్ని గమనించి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కనకయ్యకు, తక్షణ సాయం అందించిన వార్డు సభ్యుడికి ఆ కుటుంబం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# మద్యం సేవించి స్కూల్ బస్సులు నడిపితే కఠిన చర్యలు తప్పవు

**- పిల్లల పట్ల డ్రైవర్లు మర్యాదపూర్వకంగా మెలగాలి**

**- బస్సు ఫిట్నెస్‌ను ఎప్పటికప్పుడు గమనించాలి**

**- చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ**

**చంద్రుగొండ ప్రభాతవార్త జనవరి 06:**

మద్యం సేవించి స్కూల్ బస్సులు నడిపితే కఠిన చర్యలు తప్పవని చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ అన్నారు. మంగళవారం చంద్రుగొండ మండల కేంద్రంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలకు సంబంధించిన స్కూల్ బస్సులను ఎస్ఐ శివరామకృష్ణ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ముందుగా బస్సుల ఫిట్నెస్ ను పరిశీలించారు. అనంతరం బస్సులకు సంబంధించిన ఆర్సీ బుక్, లు ఇన్సూరెన్స్, పొల్యూషన్, సంబంధించిన పత్రాలను పరిశీలించారు. అనంతరం డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లా ఎస్పీ కొత్తగూడెం డిఎస్పి, సిఐ ఆదేశాల మేరకు ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన స్కూలు బస్సులను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు, స్కూలు యాజమాన్యానికి, పలు సూచనలు చేయడం జరిగిందన్నారు. పాఠశాల బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకోరాదన్నారు. బస్సు డ్రైవర్లు మద్యపానం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలతో పాటు తమ లైసెన్సును రద్దు చేస్తామన్నారు. బస్సులో విద్యార్థులు ప్రయాణించేటప్పుడు వారితో డ్రైవర్లు, కేర్ టేకర్లు, మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. అలాగే బస్సులను ఎప్పటికప్పుడు ఫిట్నెస్ ఉండేలా చూసుకోవాలన్నారు. బస్సులకు చిన్న సమస్య వచ్చినా వెంటనే మరమ్మతులు చేయించుకున్న తర్వాతే విద్యార్థులను ఎక్కించుకోవాలన్నారు. రవాణా శాఖ, ట్రాఫిక్, రూల్స్ ను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, బస్సు డ్రైవర్ల్, సిబ్బంది పాల్గొన్నారు.






# గుడి వద్ద మద్యం దుకాణాన్ని తొలగించాలని బిజెపి ధర్నా

దమ్మపేట రూరల్ జనవరి 6 ప్రభాతవార్త:

అప్పారావుపేట రోడ్ లోని పవిత్రమైన నాగేంద్ర స్వామి గుడి పక్కన ఉన్న మద్యం దుకాణాన్ని తొలగించాలని బిజెపి నాయకులు మంగళవారం



ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగేంద్ర స్వామి దేవాలయం ప్రక్కన ఉన్న మద్యం షాపు వెంటనే తొలగించాలని, హిందూ ధర్మాన్ని, ఆలయ పవిత్రతను కాపాడాలన్నారు. మద్యం షాపును తొలగించాలని ఎక్సైజ్ అధికారులకు పదే పదే వినతి పత్రాలు ఇస్తున్న స్పందించలేదని, ఈరోజు రోడ్ ఎక్కే పరిస్థితి కలిగిందన్నారు. మద్యం దుకాణాన్ని తొలగించాలని సర్పంచ్ కు వినతి పత్రం అందించామన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు తంబళ్ల రవి, గొట్టిపాటి,పుల్ల శ్రీనివాసరావు, కొలికి పోగు ముసలయ్య, గూడ ముత్యాలరావు, దారా సతీష్, సోయం వెంకట్, నాగరాజు, కారం రత్నకుమారి, ఆళ్ల సుజాత, బెల్లం కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో రోడ్డు భద్రత అవగాహన బైక్ ర్యాలీ

దమ్మపేట, జనవరి 6 ప్రభాతవార్త:

మండల కేంద్రం దమ్మపేటలో మంగళవారం రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా సీఐ నాగరాజు, ఎస్సై సాయి కిషోర్ రెడ్డిల ఆధ్వర్యంలో హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎస్పీ రోహిత్ రాజు, డీఎస్పీ



సతీష్ కుమార్‌ల ఆదేశాల మేరకు పురవీధుల గుండా ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా సీఐ నాగరాజు మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే ప్రాణనష్టం తగ్గుతుందని తెలిపారు. ఎస్సై సాయి కిషోర్ రెడ్డి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. దమ్మపేట గ్రామానికి చెందిన చిన్నంశెట్టి యుగంధర్ తన కుమారుడు హెల్మెట్ లేక రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటనను వివరించి, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అందరూ సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాటు స్థానికులు పలువురు పాల్గొన్నారు.

# సిపిఐ శతజయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలి

దమ్మపేట, జనవరి 6 ప్రభాతవార్త:

సిపిఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా అద్యక్షులు ఎస్కె షాబీర్ పాషా పిలుపునిచ్చారు. సీపీఐ శతజయంతి ఉత్సవాలలో భాగంగా మంగళవారం ప్రచార జాతా దమ్మపేటలో



జరిగింది. ఈ సందర్భంగా షాబీర్‌పాషా మాట్లాడుతూ ప్రజల పక్షన నిలబడి నిరంతరం పోరాడేది సీపీఐ మాత్రమే అని దేశ స్వాతంత్ర్య పోరాటంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందన్నారు. కార్మిక, కర్షక, ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీ సీపీఐ అన్నారు. ఈనెల 18న సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపు సభ ఖమ్మంలో జరగనుందని ఆ సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సీపీఐ సీనియర్ నాయకుడు యార్లగడ్డ భాస్కర్ రావు విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కామ్రేడ్ భాస్కర్ రావు పార్టీ కి చేసినటువంటి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముత్యాల విశ్వనాథం, కల్లూరు వెంకటేశ్వరరావు, మున్నా, లక్ష్మి ్మ కుమారి, జిల్లా నాయకులు పాల్గొన్నారు

# విద్యాభివృద్ధికి అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట రూరల్, జనవరి 6 ప్రభాతవార్త:

అశ్వారావుపేట నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రాష్ట్ర అసెంబ్లీలో స్పష్టంగా పేర్కొన్నారు. విద్యాశాఖకు సంబంధించిన అంశాలపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఎమ్మెల్యే వివరించారు. రవాణా సదుపాయాల లేమి, అదనపు ఖర్చులు, భద్రతా సమస్యల కారణంగా చాలామంది విద్యార్థులు చదువును మధ్యలోనే మానేసే పరిస్థితులు నెలకొంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని మార్చేందుకు ప్రతి మండలంలో అవసరాన్ని



బట్టి కొత్త ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని గ్రామీణ ప్రాంతాల విద్యను బలోపేతం చేయడమే రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దే మార్గమని అన్నారు. అశ్వారావుపేట నియోజక ̆వర్గాన్ని విద్యలో ముందంజలో నిలిపేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ఆయన సభలో కోరారు. ఎమ్మెల్యే ప్రసంగానికి పలువురు సభ్యులు మద్దతు తెలపగా, విద్యాశాఖ మంత్రి కూడా ఈ అంశంపై సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

# మెరుగైన విద్యుత్ సేవలకోసమే ప్రజాబాట

## ఎడిఇ వెంకటరత్నం

అశ్వారావుపేట రూరల్, జనవరి 6 ప్రభాతవార్త:

అంతరాయం లేని విద్యుత్ సరఫరా, మెరుగైన సేవలు, వినియోగదారులకు చేరువలో సిబ్బంది ఉండే విధంగా ఎన్పీడీసీఎల్ నూతన వరవడితో ప్రజా బాట కార్యక్రమం చేపట్టిందని విద్యుత్ ఏడీఈ బి వెంకట రత్నం తెలిపారు. మంగళవారం మండలంలోని అచ్యుతాపురం లో నిర్వహి ంచిన ప్రజా బాట లో ఆయన పాల్గొని విద్యుత్ పరంగా ఆ గ్రామంలో ఉన్న సమస్యలను సర్పంచ్ సరిహద్దుల పోలయ్య ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అశ్వారావుపేట లోని తన కార్యాలయంలో విలేఖర్లతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు మేరకు, ఎన్పీడీసీఎల్ ఆద్వర్యంలో ఈ ప్రజా బాట ను నిర్వహిస్తున్నామని అన్నారు. వారం లో మూడు నాలుగు సార్లు గ్రామాల్లోకి వచ్చే విద్యుత్ సిబ్బంది సరఫరాలో అంతరాయం, 2లైన్‌లో ఏర్పడిన వైఫల్యం, ఓల్టేజీ సమస్యలను తెలుసుకుంటారని, అందులో తక్షణమే చేయగలిగిన పనులు అప్పటికప్పుడే సరి చేస్తారని అన్నారు. ప్రమాదాలు నివారణకు శిధిలమైన కేబుల్స్ స్థానంలో 20 కి.మీ కొత్త కేబుల్ ఏర్పాటు చేయడం తో పాటు ఇప్పటికే 300 మిడిల్ పోల్స్ వేయడం జరిగిందని, మరో నాలుగు వందలు పోల్స్, న్యూ కండక్టర్స్ వేయడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అశ్వారావుపేట పట్టణంలో మెరుగైన విద్యుత్ సరఫరా కోసం 20 కి పైగా నూతన ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేసామని, వినాయకపురంలో లో ఓల్టేజి సమస్య పరిష్కారానికి పనులు ప్రారంభం అయ్యాయని వివరించారు. విద్యుత్ పరంగా ఎలాంటి సమస్యవచ్చినా 1912 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి వీద్యంత్ సిబ్బంది సేవలు వినియోగించుకోవాలని అన్నారు.



# విద్యార్థిని విద్యార్థులకు రోబోటిక్స్ వర్క్ షాపు

దమ్మపేట రూరల్ జనవరి 6 ప్రభాతవార్త:





దమ్మపేట పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏ ఎండి సంస్థ సోహమ్ అకాడమీ ఆధ్వర్యంలో వర్క్ షాప్ ను మంగళవారం నిర్వహి ంచారు. వర్క్ షాపులలో విద్యార్థులు, బాలికలు పాల్గొన్నారు. వర్క్ షాపుల ద్వారా విద్యార్థులకు ఆచరణాత్మక రోబోటిక్స్ పరిజ్ఞానం అందిం చబడుతుందని శిక్షణ నిర్వహాకులు తెలిపారు. సోహమ్ అకాడమీ రోబోటిక్స్ విద్య విస్తరణలో కీలకపాత్ర పోషిస్తుందని తెలంగాణ రోబోటిక్స్ విద్యలో ఆదర్శ రాష్ట్రంగా నిలబెట్టడం లక్ష ్యంగా ముందుకు సాగుతుం దన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సామర్థం, బహుముఖ నైపుణ్యాన్ని పెంపొందిస్తూ అన్ని రంగాల్లో ముందుకు సాగటానికి ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో టీజీఎస్ డబ్ల్యు ఆర్ డి సి, కొత్తగూడెం, ఫ్యాకల్టీ సభ్యులు, పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఉషారాణి, పాఠశాల సిబ్బంది బాలబాలికలు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

దమ్మ పేట రూరల్ జనవరి ఆరు ప్రభాకర్ వార్త :

టీఎస్ యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ మండల విద్యాశాఖ అధికారిని కె.లక్ష్మి ్మ మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్. రమేష్ కుమార్, ఉపాధ్యక్షులు ఆర్. ప్రసాద్, కార్యదర్శులు వి. సత్యనారాయణ, ఎస్.కె మస్తాన్, పి. పాండు, జె. సురేష్, కృష్ణారావు, నాగేశ్వరరావు, కొండలరావు, భాస్కరాచారి, కమల, వెంకటమ్మ, కె.రాంబాబు, జగదీష్, సుబ్బారావు, సిహెచ్. విజయకుమార్, ఎస్ నరసింహారావు, కె.రవికుమార్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



## జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను సర్పంచ్ సందర్శన.

**ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ల పరిశీలన.**

**మధ్యాహ్నం భోజనం పథకం పై ప్రత్యేక దృష్టి.**

**బురద రాఘవపురం గ్రామపంచాయతీ సర్పంచ్ సాగబోయిన రాణి.**

*ఏన్కూరు, జనవరి 06, ప్రభాత వార్త :*

మండల పరిధిలోని బురద రాఘవపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సర్పంచ్ సాగబోయిన రాణి సందర్శించారు.విద్యా ప్రమాణాలు.. ప్రభుత్వ పథకాల అమలుపై నేరుగా పరిశీలన చేయాలని ఉద్దేశంతో సంద ర్శించినట్లు ఆమె తెలిపారు.పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అ ని..ఉపాధ్యాయులు..విద్యార్థులతో మాట్లాడి వివరాలను ఆమె తెలుసుకు న్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను



పరిశీలించిన అ నంతరం కిచెన్ ను సర్పంచ్ పరిశీలించారు.మధ్యాహ్న భోజన పథకం అమ లును కూడా పరిశీలించారు.విద్యార్థులకు పోషకాహారం కలిగిన నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు ఆమె సూచించారు.తరువాత వి ద్యార్థులతో కలిసి ఆమె కూర్చొని మధ్యాహ్నం భోజనం చేశారు.పిల్లల ఆరో గ్యం..విద్య రెండింటికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని..అందుకు అ నుగుణంగా బాధ్యతగా వ్యవహరించాలని ఆమె తెలిపారు.విద్యార్థుల హాజ రు విషయములో ప్రత్యేక శ్రద్ధ వహించాలని..ఉపాధ్యాయులకు ఆమె అన్నా రు.పదోవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి 100 శాతం ఉత్తీర్ణత సా ధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు ఆమె సూచించారు.అనంతరం పాఠశాల పరిసరాలను ఆమె పరిశీలించారు.ప్రతి ఒక్కరు పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని..పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ప రిసరాలు బాగుంటేనే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని అని ఆమె తెలిపా రు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బరపటి వెంకట నారాయణ,గ్రామపంచా యతీ కార్యదర్శి కంచెర్ల కోటేశ్వరరావు,ఇన్చార్జి ఎంఈఓ నాగిరెడ్డి,ఉపాధ్యా యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠకుల మదిలో వార్త పత్రికకు సుస్థిర స్థానం: ఎంపీడీవో భాగ్యశ్రీ.

**వార్త క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంపీడీవో భాగ్యశ్రీ.**

*ఏన్కూరు,జనవరి 06, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన ఏనుకూరులోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భాగ్యశ్రీ చేతుల మీదుగా వార్త తెలుగు దిన పత్రిక రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి భాగ్యశ్రీ మాట్లాడుతూ..తమ చే తుల మీదుగా వార్త దిన పత్రిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం తన కెంతో ఆనందంగా ఉందని ఆమె అన్నారు.వార్త దిన పత్రిక కేవలం వార్తలను ప్రచురించే పత్రిక మాత్రమే కాదు..ప్రజల హృదయాల స్పందనను పట్టుకునే ఒక బాధ్యతాయుత మైన వేదిక అని ఆమె అన్నారు.లక్షలాది మంది పాఠకు ల నుంచి విశేష ఆదరణ పొందడంతో పాటు..ప్రజా సమస్యల పరిష్కారంలో కూడా వార్త తెలుగు దిన పత్రిక ముందు వరుసలో ఉందన్నారు.అందు వల్లే వార్త పాఠకుల మదిలో సుస్థిర స్థానం పొందిందన్నారు.ఎన్నో సంవత్సరాలు గా సంచలనాత్మక కథనాలను ప్రచురిస్తూ సమగ్రంగా వార్తలను ప్రజలకు చేర వేయడంలో వార్త తెలుగు దిన పత్రిక ముందు వరుసలో ఉంటుందని ఆమె అన్నారు.ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు వార్తలను చేరవేస్తూ ప్రజలకు.. ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న వార్త యాజమాన్యానికి..జర్నలి స్టులకు ఆమె అభినందనలు తెలిపారు.ప్రతి ఒక్కరూ పత్రికలను ఆదరించా లని..ఈ నూతన సంవత్సరములో వార్త పాఠకులకు..ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేయడం సంతోషకరమైన విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో పిఆ ర్ ఏఈ సూర్యనారాయణ,సూపరింటెండెంట్ తుమ్మలపల్లి కృష్ణ,పంచాయతీ సెక్రెటరీ దారావతు కృష్ణ,కంప్యూటర్ ఆపరేటర్ రాజశేఖర్,విలేఖరులు కూరా కుల రామారావు,బాలాబత్తుల శివకుమార్,బానోతు వినోద్ కుమార్ పాల్గొ న్నారు.



## కమ్యూనిస్టులే ఈ దేశానికి రక్షణ

**సమ సమాజమే కమ్యూనిజం అంతిమ లక్ష్యం**

*ఏన్కూరు,జనవరి 06, ప్రభాతవార్త :*

కమ్యూనిస్టులే దేశానికి రక్షణ అని..సమ సమాజమే కమ్యూనిజం అంతిమ లక్ష్ యం అని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి అన్నారు. జనవరి18వ తేదీన ఖమ్మం పట్టణంలో లక్షలాది మందితో జరిగే శత వసం తాల భారీ బహిరంగ సభ ను ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని సీపీఐ జి ల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.భారత క మ్యూనిస్టు పార్టీ శత వసంతల బహిరంగ సభను విజయవంతం చేయాలని ఖమ్మం జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ ఆద్వర్యంలో సతుపల్లి మండల కేం ద్రంలో ప్రారంభమైన ప్రచార జాత ఏన్కూరు మండల కేంద్రమునకు చేరుకుం ది.మండల సమితి వారికి సీపీఐ మండల నాయకులు..కార్యకర్తలు..ప్రజలు స్వాగతము పలికారు.ఈ సందర్భంగా మండల కేంద్రమైన ఏన్కూరు ప్రధాన సెంటర్ లో సీపీఐ



జిల్లా సహాయ కార్యదర్శి జమ్మాల జితేందర్ రెడ్డి మాట్లా డుతూ..దేశంలో వంద సంవత్సరాలు చరిత్ర గల పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని..అధికారం ఉన్న లేకపోయినా పేద ప్రజల పక్షాన పోరాటం నిర్వహించిందని..ఆనేక హక్కులను సాధించిందని..చట్ట సభల్లో అనేక సంక్షే మ చట్టాలను అమలు చేయించడంలో కీలక పాత్ర పోషించిదని ఆయన అ న్నారు.దేశ స్వాతంత్ర్య పోరాటం..తెలంగాణ సాయుధ పోరాటంతో పాటు దే శంలో జరిగిన అనేక పోరాటాలకు నాయకత్వం వహించిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని ఆయన అన్నారు.దేశంలో భూసంస్కరణలు బ్యాంకులు జాతీయకరణ..ఉపాధి హామీ పథకం..సమాచార హక్కు చట్టం వంటి చట్టాలు రావడంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకం మని ఆయన అన్నా రు.దేశం కోసం ఆనేక మంది కమ్యూనిస్టులు త్యాగాలు చేసిన పార్టీగా చరిత్ర లో నిలిచిందన్నారు.చరిత్ర లేని పార్టీలు దేశాన్ని పరి పాలిస్తున్నాయన్నానని ఆయన అన్నారు.చరిత్రలో ఎక్కడ జరగని రీతిలో జనవరి 18వ తేదీన ఖ మ్మం పట్టణంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని దీనికి రాష్ట..దేశ..విదేశాల నుంచి లక్షల్లో కమ్యూ నిస్టు పార్టీ కార్యకర్తలు పా లు గొంటున్నారని ఏన్కూరు మండలం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనా లని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట నాయకులు సింగు నరసింహారా వు,సీతా మహాలక్షి మ్మ,సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్, జిల్లా నాయకులు అమరనేని వీరభద్రం,తెప్పల సత్యం,ఏఐవైఎఫ్ జిల్లా అధ్య క్షులు మద్దోజ్ శ్రావణ్,మండల సహాయ కార్యదర్శి రాంబాబు,నాయకులు మ మాదినేని వెంకన్న,పొన్నం రాంబాబు,బోగినబోయిన నాగేశ్వరావు,మంకెనకృ ష్ణ,రమేశ్, నర్సింహారావు ,తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన పాలకవర్గం

*కారేపల్లి జనవరి 6 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ఎర్రబోడు గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి పనులను మంగళవారం పంచాయితీ పాలకవర్గం ప్రారంభించారు. సింగరేణి మండలం ఎర్రబోడు గ్రామంలో నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్ ఈసాల అలివేలు మంగా నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కడియాల రమాదేవి సుధాకర్, మంగళవారం పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఎర్రబోడు నుండి ఊటుకూరు, మాణిక్యారం వెళ్లే రహదారులలో రోడ్డుపక్క ఏపుగా పెరిగిన చెత్తాచెదారాన్ని, ముళ్ళ పొదలను జెసిబి తో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఈసాల అలివేలు మంగ , ఉప సర్పంచ్ కడియాల రమాదేవి లు మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా తమ పాలకవర్గం పనిచేస్తుందని తెలిపారు . కార్యక్రమంలో వార్డు సభ్యులు, సొసైటీ మాజీ చైర్మన్ ఈసాల నాగేశ్వరరావు, కిసాన్ కేత్ మండల అధ్యక్షుడు కడియాల సుధాకర్, ఎర్రబోడు గ్రామ కాంగ్రెస్ నాయకులు దమ్మాలపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






## ఇందిరమ్మ ఇల్లు పరిశీలించిన కాంగ్రెస్ నేతలు

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు**

**జిల్లా నేత అడ్డగోడ**

*కారేపల్లి జనవరి 6 ప్రభాతవా*

స్తింగరేణి మండల పరిధిలోని రేగుల గూడెం గ్రామ పంచాయితీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య రేకులగూడెం గ్రామ సర్పంచ్ ఈసం వీరస్వామి మంగళవారం



పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులు సాధ్యమైనంత త్వరగా నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణ దశలో దశలవారీగా మంజూరైన పైకాన్ని లబ్ధిదారుల ఎకౌంట్లో జమ చేస్తుందన్నారు. లబ్ధిదారులకు ఏమైనా సమస్యలు ఉంటే స్థానిక ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ తెలియజేయాలన్నారు. గ్రామంలో నిరుపేదలు ఎవరైనా ఉంటే అర్హులైనటువంటి లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఎమ్మెల్యే మీ ఇచ్చారు కనుక తప్పకుండా ప్రతి బీదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుందామని అన్నారు. స్థానిక నాయకులతో సంప్రదించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడారు .ఈ కార్యక్రమంలో బొర్ర స్వామి ఇరప నరసింహారావు చెవుల భద్రయ్య నల్లపోతు మల్లయ్య వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

**టీయూడబ్ల్యూజే(ఐజేయు) మండల కమిటీ ఎన్నిక**

*కారేపల్లి జనవరి 6 ప్రభాతవార్త*

ఎన్నో సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఐజేయు మండల కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది. సింగరేణి మండల కేంద్రంలోని సీతారామ హోటల్లో టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) సింగరేణి మండల కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఏపూరి లక్షీ మ్మనారాయణ (ఆంధ్రజ్యోతి), ప్రధాన కార్యదర్శిగా కొత్తూరి శ్రీనివాస్ (మన తెలంగాణ), ఉపాధ్యక్షులుగా కొండపల్లి వెంకటేశ్వర్లు (వార్త), కోశాధికారిగా బానోత్ బాలు నాయక్ (ఆంధ్రప్రభ), సహాయ కార్యదర్శిగా తేళ్ల శ్రీనివాసరావు( ప్రజా జ్యోతి) లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో ఐజేయు యూనియన్ శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా మండల స్థాయిలో పనిచేస్తున్న విలేకరులకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను వర్తింపచేయాలని కోరారు. యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని, జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటాలు చేస్తామని, సమస్యల సాధనే ప్రధాన ఎజెండాగా ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కందుల ప్రసాదరావు, ముక్క వెంకటేశ్వర్లు, బాదావత్ రాము, ధారావత్ కళ్యాణ్, కేతిమాల సురేష్, ఆదెర్ల నాగరాజు,గుగులోత్ శివ నాయక్ పాల్గొన్నారు.



# ప్రజలకి ప్రభుత్వానికి మధ్య వారధి పత్రిక...

**- వార్త క్యాలెండర్ ఆవిష్కరణలో, డాక్టర్ మట్ట, సింగరేణి డైరెక్టర్,జిఎం,లు..**

**సత్తుపల్లి జనవరి 6 ప్రభాతవార్త :**

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి ల పనిచేసితనదైన ముద్ర వేసుకున్న వార్త దినపత్రిక ముందు ముందు మరింత మనుగడ కొనసాగించాలని రాష్ట్ర కాంగ్రెస్ నేత, డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, సింగరేణి డైరెక్టర్ (పా అండ్ ప్లానింగ్) కే వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ లు ఆకాంక్షి ంచారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, సింగరేణి జిఎం కార్యాలయంలో మంగళవారం వేరువేరుగా జరిగిన ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ పై విధంగా అన్నారు. నిజాలను నిర్భయంగా చూపించి పాత్రికేయ రంగంలో తనదైన గుర్తింపు తెచ్చుకున్న వార్త దినపత్రిక అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎస్ ఓ టు జి ఎం శ్రీనివాస్, సోమశేఖర్, జెవిఆర్ఓసి కిష్టారం ఓసి ప్రాజెక్టు అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాద్, సునీల్ వర్మ, జెవిఆర్ఓసి ప్రాజెక్టు ఇంజనీరు శ్రీనివాసరావు, సింగరేణి యూనియన్ ప్రతినిధులు తీగల క్రాంతికుమార్, సముద్రాల సుధాకర్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,డిసిసిబి మాజీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజల రాణి, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, సత్తుపల్లి ఆర్సి ఇన్చార్జి చక్రవు త్రిమూర్తులు, తదితరులతోపాటు సింగరేణి అధికారులు హాజరైన వారిలో ఉన్నారు.





## బడి బస్సు డ్రైవర్లకు ఆరోగ్య పరీక్షలు..

**- 147 మంది డ్రైవర్లకు ఆరోగ్య పరీక్షలు..**

**- ఎంవీఐ శ్రీనివాసరావు**

**సత్తుపల్లి జనవరి 6 ప్రభాతవార్త :**



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం( ఈనెల1 నుంచి 31) లో భాగంగామంగళవారం సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రైవేట్ విద్యాసంస్థల బస్సు డ్రైవర్లకు ఆరోగ్యపరీక్షలునిర్వహించారు. ప్రాంతీయ రవాణా శాఖ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించారు. సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూర్ ,కల్లూరు, ఏనుకూరు మండలాలకు చెందిన 147 మంది బస్ డ్రైవర్లు, క్లీనర్లు ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా కొందరు డ్రైవర్లు తమకు బీపీ ,షుగర్, కంటి సమస్యలు ఉన్నట్లు తొలిసారిగాతెలుసుకోగలిగారుస్థానిక ఎస్వీసి ఆసుపత్రి వైద్యులు డాక్టర్



సిరికొండ హర్షిత్, బీపీ, సాధారణ పరీక్షలు నిర్వహించగా,హీనా ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ నిర్వాహకులు డాక్టర్ హీరాలాల్ కంటి పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు చేశారు. శ్రీ రాఘవేంద్ర రక్త పరీక్ష కేంద్రం నిర్వాహకులు పాషా షుగర్ పరీక్షలు నిర్వహించారు. సత్తుపల్లి లైన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రవికుమార్ ఇందుకు అవసరమైన సదుపాయాలు కల్పించారు.

**- సెల్ఫోన్ వాడకం మానండి....**

ఈ కార్యక్రమంలో భాగంగా ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులు నడుపుతున్న డ్రైవర్లు, క్లీనర్లకు ఎం వీ ఐ శ్రీనివాసరావు, సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావుతో కలిసి బడి బస్సులు నడిపే విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి డ్రైవర్లకు అవగాహన కల్పించారు. బస్సు నడిపేటప్పుడు సెల్ ఫోన్ వాడటం, అతివేగం, అజాగ్రత్త తగదని హెచ్చరించారు. ప్రైవేట్ విద్యా సంస్థల సంఘ జిల్లా కార్యదర్శి నాయుడు వెంకటేశ్వరరావు, సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు , లైన్స్ క్లబ్ నిర్వాహకులు మందపాటి ప్రభాకర్ రెడ్డి, దారా కృష్ణారావు, గండ్ర సోమిరెడ్డి,రమణ తదితరులు ఈ కార్యక్రమంలో సేవలు అందించిన వైద్యులను, రావాణ శాఖ అధికారులను సత్కరించారు.

## ఆర్థిక సాంకేతిక అక్షరాస్యతపై కళాజాత

**కల్లూరు, జనవరి 06, ప్రభాతవార్త:**

కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ శంకర్ వారి ఆధ్వర్యంలో నాబార్డ్ ద్వారా కళాజాత కార్యక్రమం యజ్ఞ నారాయణపురం గ్రామంలో మంగళవారం జరిగింది. బ్యాంకు ఖాతాదారులు ఆర్థికంగా బలపడేందుకు సాంకేతికంగా విజ్ఞానం పొందేందుకు బ్యాంకు సంక్షేమ పథకాలు ,నగదు రహిత లావాదేవీలు, పట్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఫీల్డ్ ఆఫీసర్ తెలిపారు గ్రామాల్లో ఖాతాదారులకు సైబర్ క్రైమ్ బారిన పడకుండా అవగాహన, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీమా పథకాలు ఖాతాదారులకు ప్రవేశపెట్టిన బీమా మహిళ సంఘాలకు అందిస్తున్న రుణ జీవనోపాదులు సంక్షేమ పథకాలను రైతులకు రుణ పథకాలు అందిస్తున్న వివరాలను కండ్లకు కట్టినట్టుగా విభూతి బ్రదర్స్ కళాజాత బృందం



శ్రీనివాస్, శాంతారామ్ వారి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివో ఏ మాధవి గ్రామ సమైక్య ఓబి సభ్యులు కార్యదర్శి శ్రీనివాసరావు ఆశ, అంగన్వాడి, సి ఎస్ పి గ్రామ ఖాతాదారులు స్వయం సహాయక సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుపట్ల, వాచా నాయక్ తండ గ్రామాలలో విద్యుత్ శాఖ ప్రజా బాట

**కల్లూరు, జనవరి 06, ప్రభాతవార్త:**

కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల, వాచా నాయక్ తండ గ్రామాలలో మంగళవారం గ్రామపంచాయతీ ఆవరణలో విద్యుత్ శాఖ ప్రజా బాట కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి డి ఈ రాములు హాజరై మాట్లాడుతూ గ్రామ విద్యుత్ వినియోగదారులతో ప్రత్యక్షంగా వారి సమస్యలను అడిగి తెలుసుకుని తగిన సూచనలను తెలియపరిచారు. విద్యుత్ ప్రమాదాలపై నివారణ భద్రత నియమ నిబంధనలు పాటించాల్సిన విధానాలు విద్యుత్ వినియోగంలో పొదుపు జాగ్రత్తలు ప్రజలకు విద్యుత్ సేవలో మరింత మెరుగ్గా ఉండేందుకు సురక్షి తంగా అందించడమే లక్ష్యంగా ఈ ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడిఈ రామారావు, ఏఈ కే మహేంద్ర బాబు, గ్రామ గౌరవ అధ్యక్షులు కాటమనేని వెంకటేశ్వరరావు, పంచాయతీ పాలకవర్గం, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.




## విద్యుత్ వినియోగదారుల సదస్సు జయప్రదం చేయండి..

**- ఏ.డి.ఈ ప్రసాద్ బాబు..**

**సత్తుపల్లి జనవరి6 ప్రభాతవార్త:**



విద్యుత్ వినియోగదారుల సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ఏ.డి.ఈ ప్రసాద్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని గంగారం గ్రామంలో33/11 కె.వి సబ్ స్టేషన్ నందు సిజిఆర్ఎఫ్ 1 చైర్ పర్సన్ వేణుగోపాల చారి ఆదేశాల మేరకు సబ్ స్టేషన్ కార్యాలయం నందు ఈనెల 8వ తారీఖున, జరగనున్న విద్యుత్ వినియోగదారుల కోర్టు ఏర్పాటు చేయుచు న్నామని, విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. వినియోగదారులు ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 01:00 వరకు ఫిర్యాదులు స్వీకరిస్తారని చైర్పర్సన్ తెలిపారు. దీనిలో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ల మార్చడం, ఓల్టేజి హెచ్చు తగ్గుదల, డిస్ట్రిబ్యూటర్లో సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చటం, నూతన సంవత్సర సర్వీసులు మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసులు పేరు మార్పు, వాడకానిగల అధిక మొత్తంలో బిల్లులు, కేటగిరి మార్పు,సర్వీస్ రద్దు, మొదలగు వాటికి సంబంధించిన,విద్యుత్ వినియోగదారులు రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చు అని ప్రసాద్ బాబుతెలిపారు. కావున టి జి ఎన్ పి డి సి ఎల్ విద్యుత్ వినియోగదారులు,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకుఎన్ వి వేణుగోపాల చారి సెల్ నెంబర్ 871248 131, కే. రమేష్ మెంబర్ టెక్నికల్ 871 2481314,ఎన్ దేవేందర్ నెంబర్ ఫైనాన్స్ 871248 1316 ఎం.రామారావు ఇండిపెండెంట్ నెంబర్ 8712481485 మొదలగు నెంబర్లను సంప్రదించవచ్చని కోరారు. ఈ విద్యుత్ వినియోగదారుల సదస్సు వల్ల సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయని, ప్రతి ఒక్కరు ఈ వినియోగదారుల సదస్సును వినియోగించుకొని,లబ్ధి పొందాలని ప్రసాద్ బాబు తెలియజేశారు.

## వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ గా పోకూరి...

**సత్తుపల్లి జనవరి 6 ప్రభాతవార్త :**



సత్తుపల్లి పట్టణానికి చెందిన వ్యాపారవేత్త, ప్రముఖ కాంట్రాక్టర్, పోకూరి కృష్ణ ప్రసాద్ వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్గాఎన్నికయ్యారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు సిద్దా సూర్యప్రకాశరావు ఆదేశాలతో వాసవి జిల్లా గవర్నర్ చారుగుండ్ల శ్రీనివాస్ సత్తుపల్లి పట్టణానికి చెందిన పోకూరి కృష్ణ ప్రసాద్ ని రీజియన్ చైర్మన్ గా నియమించినట్లు ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్ పోలిశెట్టి శివకుమార్ మంగళవారం పత్రికలకుతెలిపారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవలు విస్తృతం చేయాలని కోరారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సోమిశెట్టి శ్రీధర్ , ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ గుండు శ్రీనివాసరావు, నియోజకవర్గ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇంచార్జిఅత్తులూరి పురుషోత్తమరావు, వాసవి క్లబ్ సత్తుపల్లి అధ్యక్షులు కాటేపల్లి దుర్గారావు, గుండు ఉమామహేశ్వరరావు, గంగిశెట్టి జగదీష్ కుమార్, దోసపాటి ప్రసాద్, రతికంటి సత్యబాబు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# హెచ్ఐవి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా అదనపు వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.చందునాయక్ వెల్లడి**

*నేలకొండపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:*
ప్రజలు హెచ్ఐవి పట్ల పూర్తి అవగాహన కలిగి హెచ్ఐవి బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా అదనపు వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.చందునాయక్ వెల్లడించారు. ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తత కలిగి ఉండి ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని



ఆయన చెప్పారు. మంగళవారం నేలకొండపల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నందు సంపూర్ణ సురక్ష కేంద్రం వారి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపులో సుమారు 80 మందికి ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంప్ ద్వారా హెచ్ఐవి, క్షయ, సిఫిలిస్, బిపి షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ్ర, ఉప సర్పంచ్ మద్దినేని మహేశ్వరరావులను వైద్య సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో యస్.జి.డి.సి రమేష్ లోకేశ్వర్, సిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ మంగళ, డాక్టర్ కే రాజేష్, పి.హెచ్.సి వైద్యాధికారులు డాక్టర్ రచ్చ శ్రావణ్ కుమార్, డాక్టర్ సన, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ యూనిట్ డిపిఎం ఎన్. స్వప్నమాధురి, సిబ్బంది నాగయ్య, వీరయ్య, మహమూద్ అలీ, డిఎస్ఆర్ సి కౌన్సిలర్ కొండలరావు, హెచ్ఈఓలుబి.వీరన్న, సిఎస్ చంద్రశేఖరరావు, ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనిల్ కుమార్, ఎస్.టి.ఎస్ దేవయ్య, ఎస్.ఎస్.కె మేనేజర్ రామకృష్ణ రెడ్డి, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏబీవీపీ టెక్నికల్ విభాగం రాష్ట్ర కన్వీనర్ గా నున్నా పూజిత్ నియామకం

*నేలకొండపల్లి జనవరి 6 ప్రభాతవార్త:*
ఏబీవీపీ టెక్నికల్ విభాగం రాష్ట్ర కన్వీనర్ గా మూటాపురం గ్రామంకు చెందిన నున్నా పూజిత్ నియామకమైనారు. ఈ నెల 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు హైదరాబాదు లోని శంషాబాద్ నందు జరిగిన ఏబీవీపీ రాష్ట్ర



మహాసభలలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రావుల కృష్ణ ఈ మేరకు నియమకం చేశారు. ఏబీవీపీ రాష్ట్ర టెక్నికల్ విభాగం కన్వీనర్ గా నియామకమైనున్నా పూజిత్ ప్రస్తుతం జేఎన్టీయూ లో చదువుతున్నారు. గతంలో నున్నా పూజిత్ ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ గా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు. జేఎన్టీయూ యూనివర్సిటీ నుంచి నున్నా పూజిత్ విద్యార్థుల తరపున ఎన్నో పోరాటాలు చేశారు. అనునిత్యం విద్యార్థులు కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నున్నా పూజిత్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన ఏబీవీపీ రాష్ట్ర శాఖకి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం మరింతగా కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గం లోని టెక్నికల్ విభాగం రాష్ట్ర కన్వీనర్ గా నున్నా పూజిత్ కు బాధ్యతలు లభించడం పట్ల జిల్లా లోని బిజెపి, ఏబీవీపీ, ఇతర అనుబంధ విభాగల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చావా ప్రణీత్ నియామకం

*నేలకొండపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:*
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కమిటి సభ్యులుగా మూటాపురం గ్రామానికి చెందిన చావా ప్రణీత్ ఎన్నికైనారు. గత మూడు రోజుల పాటు హైదరాబాదు లోని శంషాబాద్ నందు జరిగిన ఏబీవీపీ రాష్ట్ర 44 వ మహాసభలలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు రావుల కృష్ణ నూతన కమిటీని ప్రకటించారు. రాష్ట్ర కార్య సమితి సభ్యులుగా చావా ప్రణీత్ ను ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా చావా ప్రణీత్ మాట్లాడుతూ ఏబీవీపీ రాష్ట్ర కమిటీ చేసిన తీర్మానాలను అమలు చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు ఆయన చెప్పారు. తన పై ఎంతో నమ్మకంతో రాష్ట్ర కమిటీలో చోటు కల్పించినందుకు ప్రతీ ఒక్కరికి ఆయన




కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కార్య సమితి ని బలోపేతం చేసేందుకు కార్యచరణను రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రణీత్ ఎన్నిక పట్ల బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు కొండపల్లి శ్రీదర్ రెడ్డి, గల్లా సత్యనారాయణ, చావా కిరణ్, నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ తదితరులు హర్షం ప్రకటించారు.

# విబిజి రాంజీ 2025 చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.వి రామిరెడ్డి డిమాండ్

*నేలకొండపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:*
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రస్తుత కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన విబిజి రాంజీ 2025 చుట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, పాలేరు డివిజన్ అధ్యక్షుడు కె.వి రామిరెడ్డి డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న పేద ప్రజల, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మంగళవారం నేలకొండపల్లి లోని మండల పరిషత్ కార్యాలయం ముందు నినాదాలు చేస్తూ ధర్నా ఆందోళనకు నిర్వహించారు. తొలుత స్థానిక సిపిఎం కార్యాలయం (రావెళ్ళ సత్యనారాయణ భవనం) నుండి నాయకులు, కార్యకర్తలు మండల పరిషత్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన ధర్నా ఆందోళన కార్యక్రమం సందర్భంగా కే.వి రామిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల పని భద్రతకు తీవ్ర ఆటంకం కలిగించే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విబిజి రాంజీ 2025 చట్టాన్ని రద్దు చేయాలని ఆయన చెప్పారు. గత రెండు దశాబ్దాలుగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా లక్షలాది మంది పేద వ్యవసాయ కార్మికులకు పని కల్పిస్తూ జీవనాధారంగా మారిందన్నారు. నేడు బిజెపి తెచ్చిన విబిజి రాంజీ చట్టం ద్వారా వ్యవసాయ కార్మికులు జీవనోపాధి కోల్పోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేసి పేద ప్రజలకు పని హక్కు కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా కొనసాగించాలని, లేనియెడల వ్యవసాయ కార్మికులను, రైతులను, పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఉద్యమాలకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో యం.యర్రయ్యకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్, గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి రచ్చ నర్సింహారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెదపాక మల్లేశ్వరరావు, నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, ఎస్.కే మహిముద్, మందడపు మురళీకృష్ణ, పోతనపోయిన పెరుమాళ్ళు, సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, భూక్య కృష్ణ, మారుతి కొండలరావు, దండ సూర్యనారాయణ, దేగల వెంకటేశ్వరరావు, మంకెనపల్లి నరసింహారావు, సామాల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థులతో వెట్టి చాకిరి..

## టీచర్లపై చర్యకు డిమాండ్.

### చర్చనీయశంగా మారిన పైనంపల్లి పాఠశాల

*తిరుమలాయపాలెం,జనవరి 06(ప్రభాత వార్త)*
విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు వారి చేత వెట్టి చాకిరి చేయిస్తున్న సంఘటన మండల పరిధిలోని పైనంపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.



తిరుమలాయపాలెం మండలం పైనంపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులతో ఆ పాఠశాల ఉపాధ్యాయులు దగ్గరుండి మరి విద్యార్థులతో వెట్టిచాకిరి చేస్తున్నారు. గ్రామంలోని పాఠశాల పాత భవనాల నుండి పెద్ద పెద్ద బరువైన చెక్క పెట్టెలను,చెట్ల మొద్దులను,అలాగే చెత్తను ఊడిపిస్తూ చెత్త కుప్పలకు నిప్పు పెట్టి కాల్పిస్తున్నారు.విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులే ఇలా వారి చేత వెట్టి చాకిరి చేయించడంపై గ్రామంలో చర్చనీయాశంగా మారింది.విద్యార్థులను పలువురు ఎవరు మిమ్ములను పనిచేస్తున్నారని ప్రశ్నించగా,వారు ఉపాధ్యాయుల పేరు చెప్పడం గమనార్హం. గతంలో కూడా ఈ పాఠశాలలో విద్యార్థులతో పనులు చేపించారని ప్రజలు తెలుపుతున్నారు. పలుమార్లు ఈ విషయంపై హెచ్చరించిన ఉపాధ్యాయుల తీరు మారలేదని స్థానిక ప్రజలు తెలుపుతున్నారు. మండల విద్యాధికారుల పర్యవేక్షణ లేకనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.పాఠశాలలో విద్యను అభ్యసించాల్సిన విద్యార్థులతో వెట్టి చాకిరి చేయించడం పట్ల పలువురు మండిపడ్డారు. విద్యార్థులతో పని చేయిస్తున్న ఉపాధ్యాయులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రశాంతంగా యూరియా పంపిణీ..

*కూసుమంచి, జనవరి 6 (ప్రభాతవార్త) :*
సొసైటీ సబ్ సెంటర్ల ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ ప్రశాంతంగా జరిగినట్లు వ్యవసాయశాఖ అధికారిణి రామడుగు వాణి తెలిపారు. మంగళవారం మండలంలోని లోక్యాతండ, గట్టుసింగారం, జుజ్జులరావుపేట, తురకగూడెం, గైగొళ్లపల్లి, చౌటపల్లి, జీళ్లచెరువు, చేగొమ్మ, జక్కేపల్లి, పెరికసింగారం గ్రామాలలో యూరియా పంపిణీ చేశారు. ఈసందర్భంగా రైతులకు సొసైటీ బాధ్యులు అన్నిరకాల ఏర్పాట్లు చేశారు. టెంట్, కుర్చీలు ఏర్పాటు చేసి ఎలాంటి ఆందోళనకు తావులేకుండా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జుజ్జులరావుపేట గ్రామానికి చెందిన శ్రీరాముల రాము, బానోత్ శ్రీను అనే రైతులు యూరియా పంపిణీలో గ్రామాల వారీగా విభజించి ఒక్కోరోజు ఒక గ్రామానికి యూరియా అందిస్తున్న విధానం బావుందని అధికారులను, గ్రామ సర్పంచ్ ను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవిశంకర్, ఆయా గ్రామాల బాధ్యులు, రైతులు పాల్గొన్నారు.



# జిల్లాలో పుష్కలంగా యూరియా స్టాక్

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### 11,817 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉంది

### యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం జనవరి 06, ప్రభాతవార్త**

జిల్లాలో యూరియా స్టాక్ పై దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దని, జిల్లాలో యాసంగి సాగుకు అవసరమైన మేర స్టాక్ పుష్కలంగా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్!! అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని,!!మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్ల వద్ద అందుబాటులో ఉంచి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో 11 వేల 817 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటివరకు రైతులకు 25 వేల 773 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు.!! ప్రతి మండలంలో సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడమే కాకుండా, సకాలంలో సరఫరా చేస్తున్నట్లు!!తెలిపారు. యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం,!! జిల్లా వ్యవసాయ శాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో!! పేర్కొన్నారు.!!



# కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

## చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చర్యలు

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

కోడి పందేలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని.. చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు జరగకుండా తీసుకుంటున్న చర్యలలో భాగంగా గతంలో కోడిపందేలు, పేకాట స్థావరాలు నిర్వహించిన వారిని బైండోవర్ చేయాలని, అదేవిదంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. టాస్క్ ఫోర్స్, నిఘా విభాగాలు ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి కోడిపందాలను కట్టడి చేయాలని ఆదేశించారు.చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చర్యలుపక్షులతో పాటు, ప్రజలకు ప్రమాదకరంగా మారిన చైనా మాంజాను ఎవరైనా విక్రయించిన, వినియోగించిన వారి పట్ల కఠినంగా వ్యవహారిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాతి పండుగ సమిపిస్తున్న వేళ యువత గాలి పటాలను ఎగురవేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో యువత అధికంగా చైనా మాంజా ఉపయోగించి గాలి పటాలను ఎగుర వేయడం ఆసక్తి కనబరుస్తారు. కాని యువత వినియోగించే చైనా మాంజా ( సింథటిక్ దారం, గాజు పొడి) చాలా ప్రమాదకమని, ఈ దారాన్ని ఉపయోగించడం ద్వారా పక్షుల గొంతు, రెక్కలు తెగిపోవడం, మనుషులకు గాయాలు కావడం జరుగుతుంది.ఎవరైనా చైనా మాంజా విక్రయించిన వినియోగించిన జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. చట్టవిరుద్ధమైన చైనా మాంజా నియంత్రణ కై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా చైనా మాంజా విక్రయాలకు పాల్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.



# జూలూరుపాడు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిఎంహెచ్వో

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 6**

జూలూరుపాడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బానోతు తుకారాం రాథోడ్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్యం గురించి ఆరా తీశారు. ఆసుపత్రి నిర్వహణ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో రోగులకు అవసరమైన సౌకర్యాల గురించి వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లును వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు సకాలంలో వైద్యం అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ , ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# ఖమ్మంలో అలరిస్తున్న జాదూగర్ సికందర్ మ్యాజిక్ షో





**ఖమ్మం కల్చరల్ జనవరి 6 ప్రభాతవార్త:**

అంతర్జాతీయ జాతీయంగా కీర్తి గడిస్తున్న మెజీషియన్ జాదూగర్ సికందర్ మ్యాజిక్ షో నూతన సంవత్సరం ప్రారంభం నుండి ఖమ్మం ప్రజలకు అలరిస్తోంది. ఖమ్మం భక్త రాందాస్ కళాక్షేత్రంలో హాస్యం, వినోదం, విజ్ఞానం, ఉత్కంఠం తో ,రోజుకు రెండు, ఆదివారం 3 షోలతో జాదూగర్ సికందర్ మేజిక్ మంత్ర ముగ్ధులు చేస్తుంది. మొత్తం 72 అంశాలపై సాగే ప్రదర్శన అందరినీ కట్టిపడిస్తోంతోంది. సమ్మోహనః ట్రిక్ తో పాటు ఒక స్త్రీ తల వేరు చేసి, మళ్ళీ అతికించడం, మూసి ఉంచినా ఒక చిన్న పెట్టేనుండి అదృశ్యం మై ప్రేక్షకుల మధ్యలో ప్రత్యక్ష మవ్వడం వంటి ట్రిక్కులు సంభ్రమాచార్యులకు గురిచేస్తుంది. ఈనెల 18వ తేదీ వరకు జాదూగర్ సికందర్ మ్యాజిక్ షో ఖమ్మం ప్రజలకు అందుబాటులో ఉండనున్నది. ఈ మేరకు మ్యాజిక్ షో ఆర్గనైజర్ సయ్యద్ అబ్దుల్ కరీం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# వైభవంగా తాళిం మస్తాన్ మోలా ముష్కిల్ కుషా దర్గా ఉర్సు మహోత్సవాలు

**ఖమ్మం కల్చరల్ జనవరి 6 ప్రభాతవార్త**



ఖమ్మం నగరంలోనితాళిం మస్తాన్ మోలా ముష్కిల్ కుషా దర్గా నందుగంధము మరియు ఉర్సు మహోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఉరుసు పండగ కార్యక్రమము భారీ ఎత్తున నిర్వహించారు. హవేలీ రెస్టారెంట్ పక్కన దర్గా ప్రాంగణంలో ఉత్సవాలు జరిగినాయి మరియు దీంట్లో భాగంగా ముజావర్ ఎస్కె అక్బర్ వారి కుటుంబ సభ్యులు పండగ ప్రతి సంవత్సరం ఊరేగింపుతో భాజా భజంత్రీలతో గుర్రపు సవారితో 2000 మందికి 20 సంవత్సరాలు నుండి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. భక్తులు కూడా తమకు తోచిన సహాయం ముజావర్ కి అందిస్తూ ఉన్నారు . ముజావర్ కూడా మిగతా ఖర్చులు భరిస్తూ కార్యక్రమం భారీ ఎత్తున చేస్తూ ఉన్నారు. భక్తులు ఇక్కడికి చేరుకొని తమ మొక్కులు తీర్చుకోవడం జరుగుతుంది. ప్రతి శుక్రవారం కూడా ఇక్కడికి కందుర్లు చేసుకోవడానికి చుట్టుపక్క జిల్లాల నుంచి కూడా జనం రావటం జరుగుతుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా ముజావర్ గారి తరఫున పేరుపేరునా శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజలు, ప్రభుత్వానికి వారధి వార్త

## వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




**కొత్తగూడెం, జనవరి 6 ప్రభాతవార్త:**

ప్రజలు ప్రభుత్వానికి వారిదిలా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో వార్తా పత్రిక తనవంతు పాత్ర పోషిస్తుంది జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను కలెక్టరేట్లోని తన చాంబర్లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వార్త యాజమాన్యానికి విలేకరులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వార్తల సేకరణలో విలేకరులు ఎన్ని ఇబ్బందులు పడినా కానీ ప్రజా సమస్యలను తమ కథనాల ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ వాటి పరిష్కారంలో తమ వంతు పాత్ర పోషించడం అభినందనీయమని అన్నారు ప్రస్తుతమున్న పోటీ ప్రపంచంలో సోషల్ మీడియాను తట్టుకొని మంచి మంచి కథనాలతో ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్త జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, ప్రతాప్, నాగేశ్వరరావు, శివరామ్ పాల్గొన్నారు.

# సంపద ప్రజలందరికీ సమానంగా పంచాలి

### బడుగు బలహీన వర్గాల సంక్షేమమే పార్టీ లక్ష్యం

### శత వసంతాల సంబరాలకు తరలి కావాలి

### సిపిఐ ప్రచార జాతాలో నేతలు

*కారేప జనవరి 6 ప్రభాతవార్త*

బడుగు బలహీన వర్గాల సంక్షేమమే సిపిఐ పార్టీ లక్ష ్యమని సంపదను ప్రజలందరకు సమానంగా పంచాలని సిపిఐ శతవసంతాల సంబరాల సభకు భారీగా ప్రజలు తరలిరావాలని సిపిఐ శ్రేణులకు నాయకులు పిలుపునిచ్చారు. సింగరేణి మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం జనవరి 18న జరగనున్న సిపిఐ శతవసంతాల సంబరాలు సభకు తరలి రావాలని కోరుతూ మండలంలోని చీమలపాడు, గాదెపాడు మీదుగా కారేపల్లి మండల కేంద్రానికి చేరుకుంది. పలు గ్రామాలలో జిల్లా జాతీయ బృందం ప్రచార జాత నిర్వహించారు . ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత గడ్డపై శతవసంతాలు పూర్తి చేసుకున్న బడుగు బలహీన వర్గాల ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు అన్నారు. ఈ జాత ని ఉద్దేశించి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ 1925 కాన్పూర్లో ఆవిర్భవి నేటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ నే అన్నారు. పేదలు ,బడుగు బలహీన వర్గాలు అండగా నిలుస్తూ విద్యార్థి ,యువజన ,కార్మిక రైతు, ప్రజా కళాకారులను సంఘాలను నిర్మించి ప్రజలను చైతన్యపరిచిన పార్టీ సిపిఐ అని అన్నారు. లక్షలాది ఎకరాలు పేదలకు పంచి పోరాటాలకు అంకురార్పణ చేసిన పార్టీ సిపిఐ అని , సంపద ప్రజలందరికీ సమానంగా పంచబడాలన్నదే సిపిఐ లక్ష ్యమని సమ సమాజ స్థాపనకు ఎటువంటి త్యాగాలకైనా వెనకడుగు వేయని పార్టీ సిపిఐ అని అన్నారు. జనవరి 18వ తేదీన ఖమ్మం నగరంలో జరిగే శతవసంతాల ముగింపు బహిరంగ సభకు 40 దేశాల నుండి విదేశీ ప్రతినిధులు, 29 రాష్ట్రాల నుండి పార్టీ కార్యకర్తలు ఈ బహిరంగ సభలో పాల్గొంటారని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరులు భారీగా తరలివచ్చి ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ జాతకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు ,సీతామహాలక్ష్మి ృ, నాయకత్వం వహించగా ప్రజానాట్యమండలి బృందం ఆటపాటలతో ప్రజలను చైతన్య పరుస్తూ యాత్ర కారేపల్లి మండలంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రబాబు ,లతా దేవి ,జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ ,మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ ,జిల్లా సమితి సభ్యులు ఉంగరాల సుధాకర్ ,పుచ్చకాయల వెంకటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు పుచ్చకాయల శ్రీనివాసరావు ,మండల కార్యవర్గ సభ్యులు రాయల రామారావు, వీరు నాయక్, వెంకట్ రెడ్డి ,సయ్యద్ జానీ ,పోతనబోయిన రవి, అమిర్ జానీ ,పాటిఅనంతరామయ్య , దుద్దుకూరు వెంకటేశ్వరరావు ,బొమ్మగాని మహేష్ బాబు ,సింగ్, పాల్గొన్నారు.



# వార్డులలో ఓటర్ లిస్టులో పేర్లు మారవద్దు

### కమిషనర్ కు వినతి పత్రం

*వైరా టౌన్ జనవరి 6 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 18, 19 వార్డులోని ఉన్న వాటర్ లిస్ట్ లోని పేర్లు మార్చవద్దంటూ మంగళవారం వైరా మున్సిపల్ కమిషనర్



గురులింగానికి లాలాపురం గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఓటర్ లిస్ట్ లో ఏ విధంగా పేర్లు ఉన్నాయో అదేవిధంగా 18 ,19 వార్డులో కొనసాగించాలని అలాకాకుండా వార్డులలో ఓటర్ల పేర్లు మార్చవద్దని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పాసంగులపాటి ముత్తయ్య,పాసంగులపాటి కోటేశ్వరావు,మద్దిన్ని అప్పారావు ,దోమా రాజేష్,దమా వీరయ్య,దమా నాగేశ్వరరావు,నల్లబోలు వెంకటరెడ్డి,పాషా,సైధ,కురకుల నారాయణ ఇతరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకే ప్రజా బాట.

### ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఇనుగుర్తి శ్రీనివాస చారి.

*ఏన్కూరు, జనవరి 06, ప్రభాతవార్త :*

విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకే ప్రజా బాట కార్యక్ర మానికి శ్రీకారం చుట్టినట్లు ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ అధికారి(ఎస్ ఈ) ఇనుగుత్తి శ్రీనివాస చారి స్పష్టం చేశారు.మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా బాట కార్యక్రమం లో భాగంగా..పలు వీధుల్లో ఆయన పర్యటించారు.విద్యుత్ సమస్యలను అ డిగి తెలుసుకున్నారు.తిమ్మరావుపేట గ్రామంలో నాలుగు ట్రాన్స్ ఫార్మర్లను ఏ ర్పాటు చేయడం జరిగింది.అదే విధంగా కొత్త ఎర్త్ పైపులు..ఎర్త్ వైర్..లూజ్ లై న్ల లాగడం జరిగింది.అలాగే నూతనంగా రూ. 77లక్షల తో ఏర్పాటు చేసిన 33 కేవీ తిమ్మరావుపేట గ్రామం నుండి ముచర్ల వరకు నిర్మించిన లైన్ ను ఆ యన ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాస చారి మాట్లాడుతూ..ఈ నూ తన లైన్ వలన తిమ్మరావుపేట సబ్ స్టేషన్లో విద్యుత్ అంతరాయం ఏర్పడ కుండా ఉంటుందని ఆయన అన్నారు. గ్రామస్థాయిలో ఉన్న విద్యుత్ సమ స్యలను పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ వినూత్ననంగా ప్రజా బాట కార్య క్రమాన్ని చేపట్టినట్లు అని తెలిపారు.ఈ ప్రజా బాట ముఖ్య ఉద్దేశం..కేవలం ఫిర్యాదులు స్వీకరించడమే కాదు..ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్క రించి..వ్యవస్థలో లోపాలు లేకుండా చూడటం..పాత వైర్లు..వంగిన స్తంభా లు..ట్రాన్స్ ఫార్మర్ల వద్ద భద్రత లోపాలు వంటి వాటిని సిబ్బంది స్వయంగా గు ర్తించి తక్షణమే సరిదిద్దుతారని ఆయన అన్నారు.లో వోల్టేజ్ సమస్యలు..లూ జ్ వైర్లు..విద్యుత్ సరఫరాలో అంతరాయం..బిల్లులు ఎక్కువగా లేదా తక్కు వగా రావడం..ట్రాన్స్ ఫార్మర్ లో లోపాలు..కరెంటు వైర్ల పై ఉన్న చెట్టు కొమ్మ లు..ఇండ్ల పైనుంచి వెళ్తున్న 11 కేవీ లైన్ లు..రహదారికి అడ్డంగా ఉన్న వి ద్యుత్ స్తంభాల సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించే తక్షణమే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకే ప్రజా బాట వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఆయన అన్నారు.ఏన్కూరు మండల ప్రజలకు నిరంతరంగా..విద్యుత్ సరఫ రా అందించాలనే సంకల్పంతో విద్యుత్ శాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఈ కార్యక్రమం అన్ని గ్రామాలలో ప్రతి మంగళవారం..గురు వారం..శనివారం వారంలో మూడు రోజులు పాటు నిర్వహిస్తామని విద్యుత్ శాఖ వారు మీ వద్దకే వచ్చి మీ యొక్క సమస్యను పరిష్కరించడం కోసమే ఈ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ప్రజా బాట కార్యక్రమం వినియోగదారులకు ఎంతో ప్రయో జనకరమైందన్నారు.ప్రజల ముంగిటకు విద్యుత్ శాఖ అధికారులు..ఉద్యోగు లు వస్తారని..వారికి విద్యుత్ సమస్యలు వివరించి పరిష్కరించుకోవాలని ఆ యన అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీరింగ్ కన్స్ట్రక్షన్ బద్రు ప వర్,డివిజన్ ఇంజనీర్ ఆపరేషన్ వైరా రమేష్,ఏన్కూరు విద్యుత్ శాఖ ఏఈ ఉ మాకాంత్,తిమ్మరావుపేట గ్రామపంచాయతీ సర్పంచ్ గుగ్గులోతు సుమల త,ఉప సర్పంచ్ గొండి శ్రీనివాస రావు,రామ క్రిష్ణ, మరియు స్టాఫ్ మోలానా,ఏ ఎల్ ఎం చారి కృష్ణ,శ్రీకాంత్,రామక్రిష్ణ,ఠాగూర్ నాయక్, వీర నాగులు,శ్రీ ను, గ్రామస్తులు పాల్గొన్నారు.




# ప్రజల హృదయాలను గెలిచిన నేత గంగాధర్ రావు

### ఎన్జీఆర్ సేవా కార్యక్రమాలకు విశేష స్పందన

### సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ వెల్లడి

*నేలకొండపల్లి, జనవరి 6ప్రభాతవార్త;*

ప్రజల హృదయాలను గెలిచిన నేత, ప్రజల మనిషి నూతక్కి గంగాధర్ రావు(ఎన్జీఆర్) అని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం (రావెళ్ల సత్యనారాయణ భవనం) నందు అమరజీవులు నూతక్కి గంగాధర్ రావు, కొలికపొంగు మైసయ్యల వర్ధంతి వేడుకలను మండల సిపిఎం పార్టీ కమిటీ, ఎన్జీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవుల చిత్రపటాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం, జరిగిన వర్ధంతి సభలో బండి రమేష్ మాట్లాడుతూ నూతక్కి గంగాధర్ రావు, కొలికపొంగు మైసయ్యలు సిపిఎం పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకిత భావంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేశారని కొనియాడారు. రానున్న కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, దాడులు, హత్యలు, నిర్బంధాలకు వ్యతిరేకంగా ఉద్యమించడమే అమరజీవులు నూతక్కి గంగాధర్ రావు, కొలికపొంగు మైసయ్యలకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, కార్యదర్శి కె.వి.రామిరెడ్డి, వైస్ చైర్మన్ రచ్చ నరసింహారావు, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పచ్చ తిరుపతయ్య, ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పాలేరు డివిజన్ కార్యదర్శి చిట్ల భాస్కర్ రెడ్డి, సిపిఎం.జిల్లా కమిటీ సభ్యులు గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి పట్టణ శాఖ సెక్రెటరీ కె.వి చారి, ఎన్జీఆర్ ఫౌండేషన్ సభ్యులు పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, కట్టెకోల వెంకటేశ్వర్లు, కొంగర నారాయణ, వల్లంచెట్ల భాస్కరరావు, కోదూరి వెంకటాచారి, కొత్త సోమశేఖర్, సిపిఎం పార్టీ నాయకులు దుగ్గి వెంకటేశ్వర్లు, దండా సూర్యనారాయణ, భూక్య కృష్ణ, దేగల వెంకటేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, సిరికొండ నాగేశ్వరరావు, కొలికపొంగు బుజ్జి, వెంకన్న,నూతక్కి గంగాధర్ రావు కుమారుడు భార్గవ్, ఎన్జీఆర్ వైద్య శిబిరం సహాయకులు, గ్రామీణ వైద్యులు బండి పుష్పలత, బండారుపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు తల్లిదండ్రులను గౌరవించాలి

### మనకు కనిపించే ప్రత్యక్ష దైవాలు తల్లిదండ్రులే

### ఉన్న ఊరును... కన్నతల్లిని మరువద్దు...

### ప్రముఖ సామాజికవేత్త చిలుముల రమేష్

*కామేపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:*

సమాజంలో ప్రతి ఒక్కరూ తమ తల్లిదం డ్రులను గౌరవించాలని ప్రముఖ సామా జికవేత్త,జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత చిలుముల రమేష్,సీనియర్ జర్నలిస్ట్ చిలుముల శ్రీనివాస్,చిలుముల సర్వయ్య కోరారు.మండల కేంద్రమైన కామేపల్లి లో వారి మాతృమూర్తి చిలుముల మంగమ్మ జ్ఞాపకార్థం మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో వృద్ధులు,వి తంతువులు, దివ్యాంగులు,మహిళలు,స్థానికులకు పం డ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనకు కనిపించే ప్రత్యక్ష దైవాలు తల్లిదండ్రులే అన్నారు.ఉన్న ఊరును.. కన్నతల్లిని ఎవరు కూడా మర్చిపోవద్దన్నారు.తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలు,ఆశయ సాధనకు కృషి చేయా లని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తు లు,గ్రంథ పాలకురాలు ఎస్.లలిత కు మారి,యువజనులు తదితరులు పాల్గొ న్నారు.



# ప్రాణం కన్నా విలువైనది కమ్యూనిస్టు పార్టీ.. భాగం

కొణిజర్ల జనవరి 06 (ప్రభాత వార్త):



భారత కమ్యూనిస్టు పార్టీ అంటే ప్రాణం కంటే విలువైనదిగా కామ్రేడ్ తుళ్లూరు సత్యం భావించే వారిని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు పేర్కొన్నారు. కామ్రేడ్ తుళ్లూరు సత్యం 19వ వర్ధంతి సందర్భంగా మంగళవారం నాడు తనికెళ్లలోని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం వద్ద జరిగిన వర్ధంతి సభలో ముఖ్య అతిథిగా భాగం హేమంతరావు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కామ్రేడ్ తుళ్లూరు సత్యం పార్టీ కోసం అహోరాత్రులు కష్టపడ్డారని,కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండేవారని , వారికి భరోసాగా నిలబడే వారని తెలిపారు. కామ్రేడ్ తుళ్లూరు సత్యం కొనిజర్ల , చింతకాని, రఘునాథపాలెం మండలాల్లో విస్తృతంగా పర్యటించి కార్యకర్తలకు ధైర్యాన్ని నింపి ప్రోత్సహించే వారిని తెలిపారు. కామ్రేడ్ తుళ్లూరు సత్యం నాటి నాయకులైన మహమ్మద్ రజబ్ అలీ , గడల సీతారామయ్య , దొండపాటి వెంకయ్య , బొమ్మిశెట్టి నారాయణ, వాసిరెడ్డి వెంకటపతి, తాళ్లపల్లి రాములు , చావా వెంకటేశ్వరరావు అనేకమంది నాయకులతో కలిసి పార్టీని విస్తరించడంలో అభివృద్ధి పరచడంలో కృషి చేశారని కొనియాడారు. మండల వ్యవస్థ ప్రారంభంలో కొనిజర్ల మండలానికి ప్రథమ మండల అధ్యక్షుడిగా మండల ప్రజల చేత ప్రత్యక్షంగా కామ్రేడ్ తుళ్లూరు సత్యం ఎన్నిక కాబడ్డారని , తదుపరి జడ్పీటీసీగా ప్రజల చేత మరో మారు ఎన్నికై ప్రజల చేత నీరాజనాల అందుకున్నారని అన్నారు. గడల భాస్కర్ రావు మాట్లాడుతూ చిన్న వయసులో ఉన్న వారిని కూడా పార్టీ పట్ల ఆకర్షితులయ్యేలా పార్టీ సిద్ధాంతాలను బోధించే వారిని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రా బాబు, దొండపాటి రమేష్, జిల్లా మాధవి సభ్యులు , పాపగంటి సుదర్శన్ , పివి రావు ,పాల్గొన్నారు.

# టీఎస్ టిటిఎఫ్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు వీరు నాయక్

కామేపల్లి, జనవరి 6 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలం గోవిందాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోతెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ ( టీఎస్ టిటిఎఫ్ ) క్యాలెండర్ ను మం డల విద్యాశాఖ అధికారి జి.వెంకట్,రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్ మంగళ వారం ఆవిష్కరించారు.అనంతరం వీరు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ల్లో సౌకర్యాలు కల్పించాలని, ఉద్యోగ ఉపా ధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ,సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వా న్ని కోరారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధా నోపాధ్యాయులు సత్యం,రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగ నాయక్,రాష్ట్ర కార్యదర్శి బా ధావత్ రాములు,జిల్లా గౌరవ అధ్యక్షులు శంకర్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం, కామేపల్లి మండల అధ్యక్షులు దేవా సింగ్,మండల ప్రధాన కార్యదర్శి దస్రు, మండల నాయకులు రాము,శంకర్, వీరన్న,లక్ష్మి,ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.



# ఉపాధి పని చేసే ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు మంజూరు చేయాలి

తల్లాడ, జనవరి 06, (ప్రభాతవార్త



ఉపాధి పని చేసే ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు మంజూరు చేయాలని తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉపాధి పనికి సంబంధించి సోషల్ ఆడిట్ సిబ్బంది ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో లబ్దిదారుడికి పని కల్పించినప్పుడే ఉపాధి హామీ పథకానికి విలువ ఉంటుందని, కార్డులు మంజూరు చేయకుండా ఉపాధి హామీ పథకం ద్వారా ప్రయోజనం ఉండదన్నారు. పంచాయితీ పరిధిలో 1872 మందికి జాబ్ కార్డులో ఉండగా, అందులో 675 మందే పనులకు హాజరవుతున్నారని గుర్తు చేశారు. ఉపాధి హామీ సిబ్బంది కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఎన్‌యుఎంవి కృష్ణారావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కందాల రవి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యుడిగా తిరుపతిరావు ప్రమాణం

తల్లాడ, జనవరి 06, (ప్రభాతవార్త



తల్లాడ మేజర్ పంచాయితీకి 6వ వార్డు సభ్యుడిగా ఎన్నికైన అమర్లపూడి తిరుపతిరావు మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ మేరకు పంచాయితీ ఈఓ ఎన్‌యుఎంవి కృష్ణారావు తిరుపతిరావుతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం తిరుపతిరావును సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, కార్యదర్శి కృష్ణారావులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో షేక్ జాని, షేక్ మెహరాజ్, రాంబాబు పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో డ్వాక్రా మహిళలకు సముదాయం ఏర్పాటు చేయండి

తల్లాడ, జనవరి 06, (ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో స్వయం సహాయక సంఘాలు ఐకెపి బిల్డింగ్ సముదాయాన్ని ఏర్పాటు చేయాలని ఏపిఎం రవి కుమార్ సిసి సాయమ్మలు సర్పంచ్ గొడ్ల ప్రభాకరరావుకు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. డ్వాక్రా మహిళలకు బిల్డింగ్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వరరావు, మాజీ ఎంపిపి దొడ్డా శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# పేటకు చేరిన సిపిఐ శతవసంతాల ప్రచార జాత

అశ్వారావుపేట రూరల్, జనవరి 6 (ప్రభాతవార్త):




ఖమ్మంలో ఈనెల 18న చేపట్టిన సిపిఐ శత వసంతాల ముగింపు సభను జయప్రదం చేయాలని కోరుతూ చేపట్టిన ప్రచార జాతా మంగళవారం అశ్వారావుపేటకు చేరుకుంది. ప్రచార జాతలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా మాట్లాడుతూ జనవరి 18న జరిగే సిపిఐ శత వసంతాల ముగింపు సభను జయప్రదం చేయటానికి అశ్వారావుపేట నుండి వేల సంఖ్యలో సిపిఐ కార్యకర్తలు నాయకులు తరలి రావాలని అన్నారు. గత ఏడు దశాబ్దాలుగా అశ్వారావుపేట సిపిఐ పోరాటాల పురిటి గడ్డ అనీ, ఎంతోమంది పేద, గిరిజన ప్రజలకు పోడు భూములు, ఇళ్ల స్థలాలు ఇప్పించిన ఘనత ఇక్కడ సిపిఐ పార్టీకి ఉందని ఆయన అన్నారు. అశ్వారావుపేటలో సిపిఐ పార్టీ నీ అనగదొక్కాలని కొందరు రాజకీయ నాయకులు కుటిల రాజకీయ కుట్రలు చేస్తున్న సరే వాటన్నిటినీ దీటుగా ఎదుర్కొని పార్టీని ముందుకు నడిపిస్తూ పేద ప్రజలకు అండగా నిలబడుతున్నారు అన్నారు. నియోజకవర్గం కార్యదర్శి సయ్యద్ సలీం మాట్లాడుతూ మారుతున్న రాజకీయ వ్యవస్థకు అనుగుణంగా మనం కూడా మారాలని, పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాలు రచించి పార్టీని ముందుకు తీసుకుని వెళ్లే విధంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాల విశ్వనాథం, కల్లూరు వెంకటేశ్వరావు, మున్నా, లక్ష్మ కుమారి, గన్నెన రామకృష్ణ, వగ్గెల అర్జునరావు, నూకవరపు విజయ్ కాంత్ పాల్గొన్నారు.

# బైక్ రైడర్ హెల్మెట్ తప్పని సరిగా ధరించాలి

అశ్వారావుపేట రూరల్, జనవరి 6 (ప్రభాతవార్త):



ద్విచక్రవాహన దారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సిఐ నాగరాజు పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు మంగళవారం పేటలో హెల్మెట్లు ధరించి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలను నడపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యయాతి రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

అశ్వారావుపేట రూరల్, జనవరి 6 (ప్రభాతవార్త):

అశ్వారావుపేట ఆర్ఎంపి, పిఎంపి, సిపి, ఐపిల ఆధ్వర్యంలో రూపొందించిన 2026 న్యూఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణకు రావల్సిందిగా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే జారెను ఆహ్వానించారు. యూనియన్ సభ్యులు జారెను కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. ఎమ్మెల్యేను ఆహ్వానించిన వారిలో జగదీష్, ప్రేమ్ సాగర్, భగవాన్, రఫీ తదితరులు పాల్గొన్నారు.



# నూతి సత్యనారాయణ గౌడ్ను మర్యాద పూర్వకంగా కలిసిన దళిత సర్పంచులు

*తిరుమలాయపాలెం, జనవరి 6 (ప్రభాత వార్త)*

ఇటీవల జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపొందిన దళిత సర్పంచులు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య తిరుమలాయపాలెం



మండలం కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీరోలు సర్పంచి గుమ్మడి దేవ భిక్షం, దమ్మాయిగూడం సర్పంచి వీరదాసు వినోద రాజారం సర్పంచి మందుల అరుణ జల్లేపల్లి సర్పంచి అన్నపర్తి రవి బచ్చోడు సర్పంచి నందిపాటి మల్లికార్జున్ లు మంగళవారం ఖమ్మం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు, గెలుపొందిన దళిత సర్పంచులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలలో ప్రజలకు పారదర్శక పాలన అందించినప్పుడే కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని ప్రతి సర్పంచి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా పయనించాలని ఆయన అన్నారు.

# దారిలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మాన్య తండా వాసులు..

*తిరుమలాయపాలెం, జనవరి 6 (ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండలంలోని కొన్ని గ్రామాలకు ఇంతవరకు రహదారి సౌకర్యం లేకపోవడం పాలకుల నిరక్ష్యానికి అద్దం పడుతుంది. మండల పరిధిలోని ఏనుకుంట తండా గ్రామపంచాయతీ శివారు మాన్యతండాకు ఇంతవరకు రహదారి లేక కేవలం కాలిబాటలో ప్రజలు నడుస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు



తెలుపుతున్నారు. గత ప్రభుత్వంలో తుమ్మల నాగేశ్వరావు మంత్రిగా ఉన్న సమయంలో రోడ్డు నిర్మాణానికి అధికారులు కృషి చేయగా అక్కడి రైతులు తమ పొలాలు రోడ్డు కింద పోతున్నాయని అడ్డుకోవడంతో రోడ్డు పనులు నిలిచిపోయాయి ఏనుకుంట తండా కు చెందిన ఓ రైతు రహదారి సరిగా లేదని రహదారి నిర్మించే వరకు నా సొంత బాట నుండి ఎవరిని నడవనివ్వనని ముళ్లకంప అడ్డం వేయడంతో గ్రామస్తులంతా అతనితో ఘర్షణకు దిగారు. ఇదే విషయమై నూతనంగా ఎన్నికైన అదే వార్డు సభ్యుడి వ్యవసాయ భూమిలో నుండి రహదారి నిర్మించాలని, దానికి అతను అంగీకరిస్తున్నాడు కానీ ఆ రహదారి నిర్మాణం కాంట్రాక్ట తనకే ఇవ్వాలని అతను కోరుతున్నారు. అప్పుడే తను భూమి కోల్పోతున్నందుకు కొంత న్యాయం జరుగుతుందని భావిస్తున్నాడు. దానికి సర్పంచి బానోత్ శుకియ సముఖంగా లేకపోవడంతో గ్రామస్తులు దారి కొరకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇట్టి విషయంపై మండల రెవెన్యూ అధికారులు కలగజేసుకొని సమస్యను పరిష్కరిస్తే తప్ప, మాన్య తండా వాసుల కష్టాలు గట్టెక్కనట్టు తెలుస్తుంది.

# పేద విద్యార్థులు చదువుకోలేరు...

## చదువు కోనుక్కోవాలి

**నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని పోరాడుతాం**

**సావిత్రిబాయి స్ఫూర్తితో శాస్త్రియ విద్యా విధానం కోసం ఉద్యమిస్తాం**

**ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి**

**హైదరాబాదులో జనవరి 25 నుంచి 28 వరకు జాతీయ మహాసభలు**

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ యం.మమత**

*వైరా టౌన్ జనవరి 6 (ప్రభాతవార్త)*

భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో నూతన విద్యా విధానం 2020 పేరుతో విద్యారంగంపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా శాస్త్రియ విద్యా విధానం కోసం ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ యం.మమత పిలుపునిచ్చారు. నూతన విద్యా విధానం పేరుతో విద్యారంగంపై జరుగుతున్న దాడిని అరికట్టాలని, పేద కుటుంబాల విద్యార్థులు చదువు కోనుక్కోని చదువుకోలేరని, కులవృత్తులు చేసుకుని బ్రతకాల్సిన పరిస్థితులు వస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఐద్వా వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభల సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "నూతన విద్యా విధానం నేటి సవాళ్లు" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి భాయి పూలే చిత్రపటానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.నవీన జ్యోతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఐద్వా వైరా డివిజన్ నాయకురాలు మచ్చా మణి అధ్యక్షతన జరిగిన సెమినార్ లో యం.మమత మాట్లాడుతూ నూతన విద్యా విధానం 2020 పేరుతో జరుగుతున్న విద్యా ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. నాడు మనువాదం, మూఢాచారాలకు వ్యతిరేకంగా సావిత్రిబాయి పూలే పోరాటం సాగించారని, మహిళల చదువు కోసం, సమానత్వం కోసం, హక్కుల కోసం సావిత్రి భాయి పూలే జీవితాంతం కృషి చేశారని గుర్తు చేశారు. మహిళల జీవితాల్లో విప్లవాత్మక మార్పుల కోసం ఆమె తన జీవితాన్ని పూర్తిగా అంకితం చేసి పోరాడిన విధానం నేటి మహిళలందరికీ ఆదర్శనీయం అన్నారు. నూతన విద్యా విధానం పేరుతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తున్నారని, కళాశాలల ఫీజులు భారీగా పెంచుతున్నారని తెలిపారు. దీనివలన ప్రభుత్వ విద్యా రంగం, బాలికల విద్య ప్రమాదంలో పడుతుందని, ఇటువంటి చర్యలతో సమాజంలో మహిళల విద్యాభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. ఐద్వా లక్ష్యాలైన స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సమానత్వం, మహిళా విముక్తి కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. మహిళలంతా సమిష్టిగా పోరాడి హక్కులు సాధించుకోవాలని సూచించారు. హైదరాబాదులో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని యం.మమత పిలుపునిచ్చారు. జనవరి 25న హైదరాబాద్ లోని ఎన్టీఆర్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ మహాసభలు ఖిసామ్రాజ్యవాదాన్ని ఎదిరించండి మనువాదాన్ని ఓడించండి మహిళా హక్కులను కాపాడండిఖి అనే నినాదంతో సాగుతాయని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి జరిగే ఐద్వా జాతీయ మహాసభలు, బహిరంగ సభకు మహిళలు పెద్ద ఎత్తున తరలి రావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీన్, ఐద్వా డివిజన్ సహాయ కార్యదర్శి తోట కృష్ణవేణి, ప్రభుత్వ జూనియర్ కళాశాల స్టాప్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఆరోగ్యం పరిరక్షణలో ఆశ వర్కర్లదే ముఖ్య భూమిక..

## డిఎంహెచ్ఓ పీహెచ్సీని సందర్శించిన డీఎంహెచ్ఓ

*కౌణిజర్ల జనవరి 06 ప్రభాత వార్త:*

స్థానిక మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు మంగళవారం సందర్శించారు. ఆశ డే కార్యక్రమంలో పాల్గొని అక్కడ అమలవుతున్న అన్ని ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించి, క్షేత్ర స్థాయిలో జరుగుతున్న కార్యకలాపాల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిఎంహెచ్వో మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు కావాలన్నా, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఆశా కార్యకర్తలదే ముఖ్య భూమిక అని, గ్రామ స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండే ఆశా వర్కర్లు సేవ భావంతో పనిచేస్తేనే ప్రభుత్వ పథకాలు అమలు సులభ తరమవుతుందన్నారు. సంగిల్ డిజిట్స్ ఎన్ఆర్ఎంసంకల్ప్ ప్రోగ్రామ్స్ తో పాటు గర్భిణీ మహిళల గుర్తింపు, సమయానికి ఏఎన్ సీ రిజిస్ట్రేషన్ సాధారణ ప్రసవాలు నవజాత శిశువుల సంరక్షణ, ప్రమాద సూచనలపై అవగాహన కల్పించడం వంటి బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. ప్రతి ఆశ వర్కర్ తమ పనిని బాధ్యతతో, ప్రజాసేవగా భావించి నిర్వహిస్తే జిల్లాలో మాతా, శిశు ఆరోగ్య సూచికలు మరింత మెరుగుపడతాయనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శారద సిబ్బంది పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల పార్టీ సిపిఐ

**సిపిఐ శత సంబరాల సభకు తరలి రండి**

**జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, పుచ్చకాయల వెంకటేశ్వర్లు**

*కామేపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:*

భారత గడ్డపై శతవసంతాలు పూర్తి చేసు కున్న బడుగు బలహీన వర్గాల ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేం దర్ రెడ్డి, జిల్లా నాయకులు సింగ్ నరసిం హారావు, ఎర్ర బాబు, శివరామకృష్ణ, సీతా మహాలక్షి ్మ, మండల కార్యదర్శి పుచ్చకా యల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకురాలు ఏపూరి లతా దేవి అన్నారు. శతవసంతా ల ముగింపు బహిరంగ సభ ఈనెల 18న నిర్వహిస్తున్న నేపథ్యంలో



బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరుతూ మంగ ళవారం కామేపల్లి, తాళ్లగూడెం, ఊట్కూ రు తదితర గ్రామాల్లో భారీ ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ 1925 కాన్పూర్లో ఆవిర్భవించి నేటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ నే అన్నారు. పేదలు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ వి ద్యార్థి యువజన కార్మిక రైతు ప్రజా కళాకా రులను సంఘాలను నిర్మించి ప్రజలను చైతన్యపరిచిన పార్టీ సిపిఐ ని అన్నారు. లక్షలాది ఎకరాలు పేదలకు పంచి పోరా టాలకు అంకురార్పణ చేసిన పార్టీ సిపిఐ ని అన్నారు. సంపద ప్రజలందరికీ సమా నంగా పంచబడాలన్నదే సిపిఐ లక్ష ్యమ ని సమ సమాజ స్థాపనకు ఎటువంటి త్యాగాలకైనా వెనకడుగు వేయని పార్టీ సిపిఐ అని అన్నారు. జనవరి 18న ఖ మ్మం నగరంలో జరిగే శతవసంతాల ముగింపు బహిరంగ సభకు 40 దేశాల నుండి విదేశీ ప్రతినిధులు 29 రాష్ట్రాల నుండి పార్టీ కార్యకర్తలు ఈ బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. కమ్యూ నిస్టు పార్టీ సానుభూతిపరులు భారీగా తరలివచ్చి ఈ బహిరంగ సభను జయ ప్రదం చేయాలని వారు కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల నాయకులు బండి శ్రీను, సతకోటి సత్యనారాయణ, సిరిపు రకు ప్రభాకర్, పుచ్చకాయల చిన్న వెంకటే శ్వర్లు, పుచ్చకాయల శ్రీను, ఎర్రబోయిన వెం కటస్వామి, పుచ్చకాయల కోటయ్య, వెంక టకృష్ణ, వీరనారాయణ, వంకాయలపాటి ప్రసాద్, అమిరిబో యిన తిరుపతయ్య తది తరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## కామేపల్లి సర్పంచ్ అజ్మీర బుల్లి హరి నాయక్

*కామేపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:*

విద్యార్థులు ఉపాధ్యాయుల పట్ల గౌరవం గా మెలగాలని కామేపల్లి సర్పంచ్ అజ్మీర బుల్లి హరినాయక్ కోరారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పా ఠశాలలో ముమ్మరంగా పారిశుద్ధ కార్యక్ర మాలు నిర్వహించారు. జెసిబి ని వినియో గించి చెత్త, చెదారంను తొలగించి శుభ్రప రిచారు. పాఠశాల ఆవరణంను చదును చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అజ్మీర బుల్లి హరి నా యక్ దంపతులను పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు ఏ.శైల శాలువా కప్పి ఘనం గా సన్మానించారు. పాఠశాలలో పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించినందుకు కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు





## వందేళ్ళ వేడుకను విజయవంతం చేయండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్

ఏదులాపురం మున్సిపాలిటీ ప్రబాతవార్త

ఖమ్మం నగరంలో ఈనెల 18న నిర్వహించనున్న సిపిఐ 100 వేడుకను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. మంగళవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల అవేర్ కాలనీ, నారా పొంగు బజార్, శా బాదు నగర్లో విజయవంతనికై సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సిపిఐ 100 వేడుకను చూసే అవకాశం దక్కడం మన అదృష్టంగా పేర్కొన్నారు. కావున ఈ చరిత్రత్మక ఘట్టాన్ని వీక్షి ంచేం దుకు ప్రతి ఒక్కరూ తరలి వెళదామన్నారు. ఎర్ర చీరలు , ఎర్ర చొక్కాలను ధరించి కదం తొక్కాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మెడకంటి చిన్న వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకు పల్లి భాస్కర్, వెంపటి సురేందర్, సిపిఐ నాయకులు దండి రంగారావు, వెంపటి రాము, షాబాదు పెద్ద సైదిరెడ్డి, షాబాద్ చిన్న సైదిరెడ్డి, పోలంపల్లి ప్రభాకర్ ,లగిశెట్టి రమేష్ , బూరెల రాము, నార పొంగు, శ్రీను, పాల్వాయి యోబు కుమార్, పానమాకుల కృపాకర్




## మిత్ర షోరూమ్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి...

### సీఐటీయూ డిమాండ్

ఏదులాపురం మున్సిపాలిటీ ప్రబాతవార్త

మండలంలోని పెద్దతండా వద్ద గల మారుతి సుజుకి కార్ షోరూమ్ లో పనిచేస్తున్న 145 మంది ఉద్యోగ,కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బల్లురి మధు అన్నారు.మిత్ర కార్ల షోరూంలో 145 మంది ఉద్యోగ,కార్మికులను అక్రమంగా తొలగించడాన్ని నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం షో రూమ్ వద్ద ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు బల్గూరి మధు,పెరుమళ్ళ పల్లి మోహన్ రావు మాట్లాడుతూ...షో రూమ్ నుంచి తొలగించిన ఉద్యోగ,కార్మికులను వెంటనే ఉద్యోగంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కార్ల షోరూమ్ ఉద్యోగ, కార్మికులందరినీ ఐక్యం చేసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.గత 20 సంవత్సరాల నుండి వివిధ కేటగిరీలో పనిచేస్తున్న ఉద్యోగ,కార్మికులను ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా యధావిధిగా పనిలోకి వెళ్లిన కార్మికులను యాజమాన్యం దుర్మార్గంగా సెల్ ఫోన్ మెసేజ్ ద్వారా షోరూమ్ క్లోజ్ చేస్తున్నాం మీరు మీ పనులు చూసుకోవాలని చెప్పడం హేయమైన చర్య అన్నారు. ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో షోరూం వద్ద నిరసన చేపట్టారు.షోరూం ఎత్తివేసే ఆలోచన ఉంటే యాజమాన్యం పెండింగ్లో ఉన్న వేతనాలు,ఏరియాస్ బోనస్ గ్రాడ్యుటీ,ఆరు నెలల తగ్గింపు వేతనం,రెండున్నర సంవత్సరాల ఇన్సెంటివ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని షో రూమ్ భాద్యులు విజయభాస్కర్ రెడ్డికి అందజేశారు.ఈ కార్యక్రమంలో షో రూమ్ ఉద్యోగ,కార్మికులు బీ.యన్ నాగ శ్రీనివాస్,బీ. వెంకటేశ్వరరావు,సక్రు పాషా,భరద్వాజ,జాహ్నవి, కృష్ణ,నవీన్, రజిత,నరసింహారావు ,ప్రసాద్, మీరా,జలగం వెంకటేష్ పాల్గొన్నారు.

## గర్భకోశ వ్యాధి నివారణ పశువైద్య శిబిరాలను వినియోగించుకోవాలి...

ఏదులాపురం మున్సిపాలిటీ ప్రబాతవార్త

ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తుగ్నర్భకోశ వ్యాధి నివారణ పశువైద్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలనిమద్దులపల్లి మార్కెట్ కమిటి చైర్మన్ బైరు హరినాథ్ బాబు,మండల పశు వైద్యులు డాక్టర్ అనంతు హరీష్ లు తెలిపారు.ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ముత్తగూడెం గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన పశువైశ్యిబిరాన్ని మార్కెట్ కమిటి చైర్మన్ హరినాథ్ బాబు మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వ్యాధి నిరోధక టీకాలు గొర్రెలు,మేకలలో నట్టల మందులు,పశువుల ఆసుపత్రి సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భుజంగ రెడ్డి,మోలానా, వెంకటనారాయణ,సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.



## ఆశా కార్యకర్తలు బాధ్యతగా పనిచేయాలి

### నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించి ఆదర్శంగా నిలవాలి

### సంకల్ప కార్యక్రమం పై అవగాహన అలవర్చుకోవాలి

### ఎన్సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అరుణ, డాక్టర్ శిరీష పిలుపు

కామేపల్లి,జనవరి 6 ప్రభాతవార్త:

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో మంగళవారం మండల స్థాయిలో ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించా రు.ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అరుణ దేవి, ఎన్ హెచ్ ఎం ప్రోగ్రాం ఆఫీసర్ డా క్టర్ బిందు శ్రీ, డిపిఓ దుర్గా ఆశా డే లో పాల్గొని ప్రసంగించారు.వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాలను సమీక్షి ంచారు.ముఖ్యంగా సంకల్ప ప్రోగ్రాం లో భాగంగా శిశు మరణా ల రేటును డబల్ డిజిట్ నుండి సింగల్ డిజిట్ కు చేయుటకు తీసుకోవాల్సిన తీసుకోవాల్సిన ప్రోగ్రామ్ ల మీద డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో అవగాహన కల్పించి ఆశా కార్యకర్తలను చైతన్యపరిచారు.ఈ ప్రోగ్రాం లో భాగంగా జిల్లా వ్యాక్సిన్ మేనేజ ర్,సూపర్వైజర్ కూడా విలువైన సమాచా రాన్ని ఇమ్మైజేషన్ పై ఇవ్వడం జరిగింది. విజయ కుమారి టీబీ సూపర్వైజర్ టిబి పల్మనరీ ఎక్స్ట్రా పలమనేరి వ్యాధులను వివరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ కే.వెంకటేశ్వర్లు,సూపర్వైజర్లు నరేంద్ర నాయక్, రాధాకృష్ణ,ఎం.లక్షి ్మ, వైద్య సిబ్బంది,ఆశలు పాల్గొన్నారు. అనంతరం ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం సరఫరా చేసిన చీరలను పంపిణీ చేశారు.



## ఓడినా.. జీవితం ప్రజాసేవలోనే.. రంజిత్.

.కొణిజర్ల జనవరి 06 ప్రభాత వార్త :

ప్రజాస్వామ్యం వ్యవస్థలో ముఖ్య భూమికైన ఎన్నికల వ్యవస్థలో పోటీ చేయడం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఫలితమే రాజ్యాంగం ద్వారా కల్పించబడిందని. ఇట్టి ఎన్నికలపోటీలో గెలుపోటములు సహజమే ఐనా ప్రయత్నించడం, ప్రశ్నించడం మాత్రం ప్రజాస్వామ్యానికి అత్యవసరమని, ఓడినా కూడా నా జీవితం అంతా ప్రజాసేవలో కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ కొణిజర్ల మండల నాయకులు ఊటుకూరి రంజిత్ అన్నారు.మంగళవారం నాడు మండల పరిధిలో తనికెళ్ళ నుండి తాటిపూడి వరకు గల ప్రధాన రహదారిలో ఏర్పడిన గుంతలను ఆర్అండ్బి అధికారులు మారమ్మత్తులు చేస్తుండగా,ఇట్టి పనులను స్థానిక కొణిజర్ల మండల కాంగ్రెస్ నాయకుడు ఊటుకూరి రంజిత్ గగ్గరుండి పర్యవేక్షి ంచి వారికి పలు సూచనలు చేసినరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణం వల్ల మండల పరిధి రహదారుల్లో ఏర్పడ్డ గుంతలను త్వరితగతిన మరమ్మత్తులు చేసేలా చెర్యలు తీసుకున్న స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి కృతజ్ఞతలు తెలపారు. స్థానిక సంస్థల సమరంలో పోటీ చేసి ఓడినా అధైర్యం చెందేది లేదని,భారత పౌరుడుగా ప్రజా సేవ చేయడం భాగ్యంగా భావించి ఆ దిశగా ముందుకు సాగుతూ.. నా జీవితం ప్రజాసేవకే అంకితమని ఉద్ఘాటించారు.



## ప్రభుత్వ పాఠశాలకు ప్రింటర్ వితరణ

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం లోని ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన కక్కోర్ల సమ్మయ్య శోభ దంపతులు పదిహేను రూపాయల విలువ కలిగిన ప్రింటర్ ను బహుకరించారు. ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థుల ప్రయోజనార్థం ఈ ప్రింటర్ అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో అతిథు లుగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, సర్పంచ్ జంగ శిరీషరమణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బతికించుకోవాలని, ప్రతి పేద విద్యార్థి చదువు కోసం ప్రభుత్వం అన్ని రకాలైన సౌకర్యాలను కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేడబోయిన రాజు, వార్డు సభ్యులు పెసరి రాధాకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజాబాటలో విద్యుత్ వైర్లను సరిచేస్తాం

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### విద్యుత్ శాఖ సీఈ అశోక్ కుమార్

తిమ్మాపూర్,ప్రభాత వార్త

రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రజా బాటలో గ్రామంలో ఉన్నటువంటి విద్యుత్ వైర్లను సరి చేస్తామని దీనికి ఆయా గ్రామాల ప్రజలు సహకరించి సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ అశోక్ కుమార్ తెలిపారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని రేణిగుంట, తిమ్మాపూర్, గ్రామాలలో ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. నుస్తులాపూర్ సబ్ డివిజన్ పరిధిలోని రేణికుంట గ్రామంలో ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా 1!!100 కె.వి డి.టి.ఆర్ ఇంప్రూవ్ మెంట్ గా ఎస్,ఎస్. 4/100కేవి లైన్,ను క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికై వార్డులో కరెంటు సమస్యను గుర్తించి పనులు చేపడతామన్నారు. విధిదారిలో,ఇండ్ల మధ్యలో ఉన్న కరెంటు స్తంభాలను మార్చాలని ప్రజలకు ఇబ్బంది లేకుండా వీధి దీపాల కోసం థర్డ్ వైర్ లేని దగ్గర థర్డ్ వైర్ వేయించాలని ఏఈ,ని గ్రామస్తులు కోరారు. స్పందించిన ఆయన త్వరితగతిన పనులు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు, ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి,తాజా మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఏఈ కాశింపషా,లైన్ ఇన్స్పెక్టర్ జుమీలాల్,ఎ.ల్.ఎం ప్రవీణ్,నరేష్,శ్రీనివాస్ రెడ్డి,రైతులు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. లో వోల్టేజి సమస్యను పరిష్కరిస్తాం ప్రజా బాటలో భాగంగా తిమ్మాపూర్ గ్రామంలో గత కొన్నీళ్లుగా ఉన్నటువంటి సమస్యతో పాటు ఇంటి పైన ఉన్న విద్యుత్ వైర్లను తొలగించి సమస్యను త్వరితగతిన పనులను పూర్తి చేస్తామని విద్యుత్ శాఖ సిఐ అశోక్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ నుంచి తిమ్మాపూర్ ఆటో స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడే ఓ ఇంటి వద్ద ఉన్న ఇనుప కరెంటు పోలును పరిశీలించి పనులు చేపడతామని తెలిపారు. ఎక్కడ కూడా గ్రామస్తులకు ఇబ్బందులు రాకుండా పనులు చేసేందుకు తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి, ఉప పంచ్ సర్పంచ్ పైడిపల్లి అంజిబాబు, వార్డు సభ్యులు గడ్డి రమేష్, సురేందర్ రెడ్డి, ఆంజనేయులు, పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్, ఎస్సీ రమేష్ బాబు,డిఈ తిరుపతి, ఆడే రాజు, ఏఈ వెంకట్ రెడ్డి,లతో పాటు రైతులు గ్రామస్తులు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

